Email:prajamantalu@gmail.com
www.prajamantalu.com
# ప్రజా మంటలు
సంపుటి:4 సంచిక:109
పేజీలు - 8 వెల- రూ 5:00
ఎడిటర్ : సిహెచ్.వి. ప్రభాకర్ రావు
బుధవారం 11, అక్టోబర్-2023

## పల్లా, ముత్తి యాదగిరిరెడ్డిల మధ్య కుదిరిన సయోధ్య



3లో..

Published From Jagithyal, Circulated to Jagtial, Jangaon,Jayashankar Bhoopalpally, Jogulamba Gadwal, Kamareddy, Karimnagar, Khammam, Komaram Bheem Asifabad, Mahabubabad, Mahabubnagar, Mancherial, Medak,Medchal, Nagarkurnool, Nalgonda, Nirmal, Nizamabad, Peddapalli, Rajanna Sircilla,Rangareddy, Sangareddy, Siddipet, Suryapet, Vikarabad, Wanaparthy, Warangal (Rural), Warangal (Urban), Yadadri Bhuvanagiri



## ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమలుకు కసరత్తులు

- ప్రత్యేకంగా స్క్రీనింగ్ కమిటీని ఏర్పాటు
- రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి వెల్లడి

హైదరాబాద్,అక్టోబర్10 : రాష్ట్ర శాసనసభ ఎన్నికలకు సంబంధించి ఎన్నికల ప్రవర్తనా నియమావళిని మరింత పకడ్బందీగా అమలు చేసేందుకు ప్రత్యేకంగా స్క్రీనింగ్ కమిటీని ఏర్పాటు చేస్తున్నట్లు రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి తెలిపారు. ఎన్నికల ప్రవర్తనా నియమావళి (ఎంసీసీ) అమలుకై వచ్చే ప్రతిపాదనలను పరిశీలించేందుకు ఈ ప్రత్యేక కమిటీని ఏర్పాటు చేస్తున్నట్లు పేర్కొన్నారు. ఎలక్షన్ కమిషన్ ఆదేశాల మేరకు రాష్ట్ర ప్రభుత్వం మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ స్క్రీనింగ్ కమిటీల ఏర్పాటుకు ఉత్తర్వులు జారీ చేసింది. కేంద్ర ఎన్నికల సంఘం సూచనలకు అనుగుణంగా ఈ కమిటీకి రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి చైర్మన్‌గా, ఆయా ప్రతిపాదనలకు సంబంధించి సంబంధిత కార్యదర్శులు, ముఖ్య కార్యదర్శులు, ప్రత్యేక ప్రధాన కార్యదర్శులు సభ్యులుగా, జీఏడీ కార్యదర్శి సభ్యులుగా ఉంటారని వివరించారు. ఎంసీసీ అమలు ప్రతిపాదనలను ఈ కమిటీ పరిశీలించి ముఖ్య ఎన్నికల అధికారి ద్వారా కేంద్ర ఎన్నికల సంఘానికి ప్రతిపాదిస్తుందని జారీ చేసిన ప్రభుత్వ ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. ఎన్నికల సమయంలో మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ నియంత్రణ, అమలుకు సంబంధించిన ప్రతిపాదనలు పరిశీలించడానికి సంబంధిత శాఖల వారీగా రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి అధ్యక్షతన ప్రత్యేక ప్రధాన కార్యదర్శులు, ముఖ్య కార్యదర్శులు,

మిగతా 2లో..

## బీఆర్ఎస్ మేనిఫెస్టోతో ప్రతిపక్షాలకు మైండ్ బ్లాకే

- కేసీఆర్ హ్యాట్రిక్ కొట్టడం ఖాయం
- మంత్రి హరీశ్‌రావు ధీమా

హైదరాబాద్,అక్టోబర్10 : ఈ నెల 15న బీఆర్ఎస్ మేనిఫెస్టో వచ్చిన తర్వాత ప్రతిపక్షాల మైండ్ బ్లాక్ అవుతుందని మంత్రి హరీశ్‌రావు పేర్కొన్నారు. ఎవరెన్ని జిమిక్కులు చేసిన ముఖ్యమంత్రి కేసీఆర్ హ్యాట్రిక్ కొట్టడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. హుస్నాబాద్ కార్యకర్తలపై నమ్మకంతోనే కేసీఆర్ తొలి ఎన్నికల సభ ఇక్కడ పెడుతున్నారని తెలిపారు. 2018లో సీఎం హుస్నాబాద్‌లోనే ఎన్నికల ప్రచార బహిరంగ సభను ప్రారంభించి విజయ ఢంకా మోగించారని మంత్రి గుర్తుచేశారు. ఒకప్పుడు తిండి లేని తెలంగాణ.. ఈరోజు దక్షిణ భారతదేశ ధాన్య బండాగారంగా మారిందన్నారు. వరి ధాన్యం, డాక్టర్ల ఉత్పత్తిలో దేశంలో తెలంగాణ రాష్ట్రం నంబర్ వన్ అయిందని పేర్కొన్నారు. ఈ నెల 15 న బీఆర్ఎస్ మేనిఫెస్టో వచ్చిన తర్వాత ప్రతిపక్షాల మైండ్ బ్లాక్ అవుతుందని మంత్రి వివరించారు. హుస్నాబాద్‌లో కార్యకర్తలపై నమ్మకంతో కేసీఆర్ తొలి ఎన్నికల సభ పెడుతున్నారని తెలిపారు.



సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ మండలం పోతారం గ్రామ శివారులో ఈనెల 15న జరగనున్న ముఖ్యమంత్రి కేసీఆర్ బహిరంగ సభ స్థలాన్నిమంత్రి హరీశ్‌రావు, రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు బోయినపల్లి వినోద్ కుమార్, ఎమ్మెల్యే సతీశ్ కుమార్‌లతో కలిసి పరిశీలించారు. అనంతరం బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తల సమావేశంలో మాట్లాడిన మంత్రి.. కాంగ్రెస్ పార్టీ )పై తీవ్రంగా విమర్శలు గుప్పించారు. అసత్య సర్వేల పేరిట అధికారంలోకి వస్తామని కాంగ్రెస్ నేతలు గోబల్స్ ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. కనీసం టికెట్లు కూడా ఇచ్చుకోలేని దయనీయ స్థితిలో కాంగ్రెస్ ఉందని మంత్రి ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ నేతలు దిల్లీలో ఎక్కువ.. గల్లీలో తక్కువ ఉంటారని విమర్శించారు. హుస్నాబాద్ ప్రాంతంలో గౌరవెల్లి ప్రాజెక్టు పూర్తి కాకుండా కాంగ్రెస్, బీజేపీ నేతలు అడ్డుకునే ప్రయత్నం చేశారని ధ్వజమెత్తారు. గౌరవెల్లి ప్రాజెక్టు ముఖ్యమంత్రి కేసీఆర్ హుస్నాబాద్‌కు ఇచ్చిన గొప్ప వరమని పేర్కొన్నారు. 2009 మేనిఫెస్టోలో కాంగ్రెస్ పెట్టిన ఏ ఒక్క పని చేయలేదని ఆరోపించారు. 2004లో తెలంగాణ ఇస్తామని బీఆర్ఎస్‌తో పొత్తు పెట్టుకున్న కాంగ్రెస్.. తర్వాత తెలంగాణ ఇవ్వకుండా బీఆర్ఎస్ పార్టీని మింగేయాలని చూసిందని ఫైర్

మిగతా 2లో..



## తెలంగాణలో భాజపాకు తిరస్కారం తప్పదు

- మళ్లీ భాజపాకు 110 స్థానాల్లో డిపాజిట్లు గల్లంతు
- అమిత్ షా కు గుణపాఠం తప్పదన్న కేటీఆర్

హైదరాబాద్,అక్టోబర్10 : అబద్ధాల అమిత్ షా పార్టీకి తెలంగాణలో గుణపాఠం తప్పదని మంత్రి కేటీఆర్ అన్నారు. భాజపా ఆధ్వర్యంలో ఆదిలాబాద్ జనగర్జన సభలో అమిత్ షా ప్రసంగమంతా అబద్ధాలేనని మండిపడ్డారు. ప్రజల ఆశీర్వాదంతో గెలుస్తున్న పార్టీలను, నేతలను ప్రశ్నించే నైతికత అమిత్ షాకు లేదన్నారు. అమిత్ షా, మోదీ ఎన్ని అబద్ధాలు చెప్పినా తెలంగాణలో భాజపాకు తిరస్కారం తప్పదు. మళ్లీ భాజపాకు 110 స్థానాల్లో డిపాజిట్లు గల్లంతు ఖాయం. పరివార్ వాద్ అంటూ అమిత్ షా మాట్లాడితే ప్రజలు పరిహాసం చేస్తున్నారు. అమిత్ షా కుమారుడు క్రికెట్ ఎప్పుడు ఆడారో స్పష్టం చేయాలి. పదేళ్లలో భాజపా రాష్ట్రానికిఒక్క విద్యా సంస్థ కూడా ఇవ్వలేదు. మా స్టీరింగ్ మా చేతుల్లోనే ఉంది.భాజపాస్టీరింగ్ అదానీ చేతుల్లో ఉంది. తెలం గాణలో మత రాజకీయాలు చెల్లవు. రైతుల ఆత్మహత్యల్లో తెలంగాణ అగ్రస్థాన మన్నఅమిత్‌షా వ్యాఖ్యలు అసత్యం. రైతు సంక్షేమంలో తెలం గాణ దేశంలోనే అగ్రస్థానంలో ఉంది. ప్రజల భావోద్వేగాలు రెచ్చ గొట్టేం దుకే అమిత్ షా అబద్ధాలు. ఆదిలాబాద్ సీసీఐ ప్రారంభానికి ఐదేళ్ల క్రి తంఅమిత్‌షాఇచ్చినహామీకిఅతీగతీ లేదు" అని కేటీఆర్ విమర్శించారు.

## ఇంకా చర్చలు కొనసాగుతున్నాయి

- పొత్తులపై ఇంకా చర్చిస్తున్నాం
- మీడియా సంయమనం పాటించాలి
- అభ్యర్థుల ఎంపిక ఇంకా కొనసాగుతోంది
- టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి



హైదరాబాద్,అక్టోబర్10 : పొత్తులపై ఇంకా చర్చలు కొనసాగుతున్నాయని టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి తెలిపారు. మంగళవారం గాంధీభవన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. అభ్యర్థుల ఎంపిక వార్తలపై మీడియా సంయమనం పాటించాలని కోరారు."అభ్యర్థుల ఎంపిక ప్రక్రియ ఇంకా కొనసాగుతోంది. అభ్యర్థుల ఎంపిక విషయంలో కాంగ్రెస్‌కు ఓ విధానం ఉంది. అన్ని అంశాలు బేరీజు వేసుకున్నాకే అభ్యర్థిత్వం ఖరారవుతుంది. ప్రస్తుతం ఎమ్మెల్యే టికెట్లపై మాత్రమే నిర్ణయం తీసుకుంటున్నాం. కాంగ్రెస్ నేతలకు ఇంకా అనేక అవకాశాలు ఉన్నాయి. ఎంపీ, ఎమ్మెల్సీ, ఇతర పదవులు.. ఇలా చాలా అవకాశాలు ఉన్నాయి. పార్టీ కోసం పనిచేసిన వారిని తప్పకుండా గుర్తించి గౌరవిస్తాం. కొందరు ఐఏఎస్ అధికారులు భారాస కోసం పనిచేస్తున్నారు. అనేక హోదాల్లో రిటైరైన వారిని భారాస కోసం పనిచేసే అధికారులు మోహరించారు. భారాస అనుకూల అధికారుల వివరాల సేకరణకు కమిటీని నియమిస్తున్నాం. కాంగ్రెస్‌పై తప్పుడు వార్తలు రాస్తే చర్యలు తీసుకుంటాం. పింఛన్లు తప్ప కోడ్ అమల్లోకి వచ్చాక ఓటర్లకు నిధులు విడుదల చేయకూడదు. ఐఏఎస్‌ల నుంచి ఎమ్మార్వో వరకు కొందరు అధికారులు.. అధికార దుర్వినియోగానికి పాల్పడుతున్నారు" అని రేవంత్‌రెడ్డి ఆరోపించారు.

## కుల గణన దేశానికి 'ఎక్స్-రే' లాంటిది

- ప్రక్రియను వీలైనంత త్వరగా చేపట్టండి
- కేంద్రంపై మరింత ఒత్తిడి తీసుకువస్తాం
- కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ



న్యూఢిల్లీ,అక్టోబర్10 : కుల గణన.. దేశానికి సంబంధించి ఒక 'ఎక్స్-రే' వంటిదని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ అన్నారు. ఈ ప్రక్రియను వీలైనంత త్వరగా చేపట్టడానికి కేంద్రంపై మరింత ఒత్తిడి తెచ్చేందుకు తాము సమాయత్తం అవుతున్నట్లు ఆయన పేర్కొన్నారు కుల గణన ప్రక్రియను.. దేశానికి సంబంధించి ఒక 'ఎక్స్-రే'గా అభివర్ణించారు కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ. దీని ద్వారా దేశంలోని ఓబీసీలు, దళితులు, గిరిజనులు సహా ఇతర వర్గాల సమగ్ర సమాచారం తెలుసుకుని, వారి స్థితిగతులను పూర్తిగా అర్థం చేసుకోవచ్చని ఆయన అభిప్రాయపడ్డారు. ఈ ప్రక్రియను సాధ్యమైనంత త్వరగా నిర్వహించేలా కేంద్రంపై మరింత ఒత్తిడి తెచ్చేందుకు తాము కసరత్తు చేస్తున్నట్లు రాహుల్ పేర్కొన్నారు. కుల గణన అంశంపై ప్రధాని నరేంద్ర మోదీ ఎందుకు మాట్లాడటం లేదని ప్రశ్నించారు. ఐదు రాష్ట్రాల ఎన్నికలకు సంబంధించి ఎన్నికల సంఘం షెడ్యూల్ విడుదల చేసిన మరుసటి రోజు మధ్యప్రదేశ్?లోని షాడోల్ జిల్లాలో నిర్వహించిన భారీ బహిరంగ సభలో రాహుల్ ఈ వ్యాఖ్యలు చేశారు. దేశంలోని ఓబీసీలు, దళితులు, గిరిజనుల స్థితిగతుల గురించి వాస్తవాలను తెలుసుకోవటానికి ఉపయోగపడే కుల గణన ప్రక్రియను త్వరితగతిన నిర్వహించడానికి కేంద్ర ప్రభుత్వంపై మేము ఒత్తిడి తెస్తాము. ఈ విషయంలో రాజస్థాన్, ఛత్తీస్‌గఢ్‌లోని మా ప్రభుత్వాలు ఇప్పటికే కసరత్తు ప్రారంభించాయి. కుల గణన చేయడం అనేది దేశానికి ఒక ఎక్స్-రే. దీని ద్వారానే దేశంలోని బడుగు, బలహీన వర్గాలు అభివృద్ధి సాధిస్తాయని అన్నారు.

మిగతా 2లో..

## అగ్రస్థానంలోకి ముకేష్ అంబానీ

### ఇండియా కుబేరుల్లో మొదటిస్థానంలోకి అంబానీ



న్యూఢిల్లీ,అక్టోబర్10 : రిలియన్స్ ఇండస్ట్రీస్ అధినేత ముకేష్ అంబానీ ఇండియా కుబేరుల్లో మొదటిస్థానంలో నిలిచారు. హురున్ ఇండియా రిచ్ లిస్ట్ 2023 ప్రకారం గౌతమ్ అదానీని వెనక్కి నెట్టి మొదటిస్థానంలో నిలిచారు. గతేడాది మొదటిస్థానంలో అదానీ ఉన్నారు. హిండెన్‌బర్గ్ రీసెర్చ్ ఆరోపణలు వచ్చిన తర్వాత గౌతమ్ అదానీ సంపద హెచ్చుతగ్గులకు ప్రభావితమైంది. దీంతోనే ఈ ఏడాది ఇండియా అత్యధిక ధనవంతుల జాబితాలో ముకేష్ అంబానీ అగ్రస్థానంలో నిలిచినట్లు తెలుస్తోంది.హురున్ ఇండియా మరియు 360 వన్ వెల్త్ సంయుక్త నివేదిక ప్రకారం హురున్ ఇండియా రిచ్‌లిస్ట్ 2023ని విడుదల చేసింది. ఇది భారతదేశంలోని అత్యంత సంపన్న వ్యక్తుల జాబితా 12వ ఎడిషన్‌ని సూచిస్తుంది. ముకేష్ అంబానీ, అతని కుటుంబం ఆస్తుల విలువ రూ.. 8,08,700 కోట్ల నికర విలువతో అగ్రస్థానంలో నిలిచారు. గౌతమ్ అదాని, అతని కుటుంబ ఆస్తుల విలువ రూ.4,74,800 కోట్లతో, సైరస్ పూనావల్లా అండ్ ఫ్యామిలీ రూ.2,78,500 కోట్లతో తదుపరి స్థానాల్లో ఉన్నారు. ఈ ఏడాది విడుదలైన హురున్ రిపోర్ట్ ప్రకారం 1319 మంది వ్యక్తులు రూ. 1000 కోట్లకుపైగా నికర ఆస్తుల విలువను కలిగి ఉన్నారు. వీరిలో 219 మంది ఆస్తుల విలువ పెరిగింది. కొత్తగా ఈ జాబితాలోకి 219 మంది చేరారు. ఈ నివేదిక ప్రకారం.. ఈ ధనవంతుల సంపద సింగపూర్, యూఏఈ, సౌదీ అరేబియాల మొత్తం జీడిపిని అధిగమించి రూ. 109 లక్షల కోట్లకు చేరుకుంది. మొత్తం వ్యక్తుల సంపద 8.5 శాతం పెరిగితే.. సగటున వ్యక్తుల సంపద 9.3 శాతం తగ్గిందని నివేదిక వెల్లడించింది. ఈ జాబితాలోని 278 మంది కొత్త వారితో సహా మొత్తం 1054 మంది వ్యక్తుల సంపద వృద్ధి చెందడం లేదా స్థిరంగా ఉండటాన్ని నివేదిక హైలెట్ చేసింది. 264 మంది వ్యక్తుల సంపద క్షీణించినట్లు, 55 మంది ఈ జాబితా నుంచి తప్పుకున్నట్లు తెలిపింది. భారతదేశంలో 259 మంది బిలియనీర్లు ఉన్నారు, ఇది గతేడాదితో పోలిస్తే 38 శాతం పెరుగుదలను సూచిస్తుంది. పరిశ్రయలు, పారిశ్రామిక ఉత్పత్తులు, మెటల్ అండ్ మైనింగ్ జాబితాలోకి అత్యధిక మంది కొత్తగా చేరారు.

## ప్రజానాడి





## రాష్ట్రంలో డబుల్ ఇంజిన్ సర్కార్

- డిసెంబర్ 3న బీజేపీ సర్కార్ ఏర్పడుతుంది
- విమోచన దినోత్సవం ప్రతీ జిల్లాలో నిర్వహిస్తాం
- ఇప్పటికీ రజాకర్ల పోకడలు
- తెలంగాణను కాపాడేది బీజేపీ మాత్రమే
- కేటీఆర్‌ని సీఎం చెయ్యడమే కేసీఆర్ లక్ష్యం
- బీఆర్ఎస్ సర్కార్‌పై అమిత్ షా ధ్వజం

ఆదిలాబాద్,అక్టోబర్10 : తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల షెడ్యూల్ విడుదలవ్వడమే ఆలస్యం భారతీయ జనతా పార్టీ స్పీడును పెంచింది. ఎలాగైనా ఎన్నికల్లో గెలవాలని పరితపిస్తున్న కాషాయదళం..వరుస బహిరంగసభలతో దూసుకెళ్తోంది. డబుల్ ఇంజన్ సర్కారు నినాదంతో ప్రజలను ఆకట్టుకునేందుకు పక్కా వ్యూహంతో ముందుకెళ్తోంది. ఎన్నికల షెడ్యూల్ విడుదలైన తర్వాత మొదటిసారి రాష్ట్రానికి వచ్చిన కేంద్ర హోంమంత్రి అమిత్ షా కాషాయదళంలో ఫుల్ జోష్ నింపారు. ఆదిలాబాద్‌లో బీజేపీ నిర్వహించిన జనగర్జన సభలో పాల్గొన్న అమిత్ షా అధికారపార్టీ బీఆర్ఎస్‌పై నిప్పులు చెరిగారు. డిసెంబర్ 3న తెలంగాణలో బీజేపీ సర్కార్ ఏర్పడుతుందని అమిత్ షా ధీమా వ్యక్తం చేశారు. ఈ రాష్ట్రానికి డబుల్ ఇంజిన్ సర్కార్ అవసరమని ఆయన అభిప్రాయపడ్డారు. బీజేపీ సర్కార్ వస్తే విమోచన దినోత్సవం ప్రతీ జిల్లాలో నిర్వహిస్తామని చెప్పారు. తెలంగాణకు డబుల్ ఇంజిన్ సర్కార్ అవసరమని.. డబుల్ ఇంజిన్ సర్కార్ ఉంటే అక్కడా, ఇక్కడా మోదీయే ఉంటారంటూ వివరించారు. పదేళ్లుగా గిరిజన వర్సిటీ తెలంగాణాలో ఏర్పాటు చెయ్యాలని మోదీ ప్రయత్నిస్తున్నా.. రాష్ట్ర ప్రభుత్వం స్థలమే ఇవ్వలేదని అమిత్ షా ఆరోపించారు. తెలంగాణలో ఇప్పటికీ రజాకర్ల పోకడలు పోలేదని విమర్శించారు అమిత్‌షా. ఈనాటి రజాకార్ల నుంచి తెలంగాణను కాపాడేది బీజేపీ మాత్రమే అంటూ నినదించారు. కేటీఆర్‌ని సీఎం చెయ్యడమే కేసీఆర్ లక్ష్యమన్నారు అమిత్‌షా. 2014 నుంచి సీఎం అదే పనిలో ఉన్నారని విమర్శించారు. తెలంగాణలోనూ డబుల్ ఇంజిన్ సర్కార్ కావాలన్నారు షా. డిసెంబర్ 3న తెలంగాణలో ఎగరబోయేది బీజేపీ జెండానే అంటూ అమిత్ షా ధీమా వ్యక్తంచేశారు. కృష్ణా జలాల పంపిణీ కోసం కేసీఆర్ చేసిన ప్రయత్నం ఏమీ లేదంటూ అమిత్‌షా ఫైర్ అయ్యారు. తెలంగాణకు న్యాయం చేసేలా ట్రెబ్యునల్ ఏర్పాటు చేసింది మోదీ మాత్రమేనన్నారు. తెలంగాణలో అధికారంలో ఉన్న పార్టీని నడిపిస్తోంది కేసీఆర్ కాదు.. మజ్లిస్ పార్టీ పెద్దలంటూ అమిత్ షా విమర్శించారు. కారు, స్టీరింగ్ అంటూ తనదైన స్టయిల్లో వ్యంగ్యంగా మాట్లాడారు. తెలంగాణ నెం.1 అంటూ పదేపదే బీఆర్ఆర్ నేతలు చెబుతున్నారని, కానీ, అవినీతిలో, మహిళలపై దాడుల్లో, రైతుల ఆత్మహత్యల్లో తెలంగాణ నెం.1గా నిలిచిందంటూ అమిత్‌షా పేర్కొన్నారు. తెలంగాణలో బీజేపీ అధికారంలోకి వస్తే హైదరాబాద్ తో పాటు ప్రతి జిల్లాలో తెలంగాణ



మిగతా 2లో..

## నార్సింగిలో భారీగా కరెన్సీ పట్టివేత



హైదరాబాద్,అక్టోబర్10 : తెలంగాణలో ఎన్నికల కోడ్ అమలులోకి రావడం తో పోలీసులు విస్తృత తనిఖీలు చేపట్టారు. ఇప్పటికే పలు చోట్ల భారీ మొత్తంలో నగదు, బంగారం సీజ్ చేశారు. ఎన్నికల కోడ్ అమలులోకి రావడంతో హైదరాబాద్ లో టాస్క్ ఫోర్స్ పోలీసులు తనిఖీ చేపట్టారు. ఈ నేపథ్యంలో ఇప్పటికే హైదరాబాద్ లోని వివిధ ప్రాంతాలలో 3 కోట్ల నగదుని సీజ్ చేశారు. నార్సింగిలో పోలీసులు నిర్వహించిన తనిఖీల్లో రూ/ 88 లక్షల నగదు పట్టుబడింది. అలానే నిజాం కాళాశాల దగ్గర 7 కిలోల బంగారం, అలానే 300 ల కిలోల వెండి స్వాధీనం చేసుకున్నారు పోలీసులు. అబిడ్స్ లో 7 కిలోల బంగారం, 3 టన్నుల వెండిని స్వాధీనం చేసుకున్నారు పోలీసులు. అలానే వనస్థలిపురంలో రూ/ 4 లక్షల నగదు పట్టుబడింది. కాగా హైదరాబాద్ లోని ఫిలిం నగర్ లో జరిగిన వాహన తనిఖీలలో రూ/ 30 లక్షల నగదు పట్టుబడింది. శంకరపల్లిలో నిర్వహించిన తనిఖీల్లో రూ/80 లక్షల నగదు పట్టుబడింది. మంగళ్హాట్ పరిధిలో పోలీసులు తనిఖీలు నిర్వహించగా రూ/ 15 లక్షల నగదు పట్టుబడింది. షాద్ నగర్ పరిధిలో మూడు చెక్ పోస్టులను ఏర్పాటు చేశారు పోలీసులు. ఈ నేపథ్యంలో పోలీసులు మాట్లాడుతూ హైదరాబాద్ లో పలు చోట్ల తినిఖీలు నిర్వహించగా భారీ మొత్తంలో నగదు, బంగారం, వెండి పట్టుబండిందని తెలియ చేసిన పోలీసులు.. ఎవరైనా రూ/ 50 వేలకు మించి నగదు, బంగారం బయటకి తీసుకురావాల్సి వస్తే సరైన పత్రాలను దగ్గర ఉంచుకోవాలి అని.. అలా లేని పక్షంలో సీజ్ చేస్తామని హెచ్చరించారు.

# కుల గణన దేశానికి ‘ఎక్స్-రే’ లాంటిది

“కాంగ్రెస్ హయాంలో చేపట్టిన కుల గణన సమాచారాన్ని బయటపెట్టాలని మేము ప్రధాన మంత్రికి సవాలు విసిరాము. కానీ ఆయన దాని గురించి మాట్లాడరు. దీనికి బదులుగా పాకిస్థాన్, ఆఫ్ఘనిస్థాన్ సహా ఇతర దేశాల గురించి ప్రస్తావిస్తారు. ముందు ఎంతో ముఖ్యమైన కుల గణన అంశంపై నోరు విప్పండి’ అని మోదీని ఉద్దేశించి తీవ్ర విమర్శలు చేశారు రాహుల్ గాంధీ. బీజేపీ, ఆర్ఎస్ఎస్ ప్రయోగశాల గుజరాత్ కాదని.. మధ్యప్రదేశ్ అని భారతీయ జనతా పార్టీ ప్రముఖ నేత ఎల్కే అద్వాణీ రాసిన పుస్తకంలో రాసి ఉందని రాహుల్ ప్రస్తావించారు. మధ్యప్రదేశ్ బీజేపీ చేసిన అనేక స్కామ్లకు నిలయం అని? ఎద్దేవా చేశారు. ఇందులో వ్యాపం కుంభకోణం నుంచి, వైద్యం, మధ్యాహ్న భోజన పథకం వంటి అనేక సంక్షేమ పథకాలు ఉన్నాయని ఆరోపించారు. అలాగే రాష్ట్రంలో గిరిజనలు, మహిళలపై జరుగుతున్న అఘాయిత్యాలను నివారించడంలో బీజేపీ ప్రభుత్వం పూర్తిగా అలసత్వం వహిస్తోందని రాహుల్ మండిపడ్డారు. మధ్యప్రదేశ్లో వచ్చేనెల 17న ఒకే విడతలో ఎన్నికలు జరగనున్నాయి. డిసెంబర్ 3న ఫలితాలు వెలువడనున్నాయి. ప్రస్తుతం ఈ రాష్ట్రంలో బీజేపీ అధికారంలో ఉంది.

# ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమలుకు కసరత్తులు

కార్యదర్శులు, సాధారణ పరిపాలన విభాగానికి చెందిన కార్యదర్శులతో కమిటీ ఏర్పాటు చేసుకోవాలని ఆ ఉత్తర్వులలో పేరొన్నారు. ఈ స్క్రీనింగ్ కమిటీ ఎలక్షన్ కమిషన్కు ప్రతిపాదించే అంశాలపై కమిటీ సభ్యులు పరిశీలించి తగు నిర్ణయాల కోసం ఎలక్షన్ కమిషన్కు ప్రతిపాదిస్తారు.

### బీఆర్ఎస్ మేనిఫెస్టోతో

# ప్రతిపక్షాలకు మైండ్ బ్లాకే

అయ్యారు.హుస్నాబాద్లో కార్యకర్తలపై నమ్మకంతో కేసీఆర్ తొలి ఎన్నికల సభ పెడుతున్నారు. సీఎం కేసీఆర్.. గౌరవెల్లి ప్రాజెక్టును హుస్నాబాద్కు ఇచ్చిన గొప్పవరం. తెలంగాణ పథకాలను దేశం మొత్తం అమలు చేస్తున్నారు. ఈరోజు దక్షిణ భారతదేశ ధాన్య బండాగారంగా మారింది. వరి ధాన్యం, డాక్టర్ల ఉత్పత్తిలో దేశంలో రాష్ట్రం నంబర్ వన్ అయింది. ఈ నెల 15 న బీఆర్ఎస్ మేనిఫెస్టో వచ్చిన తర్వాత ప్రతిపక్షాల మైండ్ బ్లాక్ అవుతుంది. కనీసం టికెట్లు కూడా ఇచ్చుకోలేని దయనీయ స్థితిలో కాంగ్రెస్ ఉంది. కాంగ్రెస్ నేతలు దిల్లీలో ఎక్కువ.. గల్లీలో తక్కువ ఉంటారని అన్నారు. మూడు గంటలు, మీటర్లు పెడతామంటున్న కాంగ్రెస్, బీజేపీ నేతలు మంచివారో.. 24 గంటల ఉచిత కరెంట్ ఇస్తున్న ముఖ్యమంత్రి కేసీఆర్ మంచివారో రైతులు ఆలోచించుకోవాలని మంత్రి కోరారు. హైదరాబాద్కు ఈశాన్యంలో ఉన్న హుస్నాబాద్ కలిసి వచ్చిన నియోజకవర్గమని.. సీఎం కేసీఆర్ హుస్నాబాద్లో మొదటి ఎన్నికల సభ పెడుతున్నారని స్పష్టం చేశారు. ఎవరెన్ని జిమిక్కులు చేసిన ముఖ్యమంత్రి కేసీఆర్ హ్యాట్రిక్ కొట్టడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. ఈనెల 15వ తేదీ హుస్నాబాద్లో ముఖ్యమంత్రి కేసీఆర్ మొదటి ఎన్నికల ప్రచార బహిరంగ సభ లో పాల్గొననున్నారు. అయితే సీఎం 2018లో ఇక్కడి నుంచే ఎన్నికల ప్రచార బహిరంగ సభను ప్రారంభించి విజయ ఢంకా మోగించారు.

# సీఎం కేసీఆర్ గౌరవెల్లి ప్రాజెక్టును హుస్నాబాద్కు ఇచ్చిన గొప్పవరం

సిద్దిపేట,అక్టోబర్10 : హుస్నాబాద్లో మంత్రి హరీశ్రావు ఆధ్వర్యంలో బీఆర్ఎస్ కార్యకర్తల సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు వినోద్ కుమార్, ఎమ్మెల్యే సతీష్ కుమార్ హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి హరీశ్రావు మాట్లాడుతూ.. హుస్నాబాద్ కార్యకర్తలపై నమ్మకంతో కేసీఆర్ తొలి ఎన్నికల సభ ఇక్కడ నిర్వహిస్తున్నారని తెలిపారు. సీఎం కేసీఆర్ గౌరవెల్లి ప్రాజెక్టును హుస్నాబాద్కు ఇచ్చిన గొప్పవరం అని పేర్కొన్నారు. తెలంగాణ పథకాలను దేశం మొత్తం అమలు చేస్తున్నారని స్పష్టం చేశారు. వరి ధాన్యం, డాక్టర్ల ఉత్పత్తిలో దేశంలో రాష్ట్రం నంబర్ వన్ అయిందని మంత్రి హరీశ్రావు సపేర్కొన్నారు. 15వ తేదీన తెలంగాణ భవన్ వేదికగా బీఆర్ఎస్ మేనిఫెస్టోను ముఖ్యమంత్రి కేసీఆర్ విడుదల చేయనున్నారు. అదేరోజు సాయంత్రం హుస్నాబాద్లో నిర్వహించే బీఆర్ఎస్ బహిరంగ సభలో కేసీఆర్ పాల్గొని ఎన్నికల శంఖారావాన్ని పూరించనున్నారు. ఈ నేపథ్యంలో ఇవాళ హరీశ్రావు హుస్నాబాద్లో పర్యటించి, సభా ఏర్పాట్లను పరిశీలించారు.

# ఎన్నికల్లో మళ్లీ విజయం కెసిఆర్దే

- మూడోమారు సిఎంగా ఆయనే ప్రమాణం
- ఎన్నికల ఫలితాలతో కాంగ్రెస్, బిజెపిలకు పరాభవం తప్పదు
- అభివృద్ధి నినాదంతోనే ప్రచారంలోకి వెళతాం: మంత్రి వేముల



నిజామాబాద్,అక్టోబర్10 : తెలంగాణ అసెంబ్లీ ఎన్నికలకు షెడ్యూల్ విడుదలైన నేపథ్యంలో బీఆర్ఎస్ పార్టీ విజయం తప్పదని మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి అన్నారు. తమ విజయం ఎప్పుడో ఖాయమైందని అన్నారు. కెసిఆర్ అంటో ప్రజల్లో ఓ నమ్మకమని అన్నారు. ఇప్పటి వరకు తెలంగాణలో జరిగిన ఎన్నికలన్నీ ఏకపక్షమే అని.. ఈ ఎన్నికల్లో కూడా బీఆర్ఎస్ భారీ విజయం సాధించబోతోందని ఆయన ధీమా వ్యక్తం చేశారు. గత రెండు ఎన్నికల్లో నిండు మనసుతో ప్రజలు బీఆర్ఎస్ను ఆశీర్వదించారని అన్నారు. అందుకు అనుగుణంగానే ప్రజల పక్షంగా కెసిఆర్ పాలన సాగిందని అన్నారు. తెలంగాణ ముఖచిత్రం మార్చడంలో కెసిఆర్ కృషిని దేశం మొత్తం చూస్తోందని అన్నారు. అందుకే ముచ్చటగా మూడోసారి కూడా ప్రజలు ఆశీర్వదిస్తారని, మాదే విజయం అని మంత్రి వేముల విశ్వాసం వ్యక్తం చేశారు. డిసెంబర్ మూడో తేదీన ముచ్చటగా, మూడోసారి కేసీఆర్ ముఖ్యమంత్రి అవుతారని పేర్కొన్నారు. దక్షత గల నాయకత్వానికే మరోసారి ప్రజలు పట్టం కట్టబోతున్నారని పేర్కొన్నారు. ఈ ఎన్నికల తరవాత బిజెపి, కాంగ్రెస్ బేజారు కావడం ఖాయమన్నారు. గుండె గుండెలో గులాబీ జెండా ఎగురుతోందని అన్నారు. 2014లో ఉద్యమ చైతన్యంతో, 2018లో సంక్షేమ సంబురంతో గెలిచాం. 2023లో మూడో ఎన్నికను శాసించేది.. ముమ్మాటికీ మన పదేండ్ల సమగ్ర ప్రగతి ప్రస్థానం అని స్పష్టం చేశారు. తమ నినాదం అభివృద్ధి అన్నారు. అదే ఈ ఎన్నికల సమరానికి బీఆర్ఎస్ సర్వసన్నద్ధంగా ఉందని అన్నారు. బీఆర్ఎస్ పార్టీ తన పాత రికార్డులు తిరగ రాయడం ఖాయం.. ఈ సారి సెంచరీ కొట్టడం తథ్యం.. అఖండ విజయం మనదే అని స్పష్టం చేశారు. ప్రచారంలో ప్రధానంగా అభివృద్ధి పథకాలపైనే ఉంటాయన్నారు. కల్లబొల్లి మాటలు చెప్పి మోసం చేయాల్సిన అవసరం లేదన్నారు. స్వరాష్ట్రంలోనే పేదల సొంతింటి కలను సాకారం చేశామని, ఆత్మగౌరవంతో బతకాలనే సీఎం కేసీఆర్ డబుల్ బెడ్రూం ఇండ్లు నిర్మించి ఇస్తున్నారని మంత్రి పేర్కొన్నారు. సొంత స్థలం లేని అర్హులైన ప్రతి ఒక్కరికీ డబుల్ బెడ్రూం ఇండ్లు ఇచ్చేందుకు సర్కార్ సిద్ధంగా ఉందన్నారు. స్థలం ఉన్నవారు ఇండ్లు నిర్మించుకునేందుకు గృహలక్ష్మి పథకం కింద సాయాన్ని అత్యంత పారదర్శకంగా అమలు చేస్తున్నామన్నారు. సంక్షేమ పథకాల అమలులో రాష్ట్రాన్ని ప్రథమ స్థానంలో నిలిపిన ఘనత సీఎం కేసీఆర్దేనని ఉద్ఘాటించారు. సమైక్య ప్రభుత్వాల పాలనలో పల్లెలు చీకట్లో మగ్గాయని, స్వరాష్ట్రంలో ప్రభుత్వం చర్యలతో కొత్త రూపు సంతరించుకున్నాయని చెప్పారు. పల్లెప్రగతి ద్వారా పచ్చదనం, పరిశుభ్రతతో మెరిసిపోతున్నాయన్నారు. అందువల్లే గెలుపుపై బిఆర్ఎస్ ధీమాగా ఉందన్నారు.

# రాష్ట్రంలో డబుల్ ఇంజిన్ సర్కార్



విమోచనా దినోత్సవం అధికారికంగా జరుపుతామని కేంద్రమంత్రి అమిత్ షా ప్రకటించారు. అదేవిధంగా గిరిజనులకు 3 ఎకరాల భూమి, రూ. 10 లక్షల దళిత బంధు హామీలు ఏమయ్యాయని కేసీఆర్ పై విమర్శల వర్షం గుప్పించారు. “ప్రతి పేద మహిళకు మోదీ వంటగ్యాస్ సిలిండర్ ఇచ్చారు. రైతుల ఖాతాల్లో ఏటా రూ.6వేలు జమ చేస్తున్నాం. ఒడిశాలో పుట్టిన నిరుపేద గిరిజన మహిళను మోదీ.. రాష్ట్రపతిని చేశారు. కాంగ్రెస్ పేదల గురించి మాట్లాడుతుంది కానీ.. పేదల కోసం ఏమీ చేయదు. గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం పేదల కోసం చేసిందేమీ లేదు. ఎన్నికలు రాగానే కాంగ్రెస్ వాళ్లు కొత్త బట్టలు వేసుకుని వస్తారు. 9ఏళ్లుగా మోదీ సర్కారుపై ఎలాంటి అవినీతి ఆరోపణలు రాలేదు. కేసీఆర్ గిరిజనుల కోసం ఎన్నో హామీలు ఇచ్చారు.. కానీ అమలు చేయలేదు. ఆదివాసీలకు రెండు పడక గదుల ఇళ్లు ఇస్తామన్నారు.. ఇచ్చారా? దళితులు, గిరిజనుల కోసం మోదీ తొమ్మిదేళ్లుగా ఎన్నో కార్యక్రమాలుచేపట్టారు. కేసీఆర్ మాత్రం పదేళ్లుగా తన కుటుంబం గురించే ఆలోచిస్తున్నారు” అని అమిత్ షా విమర్శించారు. “అయోధ్యలో రామమందిరం కట్టాలా? వద్దా? చెప్పండి? అడ్డంకులను అధిగమించి మోదీ సర్కారు రామమందిరం నిర్మిస్తోంది. ఆర్టికల్ 370 ఎత్తివేసి కశ్మీర్కు విముక్తి కల్పించింది. సర్జికల్ స్ట్రయిక్స్ నిర్వహించి శత్రువులను తరిమికొట్టింది. తెలంగాణను దేశంలోనే నెంబర్ వన్ చేశానని కేసీఆర్ చెబుతుంటారు.. రైతుల ఆత్మహత్యల విషయంలో, అవినీతి విషయంలో తెలంగాణను నెంబర్వన్ చేశారు. కేసీఆర్ ఎన్నికల గుర్తు కారు.. కానీ, ఆ కారు స్టీరింగ్ మాత్రం ఒవైసీ దగ్గర ఉంటుంది. ఎంఐఎం దగ్గర స్టీరింగ్ ఉన్న భారాస సర్కారు అవసరమా?. మోదీ సర్కారు ఉచితంగా టీకాలు ఇచ్చి తెలంగాణ ప్రజలను కరోనా నుంచి కాపాడింది. కొందరికి మాత్రమే ఇచ్చి దళితబంధు గురించి గొప్పలు చెబుతున్నారు. చంద్రశేఖర్రావుజీ.. దళితులకు మూడెకరాల భూమి హామీ ఏమైంది. ఆధునిక రజాకార్ల నుంచి తెలంగాణను భాజపా మాత్రమే కాపాడుతుంది” అని అమిత్ షా అన్నారు. అసెంబ్లీ ఎన్నికల తర్వాత తెలంగాణలో వచ్చేది మోదీ రాజ్యమేనని .. ఎవరూ ఆపలేరని భాజపా జాతీయ ప్రధాన కార్యదర్శి బండి సంజయ్ అన్నారు. “నిజాం మెడలు వంచి హైదరాబాద్కు స్వాతంత్ర్యం తెచ్చిన ఘనత సర్దార్ వల్లభాయ్ పటేల్కు దక్కింది. అమిత్ షా ఆధునిక సర్దార్ వల్లభాయ్ పటేల్. కేసీఆర్ నా గురువు.. ఆయన వద్దే భాష నేర్చుకున్నా. రాష్ట్రం బాగుపడాలంటే పేదల రాజ్యం రావాలి. ధర్మానికి అడ్డా.. ఆదిలాబాద్ గడ్డ” అని బండి సంజయ్ అన్నారు.

# కేసీఆర్ ప్రధాన లక్ష్యం కేటీఆర్ను సీఎం చేయటం



- కేసీఆర్ ప్రధాన లక్ష్యం కేటీఆర్ను సీఎం చేయటం
- కేంద్ర హోంశాఖమంత్రి అమిత్ షా
- ఎన్నికలురాగానే కొత్తబట్టలేసుకుని కాంగ్రెస్ నేతలు దిగుతారు
- బీజేపీ లక్ష్యం బడుగు బలహీన వర్గాల సంక్షేమం
- 33శాతం మహిళా రిజర్వేషన్లు అమలు చేసిన ఘనత మోడీదే!

బ్యూరో ఛీఫ్ నీలగిరివార్త

తెలంగాణలో బీజేపీ జెండా ఎగరాలి అంటూ బీజేపీ శ్రేణులకు అమిత్ షా పిలుపునిచ్చారు.మోడీ నేతృత్వంలో తెలంగాణలో బీజేపీ ప్రభుత్వం ఏర్పడాలని పిలుపునిచ్చారు. తెలంగాణలో డబుల్ ఇంజన్ సర్కార్ రావాల్సిన సమయం ఇదేనన్నారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ ప్రభుత్వంపైనా సీఎం కేసీఆర్ పై విమర్శలు సంధించారు. తెలంగా ణలో బీజేపీ జెండా ఎగురవేయాలనే లక్ష్యంతో బీజేపీ ఫుల్ ఫోకస్ పెట్టింది. దీంట్లో భాగంగా తెలంగాణలో బీజేపీ అగ్రనేత, కేంద్ర హోమ్ మంత్రి అమిత్ షా ఈరోజు తెలంగాణలో పర్యటిస్తున్నారు. ఈక్రమంలోఆదిలాబాద్ లో ఏర్పాటు చేసిన సభలో పాల్గొన్నారు. ఆయన మాట్లాడుతో డిసెంబర్ 3న తెలంగాణలో బీజేపీ జెండా ఎగరాలి అంటూ బీజేపీ శ్రేణులకు పిలుపు నిచ్చారు.మోడీ నేతృత్వం లో తెలంగాణలో బీజేపీ ప్రభుత్వం ఏర్పడాలని పిలుపు నిచ్చారు. తెలం గాణలోడబుల్ ఇంజన్ సర్కార్ రావాల్సిన సమయం ఇదేనన్నారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ ప్రభుత్వం పైనాసీఎం కేసీఆర్ పైనా విమర్శలు సంధించారు.కేసీఆర్ 10 ఏళ్లలో కేటీఆర్ ని సీఎం చేయాలనే ఆలోచనలోనే గడిపేశారు తప్ప రాష్ట్ర అభివృద్ధి గురించి పట్టించుకోలేదంటూ విమర్శించారు. తెలంగాణ భూమి ఆంగ్లేయులు, నిజంపైపోరాటంచేసిందితెలంగాణలో బీజేపీ ప్రభుత్వం ఏర్పడబోతుంది అంటూ ధీమా వ్యక్తం చేశారు. బీజేపీ అధికారికంలోకి రాగానే 17 సెప్టెంబర్ విమోచన దినోత్సవం ఘనంగా నిర్వహిస్తామని అన్నారు.కేంద్ర ట్రైబల్ యూనివర్సిటీ ఆలస్యానికి రాష్ట్రం నిధులు కేటాయించక పోవడమే కారణమని ఆరోపించారు పసుపుబోర్డు ద్వారా ఎగుమతులు ఎరగనున్నాయని కృష్ణా ట్రిబ్యునల్ ద్వారా మోడీ తెలంగాణ ప్రజల నీటి సమస్యను తీర్చారని తెలిపారు. 33శాతం మహిళా రిజర్వేషన్లు చేసిన ఘనత మోడీది అంటూ ప్రశంసించారు.10 ఏళ్లలో కేసీఆర్ రైతులు, దళితులు ఆదివాసీలు, పేదలకోసం ఏమీ చేయలేదు? అని బీఆర్ఎస్ ప్రభుత్వాన్ని ప్రశ్నించారు.దేశానికి స్వాతంత్ర్యం వచ్చి 75 ఏళ్ళైనా ఆదివాసీ రాష్ట్రపతి కాలేదు, ఒక పేద మహిళను రాష్ట్రపతి చేసిన ఘనత బీజేపీది మాత్రమేనని చెప్పుకొచ్చారు. కేసీఆర్ ఇచ్చిన హామీలు ఒక్కటి నెరవేర్చలేదని విమర్శించారు. రైతుల ఆత్మహత్యలు, అవినీతి, నిరుద్యోగం తెలంగాణ నెంబర్ వన్ స్థానంలోఉందని కేసీఆర్ కార్ స్టీరింగ్ ఒవైసీ దగ్గర ఉందని ఆరోపించారు. ఎంఐఎం అడుగు జాడల్లో నడిచే బీఆర్ఎస్ ను కూకటి వేళ్ళతో పెకిలించాలంటూ పిలుపు నిచ్చారు. దళితులకు మూడుఎకరాలు, దళిత బంధు ఏమైంది? కేసీఆర్అంటూ ప్రశ్నించారు ఎన్నికలు రాగా నే కొత్తబట్టలువేసుకొని కాంగ్రెస్ నేతలు వస్తారు అంటూ కాంగ్రెస్ పై సెటైర్లు వేశారు.

# మీ దగ్గర తుపాకులుంటే వెంటనే ఇచ్చేయండి

### రాజకీయ నేతలకు సీపీ కీలక ఉత్తర్వులు జారీ

హైదరాబాద్,అక్టోబర్10 : ఇటీవల ఐదు రాష్ట్రాలకు సంబంధించిన ఎన్నికల షెడ్యూల్ విడుదల చేశారు. సోమవారం కేంద్రం ఎన్నికల కమిషనర్ రాజీవ్ కుమార్ విలేకర్ల సమావేశం ఏర్పాటు చేసి ఎన్నికలకు సంబంధించిన పూర్తి వివరాలను తెలియజేశారు. తెలంగాణలో నవంబర్ 30న ఎన్నికలు జరగనున్నాయి. ఎన్నికల షెడ్యూ విడుదల కావడంతో రాష్ట్రంలో పోలీసు శాఖ అలర్ట్ అయింది. షెడ్యూల్ రావడంతో ఎన్నికల కోడ్ అమల్లోకి వచ్చింది. దీంతో పోలీసులు తనిఖీలు ముమ్మరం చేశారు. తనిఖీల్లో పోలీసులు సోమవారం భారీగా డబ్బులు, బంగారం సీజ్ చేశారు. ఇక, తాజాగా సీపీ సీవీ ఆనంద్ రాజకీయ నేతలకు కీలక ఉత్తర్వులు జారీ చేశారు. తమ దగ్గరున్న వెపన్స్ వెంటనే డిపాజిట్ చేయాలంటూ ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. ఎన్నికల నేపథ్యంలో ఈ నెల 16 లోపు దగ్గర్లోని పోలీస్ స్టేషన్లలో వెపన్స్ డిపాజిట్ చేయాలని ఆదేశించారు. ఒక వేళ్ల అలా చేయకపోతే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఎన్నికల ఫలితాలు డిసెంబర్ 3న విడుదలై.. అంతా సర్దుకున్నాక.. డిసెంబర్ 10 తర్వాత వచ్చి తమ వెపన్స్ తీసుకోవాలని సీపీ సీవీ ఆనంద్ తెలిపారు. అంతే కాకుండా రాష్ట్రవ్యాప్తంగా మద్యం, డబ్బులు పంపిణీ, రవాణా పై ప్రత్యేక దృష్టి పెట్టామని ఆయన అన్నారు. డ్రగ్స్ పై మరింత ఫోకస్ పెట్టాలని అధికారులకు సూచించారు. రౌడీలు, గుండాలపై ప్రివెంటివ్ యాక్షన్ తీసుకుంటామని గట్టిగా హెచ్చరించారు.

## పల్లా, ముత్తి యాదగిరిరెడ్డిల మధ్య కుదిరిన సయోధ్య

హైదరాబాద్,అక్టోబర్10 : బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీ ఆర్.. అసెంబ్లీ ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా సమావేశాలు నిర్వహిస్తున్నారు.జనగామ ఆశావహులతో మంత్రి కేటీఆర్ సమావేశమ య్యారు. పల్లా రాజేశ్వర్ రెడ్డి, ముత్తిరెడ్డి యాదగిరి రెడ్డి మధ్య కేటీఆర్ సయోధ్య కుదిర్చారు. పల్లా రాజే శ్వర్ రెడ్డిని గెలిపిం చాలని జనగామ నేతలకు కేటీఆర్ సూచిం చారు. ఈ సమా వేశంలో మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావుతో పాటు బీఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకులు పాల్గొన్నారు. పల్లా రాజేశ్వర్ రెడ్డి గెలుపునకు కలిసి పని చేయాలని ముత్తిరెడ్డి పిలుపునిచ్చారు.

## మంత్రి కెటిఆర్ను కలిసిన ఉమ్మడి నల్గొండ జిల్లా నేతలు

హైదరాబాద్,అక్టోబర్10 : ప్రగతి భవన్లో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మంత్రి కేటీఆర్ను ఉమ్మడి నల్లగొండ జిల్లాకు చెం దిన ప్రజాప్రతినిధులు మంగళవారం మర్యాదపూర్వకంగా కలి శారు. మంత్రి జగదీశ్ రెడ్డి ఆధ్వర్యంలో శాసనమండలి మాజీ డిప్యూటీ చైర్మన్ నేతి విద్యాసాగర్, ఎమ్మెల్యేలు చిరుమర్తి లింగయ్య, శానంపూడి సైదిరెడ్డి, గొంగిడి సునీత, గాదరి కిశో ర్తో పాటు పలువురు నాయకులు కలిశారు. ఈ సందర్భంగా ఎన్నికలకు సంబంధించిన అంశాలతో పాటు పలు విషయాలపై చర్చించారు. ఈ నెల 16న భువనగిరిలో నిర్వహించే బీఆర్ఎస్ బహిరంగ సభపై సమీక్షించారు. ఈ సభలో ముఖ్యమంత్రి కేసీఆర్ పాల్గొననున్నారు. సీఎం జిల్లాల పర్యటనకు సంబంధించి నిన్న ప్రకటన వెలువడిన సంగతి తెలిసిందే.

## దసరా ట్రిప్పులకు ఆర్టిసి సన్నద్ధం

### 13 నుంచి 24 వరకు 5,265 ప్రత్యేక బస్సులఏర్పాటు

హైదరాబాద్,అక్టోబర్10 : బతుకమ్మ, దసరా పం డుగలకు ప్రయాణికులను క్షేమంగా గమ్యస్థానాలకు చేర్చేందుకు టీఎస్ఆర్టీసీ సన్నద్ధమైంది. ఈ నెల 13 నుంచి 24 వరకు 5,265 ప్రత్యేక బస్సులను ఏర్పాటు చేసిన సంస్థ.. ప్రయాణికులకు ఇబ్బం దు లు కలగ కుండా అన్ని ఏర్పాట్లు చేస్తున్నది. హైదరాబాద్ బస్భవ న్లో ఆర్టీసీ ఎండీ వీసీ సజ్జనార్ అధ్యక్షతన పోలీస్, రవాణాశాఖ అధికారులతో సమన్వయ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా సజ్జనార్ మాట్లాడుతూ ప్రయాణికులను క్షేమంగా గమ్యస్థానాలకు చేరవేయడంలో ఆర్టీసీ ఉద్యోగులతో కలిసి పోలీస్, రవాణా శాఖలు సహకరిస్తున్నాయని చెప్పారు. ఈ నెల 20 నుంచి 23 వరకు అధిక రద్దీ అవకాశం ఉండటంతో ప్రత్యేక బస్సులను అందు బాటులో ఉంచుతున్నట్టు తెలిపారు. అదనంగా 536 సర్వీసులకు ముందస్తు రిజర్వేషన్ సౌకర్యా న్ని కల్పించినట్టు వివరించారు. హైదరాబాద్, సికింద్రాబాద్ నుంచి రాష్ట్రంలోని అన్ని జిల్లాల తోపాటు ఏపీ, కర్ణాటక, మహా టరాష్ట్రకు ప్రత్యేక బస్సులను నడుపుతున్నట్టు వెల్లడించారు. గత దసరా కన్నా ఈసారి వెయ్యి బస్సులను అదనంగా తిప్పుతున్నట్టు తెలిపారు. ఈసారి ప్రత్యేక బస్సుల్లో ఎలాంటి అదనపు చార్జీలు వసూలు చేయట్లేదని సజ్జనార్ స్పష్టం చేశారు. హైదరాబాద్ సిటీ అదనపు కమిషనర్ (ట్రాఫిక్) జీ సుధీర్బాబు మాట్లాడుతూ ప్రయాణికులకు మెరుగైన, నాణ్యమైన సేవలందిస్తోన్న టీఎస్ఆర్టీసీకి తమ సహకారం ఎప్పటికీ ఉం టుందని అన్నారు. బతు కమ్మ, దసరా ప్రత్యేక సర్వీసుల్లో ముందస్తు రిజర్వేషన్ను సంస్థ అధికారిక వెబ్సైట్ తినిలో చేసుకోవాలని సజ్జనార్ కోరారు. పూర్తి సమాచారం కోసం టీఎస్ఆర్టీసీ కాల్సెంటర్ నంబర్లు 040-69440000, 040-23450033ను సంప్రదించాలని సూచించారు.

# కాంగ్రెస్‌ను నమ్మితే మోసపోవడం ఖాయం

## ప్రజలు వారి ప్రకటనలతో అప్రమత్తంగా ఉండాలి: కడియం



వరంగల్,అక్టోబర్10 : పొరపాటున రాష్ట్రా న్ని కాంగ్రెస్ చేతిలో పెడితే.. మునిగినట్లేనని, అందువల్ల ప్రజలు అప్రమత్తంగా ఉడాలని మాజీమంత్రి కడియం శ్రీహరి సూచించారు. కాంగ్రెస్ చేసే ప్రకటనలతో మోసపోవద్దని అన్నారు. కాంగ్రెస్ అంటేనే మోసానికి ప్రతిరూపం అని ఆయన విమర్శించారు. ఉమ్మడి జిల్లాలో కాంగ్రెస్ ఒక్కసీటు కూడా గెలవదని అన్నారు. బిఆర్ఎస్ విజయం సాధించడం ఖాయమని అన్నారు. కెసిఆర్ ముందుచూపుతో వైద్య వ్యవస్థను బలోపేతం చేశారని వెల్లడించారు. ప్రభుత్వ దవాఖానల్లో డెలివరీల సంఖ్య పెరిగిందని తెలిపారు. రాష్ట్రంలో ధాన్యం దిగుబడి పెరిగిందని చెప్పారు. గతంలో ఎరువుల బస్తా కోసం చెప్పులను క్యూలైన్‌లో పెట్టేవారని, ఇప్పుడు ప్రభుత్వం తగినంత యూరియాను అందుబాటులో ఉంచుతున్నదని చెప్పారు. గతంలో మనం ఇతర ప్రాంతాలకు కూలీకి వెళ్లేవాళ్లమని, ఇప్పడు పక్క రాష్ట్రాల వారికి కూలీ ఇచ్చే పరిస్థితికి వచ్చామన్నారు.కేసీఆర్ మాట అంటే తప్పదని, ఇచ్చిన మాట నిలబెట్టు కుంటాడని ఆయన అన్నారు. కాంగ్రెస్ నాయకులు ఇష్టం వచ్చినట్టు మాట్లాడుతున్నారని చెప్పారు. వీఏఓలను ఆదుకున్నది బీఆర్ఎస్ ప్రభుత్వమేనని స్పష్టం చేశారు. ఉద్యోగస్తులతోపాటు పీఆర్సీ కల్పించామని తెలిపారు. బీబేపీ గ్యాస్ ధరను అడ్డగోలుగా పెంచిందని, దాన్ని తగ్గించాడనికి ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రయత్నిస్తున్నారని చెప్పారు. ఏ పథకం అయినా మహిళ పేరుతో పెడితే సద్వినియోగం అవుతుందని, అందుకే మహిళల పేరుట కేసీఆర్ పథకాలు అమలుచేస్తున్నారని కడియం వెల్లడించారు. ఆడపిల్ల పెండ్లికి కల్యాణ లక్ష్మి ద్వారా రూ.లక్ష అందిస్తున్నామని పేర్కొన్నారు. గత ప్రభుత్వాలేవీ ఇలా ఇవ్వలేదని చెప్పారు. సీఎం కేసీఆర్ ఇచ్చే 2016 పింఛన్ వల్ల వయోవృద్ధులకు కొంత ఉపశమనం కలిగిందని చెప్పారు.

# సిరిసిల్లలో కెటిఆర్ దూకుడు

## ఇతర పార్టీలకు డిపాజిట్ దక్కదని ప్రచారం



సిరిసిల్ల,అక్టోబరు10 : నియోజకవర్గంలో ప్రస్తుత అభ్యర్థి, మంత్రి కేటీఆర్ తిరుగులేని శక్తిగా ఎదిగారు. గత ఎన్నికల సమయంలో 89,009 ఓట్ల మెజార్టీతో రికార్డు సృష్టించారు. ఈ పరిస్థితుల్లో ఇక్కడ ఇతర పార్టీల నుంచి ఎవరూ పోటీచేసినా డిపాజిట్ దక్కదని బిఆర్ఎస్ ప్రచారం చేస్తున్నది. అయినా మంత్రి కేటీఆర్, తనదైన శైలిలో ప్రచారం చేస్తూనే ఉన్నారు. నిజానికి అందరికంటే ముందుగానే కేటీఆర్ తంగళ్లపల్లి సభలో తన ఎన్నికల ప్రచారాన్ని మొదలు పెట్టారు. ఇప్పటికే చేసిన అభివృద్ధి పనులతోపాటు ఇంకా నియోజకవర్గానికి అవసరమైన అనేక అభివృద్ధి పనులకు ప్రారంభోత్సవాలు చేస్తూ, ప్రజల మన్ననలు పొందుతున్నారు. అభివృద్ధి, సంక్షేమాన్ని కండ్లారా చూస్తున్న ప్రజలు మరోసారి కేటీఆరే రావాలని కోరుకుంటున్నారు. రాబోయే ఎన్నికల్లో సంపూర్ణ ఆశీర్వాదాలు అందించేందుకు సిద్ధమయ్యారు.

# 18న మేడ్చెల్‌లో కెసిఆర్ బహిరంగ సభ

## విస్తృతంతగా ఏర్పాట్లు చేస్తున్న మంత్రి



మేడ్చల్,అక్టోబరు10 : తెలంగాణ అసెంబ్లీ ఎన్నికలకు నగారా మోగడంతో అధికార పార్టీ బీఆర్ఎస్ అధినేత సీఎం కేసీఆర్ నియోజకవర్గాల్లో బహిరంగ సభలకు శ్రీకారం చుట్టనున్నారు. ఈ నెల 15నే నియోజకవర్గాల్లో బహిరంగ సభలకు శ్రీకారం చుట్టి అందులో భాగంగా ఈ నెల 18న సాయంత్రం 4 గంటలకు మేడ్చల్‌లో నిర్వహించే బహిరంగ సభలో కేసీఆర్ పాల్గొననున్నారు. అదే రోజు మధ్యాహ్నం 2గంటలకు జడ్చర్లలో సభ ముగించుకుని మేడ్చల్‌లో నిర్వహించే బహిరంగ సభకు కేసీఆర్ హాజరుకానున్నారు. మేడ్చల్ మున్సిపల్ అత్వెల్లి శివారులోని ఓ వెంచర్‌లో భారీ బహిరంగ సభ నిర్వహించే విధంగా మంత్రి మల్లారెడ్డి ఏర్పాట్లు చేస్తున్నట్లు సమాచారం. సీఎం కేసీఆర్ హాజరయ్యే బహిరంగ సభకు పెద్ద ఎత్తున జన సమీకరణ చేయనున్నట్లు తెలిసింది.

# వాహనం ఢీకొని ఎస్పీఎఫ్ కానిస్టేబుల్ దుర్మరణం

నల్లగొండ,అక్టోబర్10 : జిల్లాలో విషాదం చోటు చేసుకుంది. గుర్తుతెలియని వాహనం ఢీకొని ఎస్పీఎఫ్ కానిస్టేబుల్ దుర్మరణం చెందాడు. ఈ విషాదకర సంఘటన హాలియా మండలం వెంకటాపురంలో మంగళవారం తెల్లవారుజామున చోటు చోసుకుంది. వివరాల్లోకి వెళ్తే..యాదాద్రి భువనగిరి జిల్లా మోత్కూరు మండలం ఆరెగూడెంకు చెందిన మధు నాగార్జున సాగర్ డ్యామ్ వద్ద స్పెషల్ ప్రొటెక్షన్ ఫోర్స్ కానిస్టేబుల్(ఎస్పీఎఫ్) గా పని చేస్తున్నాడు. కాగా, మధు మోటార్ సైకిల్‌పై నల్లగొండ వెళ్తుండగా అతడి బైక్‌ని గుర్తుతెలియని వాహనం ఢీకొనడంతో తలపై తీవ్రగాయాలై అక్కడికక్కడే మృతి చెందాడు. సమాచారం అందుకున్న పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకొని కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు. మధు మృతితో ఆరెగూడెంలో విషాదఛాయలు అలుముకున్నాయి.

# మంత్రి శ్రీనివాస్ గౌడ్‌కు హైకోర్టులో ఊరట

హైదరాబాద్,అక్టోబర్10 : మంత్రి శ్రీనివాస్ గౌడ్‌కు హైకోర్టులో ఊరట లభించింది. ఆయన ఎన్నికకు సంబంధించి దాఖలైన పిటిషన్‌ను న్యాయస్థానం కొట్టివేసింది. మంత్రి శ్రీనివాస్ గౌడ్ ఎన్నిక చెల్లదంటూ మహబూబ్‌నగర్‌కు చెందిన రాఘ వేంద్రరాజు అనే వ్యక్తి 219లో హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. దానిని కొట్టివేస్తూ న్యాయమూర్తి తీర్పు వెలువరించారు. 2018లో శ్రీనివాస్ గౌడ్ సమర్పించిన ఎన్నికల అఫిడవిట్‌లో తన ఆస్తులు, అప్పుల గురించి తప్పుడు సమాచారం అందించారని రాఘవేంద్రరాజు పిటిషన్ వేశారు. ఎన్నికల అఫిడవిట్‌ను ఒకసారి రిటర్నింగ్ అధికారికి సమర్పించి.. మళ్లీ వెనక్కి తీసుకుని సవరించి అందజేశారని అందులో పేర్కొన్నారు. ఇది చట్టవిరుద్ధమని, ఆయన ఎన్నికను రద్దు చేయాలని కోరారు. దీనిపై ఇరుపక్షాల వాదనలు విన్న హైకోర్టు.. తీర్పులను నేటికి వాయిదా వేసింది. దీంతో నేడు తీర్పును వెలువరించింది.



# వేంకటేశ్వరస్వామిని దర్శించుకున్న సిఎం సతీమణి

తిరుమల,అక్టోబర్10 : యుగ ప్రత్యక్ష దైవం తిరుమల శ్రీవేంకటేశ్వర స్వామివారిని ముఖ్యమంత్రి



కేసీఆర్ సతీమణి శోభ దర్శించుకున్నారు. మంగళవారం వేవజామున అర్చన సేవలో స్వామివారిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు. దర్శనానంతరం ఆలయ అర్చకులు ఆశీర్వదించి తీర్థప్రసాదాలు అందజేశారు. టీటీడీ అధికారులు స్వామివారి చిత్ర పటాన్ని బహూకరించారు. కుటుంబ సభ్యులతో కలిసి సోమవారం సాయంత్రం తిరుమల చేరకున్న సీఎం కేసీఆర్ సతీమణి.. రాత్రి అక్కడే బస చేశారు.

# బిఆర్ఎస్ పక్కా ప్రచార ప్రణాళిక



హైదరాబాద్,అక్టోబర్10 : ఎన్నికల ప్రకటనతో బిఆర్ఎస్ ప్రచారం మరింత ఉధృతం చేయనుంది. ఇప్పటికే సిఎం కెసిఆర్ ప్రచార తేదీలు ఖారరు అయ్యాయి. మేనిఫెస్టో విడుదలకు రంగం సిద్ధం చేశారు. మంత్రులు, ఎమ్మెల్యేలు ఇప్పటికే ప్రచారక్షేత్రంలో ఉన్నారు. మంత్రులు కెటిఆర్,హరీష్ రావులు అలుపెరగకుండా ప్రచారంలో దూసుకుపోతున్నారు. ఇకపోతే నిత్యం ప్రజాక్షేత్రంలో ఉంటున్న బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థులంతా మళ్లీ కెసిఆర్‌ను ఆశీర్వదించాలని కోరుతున్నారు. బిఆర్ఎస్‌కు అనుకూలంగా పలు చోట్ల తీర్మానాలు చేస్తున్నారు. మంత్రలుకేటీఆర్ హరీశ్‌రావు వరుసగా నిర్వహించిన బహిరంగ సభలకు జనం వేలాదిగా తరలివచ్చారు. జనాన్ని చూస్తే విజయోత్సవ సభలను తలపించాయి. ఎన్నికల ప్రకటన వచ్చినా బిజెపి,కాంగ్రెస్ పార్టీలు ఇంకా అభ్యర్థులను ప్రకటించలేదు. గులాబీ పార్టీ అభ్యర్థులు మాత్రం ఇప్పటికే నియోజకవర్గాలను చుట్టడమే కాదు, జనంలోకి దూసుకు పోతున్నారు. ఎన్నికల నోటిఫికేషన్‌తో తమదైన శైలిలో ప్రచారాన్ని పరుగులు పెట్టిస్తున్నారు. మరోవైపు తమను ఆశీర్వదిస్తే భవిష్యత్‌లో చేపట్టబోయే అభివృద్ధి పనుల గురించి వివరిస్తుండగా, కాంగ్రెస్, బీజేపీని నమ్మితే జరిగే నష్టాలను బహిరంగ సభల ద్వారా అమాత్యులు కేటీఆర్, హరీశ్‌రావు అర్థమయ్యేలా వివరిస్తున్నారు. అలాగే ఆయా అసెంబ్లీ నియోజకవర్గాల్లో బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు, అభ్యర్థులు జోరు పెంచారు. అప్పుడే ప్రచారంతో హోరెత్తిస్తున్నారు. ఇప్పటికే నియోజకవర్గాలను ఒక దఫా చుట్టి వచ్చారు. సమయం దొరికినప్పుడల్లా బహిరంగ సభలు నిర్వహిస్తున్నారు. స్థానికంగా అందుబాటులో ఉంటూ, నిత్యం ప్రజల మధ్యే గడుపుతున్నారు. రాబోయే ఎన్నికల కోసం అభ్యర్థులను ప్రకటించినప్పటి నుంచి నేటి వరకు అభివృద్ధి పనులను పరుగులు పెట్టిస్తూనే, మరోవైపు గడపగడపకూ వెళు ్తన్నారు. గడిచిన తొమ్మిదేళ్లలో ఊరారా చేసిన అభివృద్ధిని చెబుతూ, ప్రజా ఆశీర్వాదం కోరుతున్నారు. ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలతో పార్టీ అభ్యర్థులకు ఊరూరా సంపూర్ణ మద్దతు లభిస్తుండడం, ఎక్కడ మీటింగ్ పెట్టినా ప్రజలు స్వచ్ఛందంగా తరలివస్తుండడంతో పార్టీలో నయాజోష్ కనిపిస్తున్నది. ప్రజా స్పందన చూస్తున్న ప్రతిపక్షాల్లో వణుకు మొదలయ్యిందన్న విమర్శలను కూడా పెంచారు. అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేస్తూ విస్తృతంగా పర్యటిస్తున్నారు. ఇప్పటికే గ్రామగ్రామాన తిరిగిన ఆయన, రెండో దఫా ప్రచారం మొదలు పెట్టారు. వందశాతానికి పైగా సాగు విస్తీర్ణం పెంచడంలో విజయం సాధించామని చెబుతున్నారు. మంచి విజయాన్ని అందించేందుకు సబ్బండవర్గాల ఆశీస్సులు అందించాలని కోరుతున్నారు. కోట్లాది రూపాయలతో చేపట్టిన అభివృద్ధి పనులకు ప్రారంభోత్సవాలు చేస్తూనే, మరోవైపు కొత్త పనులకు శంకుస్థాపనలు చేస్తున్నారు. అభివృద్ధితోపాటు ప్రజలకు ఆహ్లాదం పంచేందుకు చేపడుతున్న అనేక సాంస్కృతిక కార్యక్రమాలకు అనుహ్య స్పందన వస్తున్నది. గడిచిన పదేళ్లలో రాష్ట్రంలో జరిగిన అభివృద్ధి, సంక్షేమం, స్థానిక పరిస్థితులను వివరిస్తూనే, మరోవైపు కాంగ్రెస్, బీజేపీ హామీలు, మాయమాటలు, నమ్మితే తెలంగాణకు జరిగే నష్టాల గురించి ప్రతి సభలోనూ వివరిస్తూ ప్రజలను చైతన్య వంతుల్ని చేశారు. సమైక్య రాష్ట్రంలో తెలంగాణ ప్రజలు ఎదుర్కొన్న కరెంట్, తాగు, సాగునీటి కష్టాలను అర్థమయ్యేలా వివరించారు. నిజానికి ఆనాడు అధికారంలో ఉండి ఏమీ చేయని ఆ పార్టీలు, ఇప్పుడు అంధకారం కోసం తండ్లాడడమే తప్ప చేసేది ఏమీ ఉండదని ఎద్దేవా చేస్తూనే, అలాగే కాంగ్రెస్, బీజేపీ పాలిత రాష్ట్రాల్లో కరెంటు కష్టాలను వివరించారు. ప్రతి చోటా అమాత్యుల ప్రసంగాలను ఆసక్తిగా వినడమే కాదు, కేరింతలతో జైకొట్టారు. బీఆర్ఎస్ అభ్యర్థులను గెలిపించాలని పిలుపునిచ్చిన ప్రతి సందర్భంలోనూ చేతులు పైకెత్తి మద్దతు ప్రకటించారు.

# ఎన్నికల నియమావళి అమలు

- ముమ్మరంగా ఇక తనిఖీలు
- నిబంధనలు ఉల్లంఘించే వారిపై చర్యలు



ఆసిఫాబాద్,అక్టోబర్10 : రాజకీయపార్టీలు తప్పనిసరిగా ఎన్నికల నియమావళిని పాటించాలని కలెక్టర్ హేమంత్ బోర్కడే అన్నారు. గుర్తింపుపొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులకు ఈ విషయం స్పష్టం చేశారు. కేంద్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు జిల్లాలో పనిచేస్తామని, అందుకు అంతా సహకరించా లన్నారు. ఈనెల4నఓటరు తుదిజాబితాను ప్రచురిస్తామన్నారు. జిల్లాలోని ఆసిఫాబాద్, సిర్పూర్ నియోజక వర్గాల్లో మొత్తం 4,47,637మంది ఓటర్లు, 414మంది సర్వీసు ఓటర్లు ఉన్నారని అన్నారు. ఓటరు జాబితాలో ఏవైనా అభ్యంతరాలుంటే ఫారం నెం.7 ద్వారా దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. రాజకీయ పార్టీలు తమప్రచార వివరాలను తెలియజేయాలన్నారు. ఎన్నికలనియమావళి ఉల్లంఘనకు పాల్పడరాదన్నారు. కంట్రోల్‌రూంను ఏర్పాటుచేసి వివరాలను వాట్సాప్ గ్రూపుల ద్వారా ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా ద్వారా ప్రజలందరికీ తెలిసేవిధంగా విస్తృతప్రచారం చేస్తామని తెలిపారు. ప్రభుత్వ ఆస్తులపై ఎలాంటి ప్రచార సంబంధ అంశాలు ఉండరాదన్నారు. ఓటరు జాబితాలను గుర్తిం పు పొందిన రాజకీయపార్టీలకు అందిస్తామని తెలిపారు. ఎన్నికలకు సంబంధించి ఎలాంటి కార్యక్రమాలు చేపట్టినా సంబంధిత ఎన్నికల అధికారుల అనుమతులు తప్పనిసరిగా పొందాలన్నారు. ఇసి ప్రకటన వచ్చినందున తక్షణమే ఎన్నికల కోడ్ పకడ్బందీగా అమలు చేయడానికి అంతా సిద్ధంగా ఉన్నట్లు కలెక్టర్ తెలిపారు.. ఎన్నికల కోడ్ వచ్చిన నేపథ్యంలో ఎస్పీ సురేష్‌కుమార్, అదనపు కలెక్టర్లు దీపక్ తివారి, దాసరి వేణు, ఆర్డీవో సురేష్‌తో కలిసి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ జిల్లాలో 597పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఎన్నికల కోడ్ అమలులోకి వచ్చిన నేపథ్యంలో నిబంధనలు తూచా తప్పకుండా పాటించాలన్నారు. ఎన్నికల ఫిర్యాదుల కోసం కలెక్టరేట్‌లో 1950 లేదా 0833-29411 నంబర్‌తో కంట్రోల్ రూం ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఇది 24గంటలు పనిచేస్తుందన్నా రు. ఫిర్యాదు వచ్చిన 100 నిమిషాల్లో చర్యలు తీసుకునే విధంగా ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. అదనపు కలెక్టర్లు చెరో నియోజకవర్గం చొప్పున రిటర్నింగ్ అధికారు లుగా వ్యవహరిస్తారన్నారు. జిల్లాలో ఎన్నికల కోడ్ నేపథ్యంలో ఏడు చెక్ పోస్టులను ఏర్పాటు చేసినట్లు ఎస్పీ సురేష్‌కుమార్ తెలిపారు. దీనిలో భాగంగా అంతర్రాష్ట్ర చెక్‌పోస్టులు నాలుగింటిని వాంకి డి, సిర్పూర్(టి) మండలాల్లోని హుడ్కిలి, వెంకటా పూర్, చింతలమానేపల్లి మండలంలోని గూడెం వద్ద ఏర్పాటు చేసినట్లు తెలిపారు. అంతర్‌జిల్లా చెక్‌పోస్టులు రెబ్బెన, తాండూర్ మధ్యలో ఒకటి, దహెగాం మండలం కల్వాడలో ఒకటి, జైనూరు వైపు ఒకటి ఏర్పాటు చేసినట్లు తెలిపారు. జిల్లా కేంద్రంలోని ఈవీఎం గోదాంల వద్ద పటిష్ట మైన భద్రత ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ హేమంత్ బోర్కడే అన్నారు. తనిఖీలను ముమ్మరం చేస్తామని అన్నారు.

# కెసిఆర్ ప్రభుత్వాన్ని మరోమారు ఆశీర్వదించాలి

- దేశంలో ఎక్కడా లేని అభివృద్ధి
- ప్రజలకు ఐడిసి ఛైర్మన్ డాక్టర్ ఎస్. వేణుగోపాలాచారి పిలుపు




హైదరాబాద్,అక్టోబర్10 : తొమ్మిదిన్నరేండ్ల పాలనలో సీఎం కేసీఆర్ తెలంగాణను అన్నింటా అగ్రగామిగా నిలిపారని రాష్ట్ర ఇరిగేషన్ డెవలప్‌మెంట్ కార్పోరేషన్ ఛైర్మన్ డాక్టర్ ఎస్. వేణుగోపాలాచారి అన్నారు. తెలంగాణలో సీఎం కేసీఆర్ అమలు చేస్తు న్న పథకాలను కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం కాపీ కొడుతున్నదని ఆరోపించారు. చేసిన అభివృద్ధి పనులు, అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను చూసి కెసిఆర్ ప్రభుత్వాన్ని మరోమారు ఆదరించాలని ప్రజలకు విజ్ఞప్తిచేశారు. తెలంగాణ ఉద్యమ నినాదాలైన నీళ్లు, నిధులు, నియామకాలు కేసీఆర్ పాలనలో సాకారమవుతున్నాయని చెప్పారు. బృహత్తరమై కాశేశ్వరం ప్రాజెక్టు ను నిర్మించి కోటి ఎకరాలకు సాగునీరందించడమే లక్ష్యంగా ముందుకెళ్తున్నారని చెప్పారు. సీఎం కేసీఆర్ సబ్బండ వర్గాల అభ్యున్నతికి విప్లవాత్మక పథకాలను అమ లు చేస్తున్నారని చెప్పారు. సామాన్యులకు కార్పొరేట్ వైద్యం, నిరుపేద పిల్లలకు వైద్య విద్య అందిం చే లక్ష్యంతో జిల్లాకో మెడికల్ కాలేజీ ఏర్పాటు చేసిన ఘనత ఆయనకే దక్కిందన్నారు. మహిళలు ప్రభుత్వ ఫలాలను అందిపుచ్చుకొని అన్ని రంగాల్లో రాణించాలని పిలుపునిచ్చారు. పాత్రికేయుల సమస్యల పరిష్కారానికి సీఎం కేసీఆర్ సానుకూలంగా ఉన్నారని చెప్పారు. దేశంలో అభివృద్ధి, సంక్షేమంలో తెలంగాణ నంబర్‌వన్‌గా నిలుస్తున్నదని చారి అన్నారు. దేశంలో ఎక్కడా లేని విధంగా తెలంగాణ రాష్ట్రంలో పలు అభివృద్ధి, సంక్షేమ పథకాలు కొనసాగుతున్నాయని అన్నా రు. సీఎం కేసీఆర్ పాలనలో తెలంగాణ ప్రభుత్వం వచ్చినప్పటి నుంచి అభివృద్ధి ఎలా ఉంది..? తెలంగాణ రాకముందు అభివృద్ధి ఎలా ఉందో..? ఒక్కసారి ఆలోచన చేయాలన్నారు. గ్రామాల అభివృద్ధికి జనాభా ప్రతిపాదికన నిధులు మంజూరు చేస్తున్నదని చెప్పారు. ఆడబిడ్డ పెండ్లికి దేశంలో ఏ ప్రభుత్వం ఒక్క రూపాయి కూడా సాయం చేయడం లేదని, కేవలం తెలంగాణలో మాత్రమే కల్యాణలక్ష్మి పథకం ద్వారా రూ.లక్షా నూట పదహార్లు అందిస్తున్నదని అన్నారు. ప్రభుత్వ ఉద్యోగులకు ఎక్కడా లేని విధంగా జీతాలు ఇస్తున్నామని స్పష్టం చేశారు. ప్రజల బాగుకోసం నిరంతరం శ్రమిస్తూ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్న నాయకుడు సీఎం కేసీఆర్ అని, రాబోయే ఎన్నికల్లో ప్రజలు బీఆర్ఎస్‌కు అండగా ఉండాలని కోరారు.

# బిజెపిలో అంతా మోడీ పక్షం

## ఏకపక్ష నిర్ణయాలపై కానరాని సమీక్ష

## తెలంగాణలో కుమ్మక్కయ్యారన్న ప్రచారం



న్యూఢిల్లీ,అక్టోబర్10 : బిజెపిలో ఏకఛత్రాధిపత్యం నడుస్తోంది. మరోమారు తమదే అధికారం అన్న ధీమాలో బిజెపి ఉంది. మరోమారు మోడీ ప్రధాని అవుతారని ప్రచారం చేసుకుంటున్నారు. ఇప్పుడు బీజేపీ అంటే మోదీ.. మోదీ అంటే బీజేపీ అని చెప్పుకొనే పరిస్థితి ఏర్పడింది. వచ్చే ఏడాది జరగనున్న సార్వత్రిక ఎన్నికల్లో ఎన్డీయే మళ్లీ అధికారంలోకి వస్తే 'భారత్ అంటే మోదీ ..మోదీ అంటే భారత్' అనే నినాదం బలపడినా ఆశ్చర్యం కాదేమో. బిజెపిలో ఏకఛత్రాధిపత్యం గతంలో ఎప్పుడూ ఉండేది కాదు. వ్యక్తిపూజ పరాకాష్ఠకు చేరుకున్నప్పుడు ఇటువంటి పరిస్థితులు చోటుచేసుకుంటాయి. ఇందిరాగాంధీ భజన పెరిగినప్పుడే ఈ దేశంలో అత్యవసర పరిస్థితి వచ్చింది. ఎమర్జెన్సీ చేదు అనుభవా లను ప్రజలు ఇంకా మరచిపోలేదు. బీజేపీలో నరేంద్ర మోదీ వటవృక్షంలా పెరిగిపోవడం ఆ పార్టీ అంతర్గత వ్యవహారమే అయినా..మోడీని వ్యతిరేకించే వారు కానరావడం లేదు. ఉన్నా బయటకు చెప్పడం లేదు. ప్రజల సమస్యలపైనా చర్చించడంలో మోడీ విఫలం అవుతున్నారు. పార్టీలో అంతర్గ ప్రజాస్వామ్యం లోపించడం వల్ల ఎవరు కూడా మోడికి సమస్యలు వివరించడం లేదు. కాంగ్రెస్ పార్టీలో వ్యక్తి పూజ ఎక్కువ. ఇందిర హయాంలో అది ఎక్కువగా కనిపించింది. ఇందిరా గాంధీ హయాం వచ్చే సరికి కాంగ్రెస్ పార్టీలో నాయకులు బలహీనపడ్డారు. మొత్తం పార్టీనే ఆమెపై ఆధారపడే పరిస్థితి వచ్చింది. ఫలితంగా ఇందిరా గాంధీలో నియంతృత్వ పోకడలు పొడచూపాయి. ఇప్పుడు భారతీయ జనతా పార్టీలో కూడా అటువంటి పరిస్థితి కానవస్తోంది. నరేంద్ర మోదీలో నియంతృత్వ పోకడలు కనిపిస్తున్నాయన్న అభిప్రాయం ఇప్పటికే ఉంది. పార్టీపరంగా తీసుకొనే నిర్ణయాలన్నీ ఆయన కనుసన్నల్లోనే జరుగుతున్నాయి. ప్రభుత్వ పరంగా, పార్టీపరంగా మోదీ తీసుకొనే నిర్ణయాల గురించి చర్చించడం లేదు. ఎందుకిలా అని ప్రశ్నించడం లేదు. కేంద్ర హోం మంత్రి అమిత్ షా బీజేపీలో నంబర్ టూగా చలామణి అవుతున్నప్పటికీ ఆయన కూడా స్వతంత్రంగా ఏ నిర్ణయం తీసుకోలేని పరిస్థితి ఉందని ఆ పార్టీ నాయకులే చెబుతున్నారు. ప్రధాని మోదీ ఆదేశాలను అమలు చేయడం వరకే అమిత్ షా పాత్ర పరిమితం అని అంటారు. త్వరలో ఎన్నికలు జరగనున్న రాజస్థాన్, మధ్యప్రదేశ్ రాష్ట్రాలలో స్థానిక నాయకత్వాన్ని బలహీనపరిచే ప్రయత్నాలు మొదలయ్యాయి. దీంతో పార్టీని ఏకతాటిపై నడిపేవారు లేకుండా పోయారు. నిర్ణయాలకోసం ఢిల్లీ వైపు చూడాల్సిన పరిస్థితి ఏర్పడింది. మొత్తం పార్టీని తన చెప్పుచేతల్లోకి తీసుకునేందుకు మోదీ చేస్తున్న ప్రయత్నాలకు చెక్ పెట్టేవారు ఆ పార్టీలో ప్రస్తుతానికి లేరు.ప్రాంతీయ పార్టీలలో కుటుంబ వారసత్వం ఉంటుందని, నియంతృత్వ పోకడలు పెరిగి పోతున్నాయని బీజేపీ చేస్తున్న విమర్శలు గురివింద సామెతగా కనిపిస్తోంది. మోదీ నేతృత్వంలో బిజెపి కాస్తా జాతీయ స్థాయి ప్రాంతీయ పార్టీగా మారిపోయిందనడంలో అతిశయోక్తి లేదు. సమష్టి నాయకత్వం స్థానంలో అంతా మోదీనే అన్న భావన ఏర్పడింది. తెలంగాణలో మోడీ విధానాల కారణంగా బీజేపీకి ప్రస్తుతం గడ్డు పరిస్థితి ఏర్పడింది. బీజేపీ కేంద్ర నాయకత్వం నిర్ణయాల కారణంగా మాత్రమే తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ పుంజుకోవడానికి అవకాశం ఏర్పడిందని చెప్పవచ్చు. కేంద్ర నాయకుల ఎత్తుగడలు కర్ణాటకలో వికటించాయి. స్థానిక నాయకత్వం ప్రమేయం లేకుండా గతంలో కాంగ్రెస్ వ్యవహరించినట్టుగానే ఇప్పుడు బీజేపీ కూడా వ్యవహరిస్తూ నిర్ణయాలు తీసుకుంటోంది. ఫలితంగా దక్షిణాదిన బీజేపీ బలపడకపోగా బలహీనపడుతోంది. కర్ణాటకలో యడ్యూరప్పను పక్కన పెట్టాకే అక్కడ బీజేపీ బలహీనపడింది. తెలంగాణలో ఏమి జరుగుతున్నదో చూస్తున్నారు.ఈ క్రమంలో తెలంగాణ సమాజం కేసీఆర్ అనుకూల, వ్యతిరేక శిబిరాలుగా విడిపోయింది. ఈ పరిస్థితులలో కేసీఆర్ వ్యతిరేక శిబిరంలో నమ్మకం కలిగించగలిగే పార్టీకి మాత్రమే ఆదరణ ఉంటుంది. పొత్తుల కోసం బీజేపీ- బీఆర్ఎస్ తెరవెనుక ప్రయత్నాలు చేస్తున్నాయనే ప్రచారం ఉంది. ఇదంతా మోడీ నియంతృత్వంతో ఆయన మాత్రమే తీసుకున్న నిర్ణయంగా చెప్పుకుంటున్నారు. దీనిని గట్టిగా వ్యతిరేకించే వారు లేరు. దీంతో బిజెపిలో ఏకపక్షం ప్రస్ఫుటంగా కనిపిస్తోంది.

# ఎన్నికల తాయిలాలకు లొంగరాదు !

ఐదు రాష్ట్రాల ఎన్నికల నగారా మోగింది. రాజకీయ పార్టీలన్న అధికారం తమదంటే తమదన్న రీతిలో అప్పుడే ప్రకటనలు గుప్పిస్తున్నారు. ప్రజలు ఈ ఎన్నికల నుంచయినా గట్టిగా ఆలోచన చేయాల్సిన వసరం ఉంది. పాలకులు ఇచ్చిన హామీలు నెరవేర్చారా లేదా అన్నది చూడాలి. ప్రజలకు అందుబాటులో ఉంటూ.. అభివృద్ధికి సహకరించారా లేదా అన్నది చూసుకోవాలి. ఎన్నికల్లో డబ్బులు, మద్యం, వస్తువుల ఆశలకు లొంగరాదు. లొంగితే మనపై ఐదేళ్లపాటు స్వారీ చేస్తారు. ప్రజలు తమ చెప్పుచేతల్లో ఉండే వారిని గుర్తించాలి. అలాంటి వారికే ఓటేయాలి. పార్టీలతో సంబంధం లేకుండా ప్రజల కోసం పనిచేసే నేతను ఎన్నుకోవాలి. తెలంగాణలో బిఆర్ఎస్ గత పదేళ్లుగా అధికారంలో ఉంది. ఏ మేరకు ప్రజలకు మేలు జరిగిందన్నది చర్చించాలి. మధ్యప్రదేశ్‌లో బిజెపి పాలనపైనా అక్కడి ప్రజలు చర్చించాలి. రాజ.స్థాన్, ఛత్తీస్‌ఘడ్‌లో కూడా కాంగ్రెస్ పాలనపైనా చర్చించాలి. పనిచేసేవారికే ఓటు అన్న ఆలోచనతో సాగాలి. తమ ఓటు ఎంతో విలువయ్యిందని గుర్తించాలి. ఈ ఓటుతో అధికారం చెలాయించే అవకాశం ఇవ్వరాదు. ప్రజలకు నిరంతరంగా అందుబాటులో ఉండే వారినే ఎన్నుకోవాలి.తెలంగాణతో పాటు ఛత్తీస్‌గఢ్, రాజస్థాన్, మధ్యప్రదేశ్, మిజోరాం రాష్ట్రాలకు ఎన్నికల షెడ్యూల్ విడుదలైంది. ఈ ఐదు రాష్ట్రాల్లో మహిళా ఓటర్ల సంఖ్య పెరిగింది. రేపటి ఎన్నికల్లో వీరంతా పాల్గొని పాలకులను నిర్దేశించే అవకాశాన్ని వినియోగించుకోవాలి. తెలంగాణలో 2018 ఎన్నికల సమయంలో ప్రతి వెయ్యి మంది పురుషులకు మహిళా ఓటర్లు 992 మంది ఉంటే, ప్రస్తుతం ఆ సంఖ్య 998కి చేరింది. ఛత్తీస్‌గఢ్‌లో 2018లో 995 మహిళా ఓటర్లు ఉంటే.. ప్రస్తుతం ఆ సంఖ్య 1012కు చేరింది. మధ్యప్రదేశ్‌లో 2018లో 917 ఉంటే, ఇప్పుడు 945కు చేరింది. మిజోరాంలో 2018లో 1051 ఉంటే, ఇప్పుడు ఆ సంఖ్య 1063కు చేరింది. రాజస్థాన్‌లో 914 మంది ఉంటే ఇప్పుడు ఆ సంఖ్య 920కి చేరింది. దీనిని బట్టి మహిళలంతా ఏది చేస్తే అదే సాగుతుంది. వారు ఎలాంటి ప్రభుత్వాలను ఎన్నుకోవాలో చూసుకోవాలి. కేవలం తాయిలాలకు అమ్ముడు పోతే మన నెత్తిన బరువు మోస్తామని గుర్తించాలి. ఇకపోతే ఎన్నికల సంఘం వెల్లడించిన వివరాల ప్రకారం.. తెలంగాణలో నవంబర్ 3న పోలింగ్ జరగనుంది. నవంబర్ 3 నుంచి నామినేషన్‌ల పక్రియ ప్రారంభం కానుంది. నవంబర్ 15 నామినేషన్‌ల ఉపసంహరణకు చివరితేది. నవంబర్ 30న పోలింగ్ జరుగుతుంది. డిసెంబర్ 3న కౌంటింగ్ నిర్వహించనున్నారు. మిజోరంలో నవంబర్ 7న పోలింగ్ జరుగుతుంది. ఇక సమస్యాత్మక ప్రాంతాల్లో భద్రతా కారణాల రీత్యా ఛత్తీస్‌గఢ్‌లో రెండు విడతల్లో పోలింగ్ నిర్వహించ నున్నారు. నవంబర్ 7న తొలి విడత పోలింగ్, 17న రెండో విడత పోలింగ్ జరగనుంది. మధ్యప్రదేశ్, రాజస్థాన్ రాష్ట్రాల్లో కూడా తెలంగాణలో మాదిరిగా ఒకే విడతలో పోలింగ్ నిర్వహించనున్నారు. మధ్యప్రదేశ్‌లో నవంబర్ 17న, రాజస్థాన్‌లో నవంబర్ 23న పోలింగ్ నిర్వహించనున్నట్లు ఎన్నికల కమిషన్ ప్రకటించింది. ఐదు రాష్ట్రాల్లో పోలింగ్ పూర్తయిన తర్వాత డిసెంబర్ 3న ఓట్ల లెక్కింపు జరుగుతుంది. ఎన్నికల్లో ఎవరికి ఓటేయాలన్నది ప్రజల విచక్షణకు సంబంధించిన విషయం. డబ్బు ప్రలోభాలకు లొంగితే అవినీతి నేతలను గద్దెనెక్కించిన వారం అవుతాం. రాష్ట్రం ఏదైనా, అభ్యర్థులు ఎవరైనా ఆచితూచి ఎన్నుకునే నైపుణ్యం ప్రదర్శించాలి. మోసపూరిత ప్రకనటలకు ప్రజలు మోసపోరాదు. తెలంగాణ ఇచ్చిన పార్టీగా ఇప్పటి వరకూ ఫలితాల్ని పొందలేకపోయిన కాంగ్రెస్ పార్టీ తెలంగాణలో బిఆర్ఎస్‌ను గట్టిగా ఢీకొనబోతోంది. ఈసారి ఒపీనియన్ పోల్స్‌లో మంచి సంకేతాలు కనిపిస్తున్నాయి. కాంగ్రెస్ పార్టీ.. బీఆర్ఎస్ కన్నా ముందు ఉందని చెబుతున్నాయి. బీఆర్ఎస్, కాంగ్రెస్ మధ్య కనీసం ఐదు సీట్ల గ్యాప్ ఉంటుందని ఒపీనియన్ పోల్ చెబుతోంది. అయితే ఓట్లు పోలరైజ్ అయితే.. ఎన్నికలు దగ్గర పడేకొద్దీ గ్యాస్ పెరిగే అవకాశం ఉంటుంది. అయితే బీఆర్ఎస్ పార్టీ ఇంత దూకుడుగా ఉన్నా వెనుకబడిందన్న విశ్లేషణలు వస్తున్నాయి.ఇలాంటి సర్వేలు కూడా ప్రజలను ప్రభావితం చేస్తాయి. అందువల్ల ఓటర్లు సర్వేలతో కుస్తీపట్టవద్దు. తెలంగాణ ఏర్పాటు నుంచి ప్రభుత్వాన్ని బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ ముఖ్యమంత్రిగా ఉన్నారు. పదేళ్లుగా ఉన్న పాలన వల్ల ప్రజలకు ఏమేరకు మంచి జరిగిందన్నది ఆలోచన చేయాలి. తమది కుటుంబ పాలనే అని, ప్రజలంతా కుటుంబమే అని చెబుతున్న మంత్రి కెటిఆర్.. ప్రజల్లో ఇతర నేతలకు అవకాశం రాకుండా చేస్తున్నారు. అధికార పార్టీపై ప్రజల్లో ఉన్న వ్యతిరేకత తగ్గించడానికి బీఆర్ఎస్ ఇటీవలి కాలంలో పెద్ద ఎత్తున పథకాలు అమలు చేస్తోంది. దళిత బంధు, బీసీ బంధు సహా అనేక పథకాలు ప్రవేశ పెట్టారు. త్వరలో మరిన్ని పథకాలతో మేనిఫెస్టో ప్రకటిస్తామని చెబుతున్నారు. అయితే అధికారంలో ఉన్న పార్టీ.. ఇలాంటి పథకాలు ప్రకటిస్తే... ఇప్పటి వరకూ ఎందుకు అమలు చేయలేదన్న ప్రశ్న వస్తుంది. అది బీఆర్ఎస్ పార్టీకి ఇబ్బందికరంగా మారింది. వ్యతిరేకతను అధిగమించడం కత్తి మీద సవాల్ గా మారిందన్న అభిప్రాయం వినిపిస్తోంది. అందువల్ల ప్రజలు కూడా అవసరమైతే బిఆర్ఎస్ పాలనపై చర్చించాలి. ఎక్కడికక్కడ నేతలను నిలదీయాలి. ఫలానా పని ఎందుకు చేయలేదో చెప్పమనాలి. ఇకపోతే తెలంగాణ ఇచ్చిన పార్టీకి ఒక్క చాన్స్ అనే నినాదాన్ని కాంగ్రెస్ పార్టీ నేతలు కొంత కాలంగా నినదిస్తున్నారు. అదే సమయంలో ఆరు గ్యారంటీ హామీల్ని ప్రకటించి జోరు మీద ఉన్నారు. కర్ణాటకలో కాంగ్రెస్ పార్టీ విజయం సాధించినప్పటి నుండి .. ఆ పార్టీ పూర్తి స్థాయిలో జోష్ చూపిస్తోంది. ఈ సారి గెలవకపోతే ఇంకెప్పుడూ గెలవలేమన్న అభిప్రాయంతో తాడేపేడో అన్నట్లుగాపోరాడుతున్నారు. గెలుపు గుర్రాలు అనుకున్న వారిని ఎవరినీ వదిలి పెట్టకుండా పార్టీలో చేర్చుకునేందుకు ప్రయత్నిస్తున్నారు. ఈ క్రమంలో ఏ పార్టీకి ఓటేయాలన్నది విచక్షణతో ఆలోచించాలి.

# పేపర్ బాయ్స్ సేవలను గుర్తించాలి

## అక్టోబర్ 11...అంతర్జాతీయ వార్తాపత్రిక క్యారియర్ దినోత్సవం



(రామ కిష్టయ్య సంగన భట్ల)
94405 95494

ఆధునిక సమాజంలో ప్రింట్ మీడియా కన్నా సోషల్ మీడియా వేగవంతంగా ముందుకు సాగుతోంది. స్మార్ట్ ఫోన్ లు అందుబాటు లోకి వచ్చాక డిజిటల్ యుగంలో సామాజిక, డిజిటల్ మాధ్యమాల ప్రభావం నానాటికీ పెరిగిపోతోంది. అప్డేట్స్ తో వాట్సాప్, ఫేస్ బుక్, ట్విట్టర్ మాధ్యమాల ద్వారా విషయం వెనువెంటనే బహిరంగం అవుతుండగా, ప్రింట్ మీడియా వాటి వేగానికి, టెక్నిక్స్ కు పోటీ పడలేక పోతోంది. లైవ్ వీడియోలతో వస్తున్న అంశాలు, బ్రేకింగ్ న్యూస్ కోసం అధిక సంఖ్యాకులు ప్రభావితులు అవుతున్నారన్నది వాస్తవం. నేటి వార్త తెల్లవారి మార్కెట్ లోకి ప్రచురితం అయి వచ్చే సాంప్రదాయ పత్రికల కోసం చాలామంది ఎదిరి చూసే పరిస్థితులు కనిపించడం బాధాకరం. ఒకనాడు నిత్యం ప్రపంచంలో ఏ మూల ఏమి జరిగినా ప్రజలకు వార్తా పత్రికలు మాత్రమే చెరవేసేవి. ప్రభుత్వాలకు ప్రజలకు మధ్యవర్తిత్వం వహిస్తూ వారథులుగా పత్రికలు పని చేసేవి. ప్రజా బాహుళ్యానికి నిత్యం చైతన్య పరుస్తూ, ప్రగతికి బాటలు వేసేవి. ఇప్పటికీ కొన్ని ఆ పనులు చేస్తూనే ఉన్నాయి. గతంలో దిన, వార, పక్ష, మాస, ద్వైమాసిక, పత్రికలు... సాహిత్య, విద్య, ఉపాధి, పరిశోధన, సినిమా, హాస్య, విజ్ఞాన, ఆధ్యాత్మిక పత్రికలు... చందమామ, బాలమిత్ర, బొమ్మరిల్లు లాంటి పిల్లల పత్రికలు వివిధ రకాలుగా అలరించేవి.




దిన పత్రికలు ప్రాచుర్యాన్ని పొందాక, సమాచార వ్యవస్థ అంతంత మాత్రమే ఉన్న నాటి రోజుల్లో నేటి పేపర్ రేపు, ఉదయం రావాల్సిన పత్రికలు మధ్యాహ్నం పాఠకుల చేతికి చేరేవి. అయితే వేగవంతంగా పాఠకుని గుమ్మానికి పత్రికలను చేర్చేందుకు విప్లవాత్మక మార్పులు తెచ్చి, ప్రచురణ కేంద్రాలను పెంచుకుని, సర్క్యులేషన్లను త్వరితం చేసుకున్నాయి.

అలాంటి స్థితిలో పత్రికలు పాఠకునికి చేర్చడంలో కీలక పాత్ర పోషించింది నిస్సందేహంగా పేపర్ బాయ్. నియమిత స్థలాల్లో పాత్రికేయులు ఆహరహం శ్రమించి, సేకరించి పంపిన వార్తలను ఉప సంపాదకులు సరిచేసి, సంపాదకుని ఆమోద ముద్ర పడిన తర్వాత ముద్రణకు రంగం సిద్ధం చేశాక, ముద్రిత దిన పత్రికలను పాఠకులకు చేరవేయడం లో పేపర్‌బాయ్‌ల కష్టాలు, ఇబ్బందులు అందరికీ తెలిసిందే.

నిర్ణీత ప్రదేశాలలో పంపిణీ వాహనాల కోసం అర్ధ రాత్రి దాటి నప్పటి నుంచి ఎదిరి చూస్తూ, అందుకున్న కట్టలు విప్పి, సెట్లుగా అమర్చుకుని, ఇళ్ళల్లో చందాదారులు, కొనుగోలు దారులు నిద్రలేచి, లేవక ముందే నడిచి లేదా సైకిల్‌పై వెళ్లి గడప గడపకు ఆగి, ముంగిళ్ళలో వేసి, తలుపుల బిడియాలకు చెక్కి పై అంతస్థులో ఉంటే ఎగురవేత ద్వారా వేసిన, వేస్తున్న విషయాలు నిత్య జ్ఞాపకాలే.

స్వాతంత్రోద్యమ సమయంలో లోకమాన్యుడు బాలగంగాధర్ తిలక్ పీపుల్స్‌వార్ పత్రికకు కొన్నాళ్లపాటు పేపర్ బాయ్‌గా పనిచేశారు. అలాగే ప్రఖ్యాత శాస్త్రవేత్త, దివంగత భారత రాష్ట్రపతిగా పనిచేసిన డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం విద్యార్థి దశలో పేపర్ బాయ్‌గా పని చేయడం, జ్ఞానపీఠ్ అవార్డు గ్రహీత రాపూరి భరద్వాజ, తెలంగాణ తొలి బి సి కమిషన్ ఛైర్మెన్, ప్రముఖ తత్వవేత్త, శతాధిక గ్రంథ రచయిత బి ఎస్ రాములుగా చిర పరిచితులైన బేతి శ్రీరాములు పేపర్ ఏజెంటుగా, బాయ్ గా ఇలా గొప్పవారు పేపర్‌బాయ్‌లుగా పనిచేసిన వారే అన్న విషయం తెలుసు కోవాలి. అమెరికా లాంటి దేశాలలో వృత్తిపరంగా పెద్ద ఉద్యోగాలు చేస్తున్నా, నామోషీ గా భావించక వివిధ కారణాలతో కొందరు దిన పత్రికలు పంచడం చేస్తుండడం విశేషం.

పేపర్ బాయ్ పేరుతో జయశంకర్ దర్శకత్వం వహించిన, భీమ్స్ సిసిరొలియో సంగీతం అందించిన...సంతోష్ శోభన్, రియా సుమన్ తాన్యా హోప్, పోసాని కృష్ణ మురళి, అన్నపూర్ణ, బిత్తిరి సత్తి, విద్యుల్లేఖ రామన్, కల్పలత, సన్నీ, అభిషేక్ మహర్షి, మహేష్ విట్ట తదితర తారాగణం నటించిన ఒక తెలుగు చలన చిత్రం 2018, ఆగష్టు 31న విడుదల కావడం గమనార్హం.

వాస్తవానికి ప్రింట్ మీడియా ఇంకా ఎన్నో రకాల ప్రయోజనాలను కల్పిస్తునే ఉంది. అమెరికా, కెనడా వంటి అనేక దేశాలు తమ ప్రకటనల వాహకాలుగా ప్రింట్ మీడియాపై ఎక్కువగా ఆధారపడు తున్నాయనే విషయం మరిచి పోలేనిది. ప్రభుత్వాలు కూడా చిన్న పెద్ద పత్రికలకు చేయూతను అందిస్తున్నాయి. పాత్రికేయులకు ఇళ్ళ స్థలాలు, ఆరోగ్య వైద్య సదుపాయాలు, ప్రయాణ టిక్కెట్ టికెట్ల రాయితీ గల బస్ పాస్ లు, వివిధ రకాల యాడ్స్ తదితరాలతో ప్రోత్సాహాలను అందించడం జరుగుతున్నది. అలాగే చదువుకోసం, ఆర్థిక స్వావలంబన కోసం, జీవనోపాధి కోసం చాలామంది చాలా పత్రికలకు పేపర్ బాయ్స్ గా పనిచేస్తున్న వారిని ప్రభుత్వాలు, యాజమాన్యాలు గుర్తించాల్సిన అవసరం ఉంది. చేస్తున్న పని చిన్నదా పెద్దదా అన్నది కాకుండా, వారి సేవలను గుర్తించాల్సిన అవసరం అనివార్యంగా ఉంది.




## సాహితీ ప్రేమికులకు ప్రత్యేకం

**'ప్రజా మంటలు" తెలంగాణ జాతీయ దినపత్రికలో రేపటి నుండి ప్రతి రోజు, " నేటి కథ" శీర్షికన ఒక కథను ప్రచురించనున్నామని తెలుపుటకు సంతోషిస్తున్నాం. రచయితలు తమ కథలను mantalukathalu@gmail.com కు పంపవచ్చు...**

**-ఎడిటర్**

# నలుగురు మిత్రులు..



ఒక ఊరిలో పెద్ద మర్రిచెట్టు ఉండె. విశ్రాంతి కొరకు ఆ చెట్టు కిందికి మహేష్ వచ్చాడు. అబ్బా! భలే సల్లగా ఉంది ఈ చెట్టు నీడ అనుకుంటూ కాసేపు కూసున్నడు.కాసేపటికి ఎగురుతూ దుంకుతూ, ఓ సురేష్ కిచికిచమంటూ మర్రిచెట్టు కిందికి చేరాడు . హాయిగా కూసోని కూరుపట్ల పడుతున్న మహేష్ చప్పుడుకు చటుక్కున లేచాడు. నీవు ఇక్కడ ఉండడానికి వీలు లేదు అని తుంటరి సురేష్ తో మహేష్ అన్నాడు. "అట్లెట్లా...? ఇది నీ సొంతం చెట్టా..? నీవు ఏమైనా నాటావా? నీళ్లు పోసి పెద్ద చేశావా?" అని సురేష్ వెకిలి నవ్వు నవ్వుతూ మహేష్‌తో అన్నడు.వెంటనే మహేష్ గంభీరంగా "నేనే మొదట వచ్చాను ఇక్కడికి.అందువల్ల ఈ చెట్టునాదే" అని పలికాడు .

"ఆ చెట్టుమీద మర్రి పండ్లు నువ్ చూడలేదా ? " అవి తినుకుంటూ చిటారు కొమ్మన నీకంటే ముందే చేరుకున్న. అందుచేత ఈ చెట్టు నాదే " అని సురేష్ ఎగురుకుంటూ మహేష్‌తో చెప్పిండు. సురేష్ మాటలతో మహేష్ కంగు తిన్నడు . కొద్దిగా సేద తీరుదామని ఈడకు వస్తే రామేశ్వరం పోయిన శనేశ్వరం అడ్డు తగిలినట్లు ఈ బిత్తిరి సురేష్ అడ్డు తగులుతుండు అని మనసులో అనుకుంటూ ఉండగాఅక్కడికి వయ్యారంగా నడుచుకుంటూ ఓ రాము దాపురించాడు. జరిగిన విషయాన్ని మహేష్ మరియు సురేష్ , రాముకు వివరంగా చెప్పి ఈ మఱ్ఱి చెట్టు నాదంటే నాదని వాదులాడుకోవడం చేశారు. "ఇక ఆపుతారా మీ లొల్లి. మంది సొమ్ముకు ఖయ్యమె ఒదుకు? ఈ మర్రిచెట్టు మీ ఇద్దరిదీ కాదు" ఇది తనదేనని తెగేసి చెప్పిండు రాము.రాము మాటలకు ఆ ఇద్దరూ నివ్వెర పోయారు . ఏమి మాట్లాడాలో తోయలేదు. కొద్దిగా తేరుకుని "ఈ వట వృక్షము నీదెట్లా? అయితదని" ప్రశ్నించారు.అప్పుడు రాము ఎంతో ఓర్పుగా " నేను వచ్చినప్పుడు ఈ చెట్టుకు కొమ్మలు లేవు. ఊడల్లేవు . పండ్లు అంతకన్నా లేవు.చిన్న మొక్కగా ఉంది. అప్పుడే దీన్ని చూశాను. అంటే మొదట వచ్చింది చూసింది నేనే కాబట్టి ఈ చెట్టు నాదవుతుందని " పలికిండు. ఓహో అలాగా... "మేమూ నీ మిత్రులమే అనుకో. ఈ మర్రిచెట్టు నీదే అని మేము కూడా ఒప్పుకుంటం. ఎందుకంటే మొదట చూసింది నీవే గనక" అని , రాజీ పడుతూ అందరం కలిసి ఉందామని రాముతో మిగతావాళ్లు అంటుండగా ఊరి సందుల నుండి రివ్వుమంటూ లక్ష్మణ్ ఈ ముగ్గుర చెంతన వాలిండు . జరిగిన విషయమంతా తెలుసుకుండు.లక్ష్మణ్ గట్టిగా నవ్వుతూ..ఈ మర్రిచెట్టు మీ ముగ్గురిదీ కాదు . "నేను చిన్నగు న్నప్పుడు ఇక్కడ ఏమీ లేదు. మర్రి పండ్లను ఇక్కడ వేయగా ఆ మర్రి విత్తు నుండి మొలకగా ఈ మర్రి మొక్క మొలిచింది. కాబట్టి ఇది నా చెట్టు అవుతుంది. మీదేలా అవుతుంది?" అని వారి తో చెప్పిండు. అప్పుడు చేసేది లేక ఆ ముగ్గురు లక్ష్మణ్ కి నమస్కరించి " తమను పెద్ద మనసుతో అడుగుతున్నం. ఈ వటవృక్షం నీదే అని నమ్ముతున్నం. మమ్ముల ఆదరించి ఈ చెట్టు నీడన ఆడుకోవడానికి అంగీకరించమని వేడుకున్నరు. లక్ష్మణ్ ఎంతో నెనరుతో వారి కోరికను అంగీకరించిండు. ఇక ఆనాటి నుండి ఆ నలుగురు మిత్రులుగా మారి మర్రిచెట్టు ఆశ్రయంగా ఆడుకో సాగారు.

**కోమటిరెడ్డి బుచ్చిరెడ్డి**
**9441561655**

# ఉమ్మడి జిల్లాలో బిఆర్ఎస్ అభ్యర్థులు దూకుడు

## నియోజకవర్గాల్లో నిత్యం ప్రచారహోరు

## మరోమారు ఆశీర్వదించాలని వినతి

కరీంనగర్ ,అక్టోబర్10 : ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో బిఆర్ఎస్ అభ్యర్థులు దూకుడు పెంచారు. తమ నియోజకవర్గాల్లో నిత్యం ప్రచారహోరుతో సాగుతున్నారు. మరోమారు ఆశీర్వదించాలని కోరుతున్నారు. కోరుట్ల నియోజకవర్గ బీఆర్ఎస్ అభ్యర్థి డాక్టర్ సంజయ్ కల్వకుంట్ల స్పీడ్ పెంచారు. తన తండ్రి, ఎమ్మెల్యే విద్యాసాగర్‌రావుతో కలిసి ఇప్పటికే అన్ని గ్రామాల్లో పర్యటించారు. చేసిన అభివృద్ధి పనులు చెప్పడమేకాదు, భవిష్యత్‌లో తాను చేపట్టబోయే పనుల గురించి చెబుతున్నారు. యువకుడిగా, విద్యావంతుడిగా, డాక్టర్‌గా తనను గెలిపిస్తే కలిగే ప్రయోజనాలను వివరిస్తూ తనకు మద్దతు ఇవ్వాలని కోరుతున్నారు. యువకుడిగా, వైద్యుడిగా మంచి పేరు తెచ్చుకున్న కల్వకుంట్ల సంజయ్‌ను గెలిపించేందుకు ప్రజలు కలిసి కదులుతున్నారని ప్రచారం చేస్తున్నారు. హుస్నాబాద్ నియోజకవర్గం అభ్యర్థి, సిట్టింగ్ ఎమ్మెల్యే వొడితల సతీశ్ కుమార్ విస్తృతంగా పర్యటిస్తున్నారు. ఊరువాడా అన్న తేడా లేకుండా కలియ తిరుగుతున్నారు. నియోజకవర్గంలో మొదటి దఫా ప్రచారాన్ని పూర్తి చేశారు. గతంలోనూ ఒకప్పుడు కరువుకు కేరాఫ్‌గా నిలిచిన హుస్నాబాద్, ఇప్పుడు ఎలా మారిందో..? ఎలా అభివృద్ధి జరిగిందో కండ్లకు కట్టినట్లుగా ప్రజలకు వివరిస్తున్నారు. దీంతోపాటు సతీశ్‌కుమార్‌కు సబ్బండ వర్గాలు అండగా నిలుస్తూ ఆశీర్వాదాలు అందిస్తున్నాయి. మద్దతు తెలుపుతూ పలు సంఘాలు ఏకగ్రీవ తీర్మానాలు చేయగా, ఈ సారి గెలుపుఖాయమనే ధీమా వ్యక్తమవుతున్నది. చొప్పదండి నియోజకవర్గ అభ్యర్థి, సిట్టింగ్ ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ తనదైన శైలిలో ప్రచారం చేస్తున్నారు. ఇప్పటికే ఆయన సైతం అన్ని గ్రామాలను కలియ తిరిగారు నిత్యం ప్రజల్లో ఉంటూ వారితో మమేకమవు తూనే ప్రచారాన్ని కొనసాగిస్తున్నారు. ఈ నియోజకవర్గంలో సమకూరిన సాగునీరు, తద్వారా పెరిగిన సాగు, వాటి ద్వారా రైతులు పొందుతున్న లబ్ధివంటి అంశాలను వివరిస్తూ ముందుకుసాగుతున్నారు. జరిగిన అభివృద్ధిని కండ్లారా చూస్తున్న ప్రజలు, సుంకె రవిశంకర్‌ను గెలిపించేందుకు రెడీ అయిపోయారు.జగిత్యాల ఎమ్మెల్యే, అభ్యర్థి డాక్టర్ మాకునూరు సంజయ్‌కుమార్, ఇప్పటికే అన్ని గ్రామాల్లో కలియ తిరిగారు. గ్రామాల వారీగా కుల సంఘాలతో సమావేశాలు పెడుతూ, చేసిన అభివృద్ధి పనులను వివరిస్తూనే, మరోవైపు రాబోయే ఐదేండ్లలో తాను చేసే అభివృద్ధి గురించి చెబుతున్నారు. జగిత్యాల మాస్టర్ ఎ లాన్ విషయంలో రైతుల భూములు పోకుండా చూసే విషయంలో మంత్రి కేటీఆర్ ద్వారా హామీ తీసుకోవడంలో ఆయన సక్సెస్ సాధించారు. దీంతోపాటు పెద్ద మొత్తంలో డబుల్ బెడ్రూం ఇండ్లు ప్రారంభించడంతోపాటు సంజయ్ స్వయంగా వైద్య వృత్తి ద్వారా అందిస్తున్న సేవలు బాగా కలిసి వస్తున్నాయి. ఇటీవల జగిత్యాలలో కేటీఆర్ ముఖ్య అతిథిగా పాల్గొన్న సభకు జనం తండోప తండాలుగా తరలివచ్చారు. ఇక్కడ మంత్రి కేటీఆర్ ప్రతి అంశాన్ని విడమరిచి చెప్పారు. సంజయ్‌కుమార్‌ను గెలిపిస్తే భవిష్యతో ఎలా ఉంటుందన్న విషయాన్ని విప్పి చెప్పిన తీరు ప్రజలను ఎంతగానో ఆకట్టుకున్నది. భారీ మెజార్టీతో గెలిపించేందుకు ప్రజలు రెడీ అవుతున్నారు. మంథని నియోజకవర్గ అభ్యర్థి, ప్రస్తుత పెద్దపల్లి జడ్పీ ఛైర్మన్‌పుట్ట మధు విస్తృతంగా పర్యటిస్తున్నారు. గతంలో ఎప్పుడూ లేని విధంగా ఆయన పాదయాత్ర నిర్వహించారు. పాదయాత్రకు అడుగడుగునా అనుహ్య స్పందన వచ్చింది. గత ఎన్నికల్లో ఓటమి పాలైనా, ఇప్పుడు జడ్పీ ఛైర్మన్‌గా నియోజకవర్గ అభివృద్ధి కోసమే పాటుపడుతున్నట్లు చెప్పారు. పెద్దపల్లి ఎమ్మెల్యే, ప్రస్తుత అభ్యర్థి మనోహర్‌రెడ్డి తన దైన శైలిలో ప్రచారం కొనసాగిస్తున్నారు. ఇప్పటికే గ్రామగ్రామాన తిరిగిన ఆయన, అభివృద్ధి పనులకు ప్రారంభోత్సవాలు చేస్తూ ప్రచారం చేస్తున్నారు. తాజాగా మంత్రి కేటీఆర్ ముఖ్య అతిథిగా హాజరైన పెద్దపల్లి సభ గ్రాండ్‌సక్సెస్ అయింది. జనం భారీగా తరలి రావడంతోపాటు సభలో మంచి స్పందన కనిపించింది. తిరిగి మిగిలిన ప్రాంతాల్లోనూ బహిరంగ సభలు పెట్టేందుకు ఆయన ఎ÷–లాన్ చేస్తున్నారు. అంతేకాదు, ఇటీవల మంత్రి కేటీఆర్ నియోజకవర్గంపై వరాలు జల్లుకురిపించడంతో ప్రజల్లో మంచి స్పందన రాగా, బీఆర్ఎస్‌ను గెలిపించేందుకు ప్రజలు అడుగులు వేస్తున్నారు. మానకొండూర్ నియోజకవర్గ అభ్యర్థి, సిట్టింగ్ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ ప్రచారంలో ముందున్నారు. పొద్దుపొడువక ముందే గ్రామాల్లో ఉండి సంక్షేమ పథకాల ఫలాలను నేరుగా ప్రజలకు అందిస్తున్న ఆయన, ఇప్పుడే కూడా అదే పంథాలో ముందుకు సాగుతున్నారు.

# రాష్ట్రంలో డబుల్ ఇంజిన్ సర్కార్

## బీఆర్ఎస్ సర్కార్‌పై అమిత్ షా ధ్వజం

ఆదిలాబాద్,అక్టోబర్10 : తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల షెడ్యూల్ విడుదలవ్వడమే ఆలస్యం భారతీయ జనతా పార్టీ స్పీడును పెంచింది. ఎలాగైనా ఎన్నికల్లో గెలవాలని పరితపిస్తున్న కాషాయదళం..వరుస బహిరంగసభలతో దూసుకెళ్తోంది. డబుల్ ఇంజన్ సర్కారు నినాదంతో ప్రజలను ఆకట్టుకునేందుకు పక్కా వ్యూహంతో ముందుకెళ్తోంది. ఎన్నికల షెడ్యూల్ విడుదలైన తర్వాత మొదటిసారి రాష్ట్రానికి వచ్చిన కేంద్ర హెూంమంత్రి అమిత్ షా కాషాయదళంలో ఫుల్ జోష్ నింపారు. ఆదిలాబాద్‌లో బీజేపీ నిర్వహించిన జనగర్జన సభలో పాల్గొన్న అమిత్ షా అధికారపార్టీ బీఆర్ఎస్‌పై నిప్పులు చెరిగారు. డిసెంబర్ 3న తెలంగాణలో బీజేపీ సర్కార్ ఏర్పడుతుందని అమిత్ షా ధీమా వ్యక్తం చేశారు. ఈ రాష్ట్రానికి డబుల్ ఇంజిన్ సర్కార్ అవసరమని ఆయన అభిప్రాయపడ్డారు. బీజేపీ సర్కార్ వస్తే విమోచన దినోత్సవం ప్రతీ జిల్లాలో నిర్వహిస్తామని చెప్పారు. తెలంగాణకు డబుల్ ఇంజిన్ సర్కార్ అవసరమని.. డబుల్ ఇంజిన్ సర్కార్ ఉంటే అక్కడా, ఇక్కడా మోదీయే ఉంటారంటూ వివరించారు. పదేళ్లుగా గిరిజన వర్శిటీ తెలంగాణాలో ఏర్పాటు చెయ్యాలని మోదీ ప్రయత్నిస్తున్నా.. రాష్ట్ర ప్రభుత్వం స్థలమే ఇవ్వలేదని అమిత్ షా ఆరోపించారు. తెలంగాణలో ఇప్పటికీ రజాకర్ల పోకడలు పోలేదని విమర్శించారు అమిత్‌షా. ఈనాటి రజాకార్ల నుంచి తెలంగాణను కాపాడేది బీజేపీ మాత్రమే అంటూ నినదించారు. కేటీఆర్‌ని సీఎం చెయ్యడమే కేసీఆర్ లక్ష్యమన్నారు అమిత్‌షా. 2014 నుంచి సీఎం అదే పనిలో ఉన్నారని విమర్శించారు. తెలంగాణలోనూ డబుల్ ఇంజిన్ సర్కార్ కావాలన్నారు షా. డిసెంబర్ 3న తెలంగాణలో ఎగరబోయేది బీజేపీ జెండానే అంటూ అమిత్ షా ధీమా వ్యక్తంచేశారు. కృష్ణా జలాల పంపిణీ కోసం కేసీఆర్ చేసిన ప్రయత్నం ఏమీ లేదంటూ అమిత్‌షా ఫైర్ అయ్యారు. తెలంగాణకు న్యాయం చేసేలా ట్రైబ్యునల్ ఏర్పాటు చేసింది మోదీ మాత్రమేనన్నారు. తెలంగాణలో అధికారంలో ఉన్న పార్టీని నడిపిస్తోంది కేసీఆర్ కాదు.. మజ్లిస్ పార్టీ పెద్దలంటూ అమిత్ షా విమర్శించారు. కారు, స్టీరింగ్ అంటూ తనదైన స్టయిల్లో వ్యంగ్యంగా మాట్లాడారు. తెలంగాణ నెం.1 అంటూ పదేపదే బీఆర్ఆర్ నేతలు చెబుతున్నారని, కానీ, అవినీతిలో, మహిళలపై దాడుల్లో, రైతుల ఆత్మహత్యల్లో తెలంగాణ నెం.1గా నిలిచిందంటూ అమిత్‌షా పేర్కొన్నారు. తెలంగాణలో బీజేపీ అధికారంలోకి వస్తే హైదరాబాద్ తో పాటు ప్రతి జిల్లాలో తెలంగాణ విమోచనా దినోత్సవం అధికారికంగా జరుపుతామని కేంద్రమంత్రి అమిత్ షా ప్రకటించారు. అదేవిధంగా గిరిజనులకు 3 ఎకరాల భూమి, రూ. 10 లక్షల దళిత బంధు హామీలు ఏమయ్యాయని కేసీఆర్ పై విమర్శల వర్షం గుప్పించారు. "ప్రతి పేద మహిళకు మోదీ వంటగ్యాస్ సిలిండర్ ఇచ్చారు. రైతుల ఖాతాల్లో ఏటా రూ.6వేలు జమ చేస్తున్నాం. ఒడిశాలో పుట్టిన నిరుపేద గిరిజన మహిళను మోదీ.. రాష్ట్రపతిని చేశారు. కాంగ్రెస్ పేదల గురించి మాట్లాడుతుంది కానీ.. పేదల కోసం ఏమీ చేయదు. గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం పేదల కోసం చేసిందేమీ లేదు. ఎన్నికలు రాగానే కాంగ్రెస్ వాళ్లు కొత్త బట్టలు వేసుకుని వస్తారు. 9ఏళ్లుగా మోదీ సర్కారుపై ఎలాంటి అవినీతి ఆరోపణలు రాలేదు. కేసీఆర్ గిరిజనుల కోసం ఎన్నో హామీలు ఇచ్చారు.. కానీ అమలు చేయలేదు. ఆదివాసీలకు రెండు పడక గదుల ఇళ్లు ఇస్తామన్నారు.. ఇచ్చారా? దళితులు, గిరిజనుల కోసం మోదీ తొమ్మిదేళ్లుగా ఎన్నో కార్యక్రమాలుచేపట్టారు. కేసీఆర్ మాత్రం పదేళ్లుగా తన కుటుంబం గురించే ఆలోచిస్తున్నారు" అని అమిత్ షా విమర్శించారు. "అయోధ్యలో రామమందిరం కట్టాలా? వద్దా? చెప్పండి? అడ్డంకులను అధిగమించి మోదీ సర్కారు రామమందిరం నిర్మిస్తోంది. ఆర్టికల్ 370 ఎత్తివేసి కశ్మీర్‌కు విముక్తి కల్పించింది. సర్జికల్ స్ట్రయిక్స్ నిర్వహించి శత్రువులను తరిమికొట్టింది. తెలంగాణను దేశంలోనే నెంబర్ వన్ చేశానని కేసీఆర్ చెబుతుంటారు.. రైతుల ఆత్మహత్యల విషయంలో, అవినీతి విషయంలో తెలంగాణను నెంబర్‌వన్ చేశారు. కేసీఆర్ ఎన్నికల గుర్తు కారు.. కానీ, ఆ కారు స్టీరింగ్ మాత్రం ఒవైసీ దగ్గర ఉంటుంది. ఎంఐఎం దగ్గర స్టీరింగ్ ఉన్న భారాస సర్కారు అవసరమా?. మోదీ సర్కారు ఉచితంగా టీకాలు ఇచ్చి తెలంగాణ ప్రజలను కరోనా నుంచి కాపాడింది. కొందరికి మాత్రమే ఇచ్చి దళితబంధు గురించి గొప్పలు చెబుతున్నారు. చంద్రశేఖర్‌రావూజీ.. దళితులకు మూడెకరాల భూమి హామీ ఏమైంది. ఆధునిక రజాకార్‌ల నుంచి తెలంగాణను భాజపా మాత్రమే కాపాడుతుంది" అని అమిత్ షా అన్నారు. అసెంబ్లీ ఎన్నికల తర్వాత తెలంగాణలో వచ్చేది మోదీ రాజ్యమేనని .. ఎవరూ ఆపలేరని భాజపా జాతీయ ప్రధాన కార్యదర్శి బండి సంజయ్ అన్నారు. "నిజాం మెడలు వంచి హైదరాబాద్‌కు స్వాతంత్ర్యం తెచ్చిన ఘనత సర్దార్ వల్లభాయ్ పటేల్‌కు దక్కింది. అమిత్ షా ఆధునిక సర్దార్ వల్లభాయ్ పటేల్. కేసీఆర్ నా గురువు.. ఆయన వద్దే భాష నేర్చుకున్నా. రాష్ట్రం బాగుపడాలంటే పేదల రాజ్యం రావాలి. ధర్మానికి అడ్డా.. ఆదిలాబాద్ గడ్డ" అని బండి సంజయ్ అన్నారు.

prajamantalau daily pages (11-10)_times of varha main (13-2).qxd 10/10/2023 11:16 PM Page 4



## మోత్కులపల్లిలో 'మేరా మిట్టి - మేరా దేశ్' నిర్వహించిన బిజెపి నాయకులు



**హుస్నాబాద్ అక్టోబర్ 10 (ప్రజామంటలు):** సిద్దిపేట జిల్లా అక్కన్నపేట మండలం మోత్కుపల్లి గ్రామంలో బిజెపి అక్కన్నపేట మండల ప్రధాన కార్యదర్శి మోత్కుపల్లి ఉపసర్పంచ్ మడక రవి కుమార్ ఆధ్వర్యంలో మేరా మిట్టి, మేరా దేశ్ కార్యక్రమం నిర్వహించి గ్రామంలో హనుమాన్ దేవాలయం మరియు గ్రామస్తుల దగ్గర నుండి మట్టిని సేకరించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బిజెపి అక్కన్నపేట మండల అధ్యక్షుడు గొల్లపల్లి వీరాచారి, బీజేవైఎం సిద్దిపేట జిల్లా ప్రధాన కార్యదర్శి కర్ణకంటి నరేష్ హాజరయ్యారు. వారితోపాటు బిజెపి మండల కార్యదర్శి గొర్ల శ్రీనివాస్, కిసాన్ మోర్చా మండల ప్రధాన కార్యదర్శి కొలిపాక గట్టయ్య, బిజెపి మండల కార్యవర్గ సభ్యులు పోలోజు రవీందర్, వద్లూరు చంద్రం తదితరులు పాల్గొన్నారు.

## మహిళల భాందవుడు కెసిఆర్ ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్.



**జగిత్యాల అక్టోబర్ 10 (ప్రజా మంటలు):** జగిత్యాల పట్టణ 13వ వార్డుకు చెందిన 20 మంది ఆడబిడ్డలకు డబల్ బెడ్ రూమ్ ఇల్లు మంజూరైన సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ ని బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో కలిసి ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.... మహిళల భాందవుడు కెసిఆర్ అన్నారు. ఆడబిడ్డల సంతోషమే ధ్యేయంగా ప్రభుత్వ కార్యక్రమాలు. మహిళలు కోసం బీడీ, ఒంటరి మహిళ పెన్షన్ లు, షి టీమ్స్, కెసిఆర్ కిట్, ఆరోగ్య లక్ష్మి, ఆరోగ్య మహిళ, డబల్ బెడ్ రూం ఇండ్లు, గృహ లక్ష్మి, ఇలా అనేక కార్యక్రమాలు ముఖ్యమంత్రి ఆడబిడ్డల కోసం చేపట్టడం జరిగింది. ఇండ్లు రాని నిరుపేదలు అధైర్య పడవద్దని ఇంకా 800 ఇండ్ల పంపిణీ ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు సూఫీ, శరత్‌రావు, వంశీబాబు, తదితరులు పాల్గొన్నారు.

## గంభీర్ పూర్ పద్మశాలి వెల్ఫేర్ సొసైటీ నూతన కార్యవర్గం ఎన్నిక




**కోరుట్ల అక్టోబర్ 10 (ప్రజామంటలు):** గంభీర్ పూర్ పద్మశాలి వెల్ఫేర్ సొసైటీ నూతన కార్యవర్గాన్ని మంగళవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు ఎన్నికల అధికారులు అలువాల సత్యనారాయణ, వాసాల రాజగంగారాం ఒక ప్రకటనలో తెలిపారు. అధ్యక్షులుగా పోతు బుచ్చయ్య, ఉపాధ్యక్షులుగా గుంటుక నాదం, ప్రధాన కార్యదర్శిగా గజం శంకర్, కోశాధికారిగా చిలువేరి గంగేశ్వర్, ఇతర కార్యవర్గ సభ్యులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు వారు తెలిపారు. కోరుట్ల పట్టణంలో స్థిర నివాసం ఏర్పరుచుకున్న గంభీర్'పూర్ ప్రాంత పద్మశాలీలు గంభీర్'పూర్ పద్మశాలి వెల్ఫేర్ సొసైటీని ఏర్పాటు చేసుకుని సంఘటితంగా ముందుకు సాగుతున్నారు. నూతన కార్యవర్గాన్ని పలువురు అభినందించారు.

# వృద్ధులను వేధిస్తే చర్యలు తప్పవు

### జిల్లా సంక్షేమ అధికారి ఆడెపు భాస్కర్

**జగిత్యాల అక్టోబర్ 10 (ప్రజామంటలు):** వయోవృద్ధులపై దాడులు చేసినా, వేదింపులకు గురిచేసిన వారిపై వయోవృద్ధుల సంరక్షణ చట్టం ప్రకారం చట్టపరమైన చర్యలు తప్పవని జిల్లా సంక్షేమ అధికారి ఆడెపు భాస్కర్ అన్నారు. మంగళవారం జిల్లా,డివిజన్ మండలాల,జగిత్యాల పట్టణతెలంగాణ ఆల్ సీనియర్ సిటీజన్స్ అస్సోసియేషన్ ప్రతినిధులు జిల్లా సంక్షేమ అధికారిని కలిశారు.జగిత్యా జిల్లా సంక్షేమ అధికారిగా బదిలీ పై వచ్చి భాస్కర్ బాధ్యతలు తీసుకున్న సందర్భంగా సీనియర్ సిటీజన్స్ రాష్ట్ర కార్యదర్శి,జిల్లా అధ్యక్షుడు హరి ఆశోక్ కుమార్ ఆధ్వర్యంలో జిల్లా, డివిజన్, మండల, జగిత్యాల పట్టణ సీనియర్ సిటీజేన్స్ ప్రతినిధులు పుష్ప గుచ్ఛాలతో స్వాగతించి శుభాకాంక్షలు తెలిపి పట్టు శాలువాలతో సత్కరించారు. వయో వృద్ధుల చట్టం అవగాహన, పిలుపు పుస్తకాలను జిల్లా సంక్షేమ అధికారి భాస్కర్ కు జిల్లా అధ్యక్షుడు హరి ఆశోక్ కుమార్ బహుకరించారు. ఈ సందర్భంగా హరి ఆశోక్ కుమార్ సీనియర్ సిటీజన్స్ సమస్యలు సంక్షేమ అధికారి దృష్టికి తెచ్చారు. అధికారి భాస్కర్ వెంటనే స్పందించి మాట్లాడుతూ.... జగిత్యాల జిల్లాలో సీనియర్ సిటీజన్స్ ను వేధింపులకు, నిరాదరణకు గురవుతున్న తల్లిదండ్రుల ఫిర్యాదులను జిల్లా కలెక్టర్ షేక్ యాస్మిన్ భాష , జగిత్యాల, కోరుట్ల, మెట్ పల్లి ఆర్డీవోల దృష్టికి జిల్లా సీనియర్ సిటీజేన్స్ అధ్యక్షుడు హరి ఆశోక్ కుమార్ ఆధ్వర్యంలో సత్వరం తీసుకు వస్తున్న, తగు కౌన్సెలింగ్ చేస్తున్న జిల్లా, డివిజన్ల, మండలాల సీనియర్ సిటీజేన్స్ ప్రతినిధులను జిల్లా సంక్షేమ అధికారి భాస్కర్ ప్రత్యేకంగా అభినందించారు. జిల్లా కలెక్టర్ షేక్ యాస్మిన్ భాష ఆధ్వర్యంలో జిల్లా సంక్షేమ అధికారిగా తాను నిర్వహించే శాఖలకు అంకిత భావ సేవలు అహర్నిశలు అందిస్తానని భాస్కర్ అన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఆల్ సీనియర్ సిటీజన్స్ రాష్ట్ర కార్యదర్శి, జిల్లా అధ్యక్షుడు హరి ఆశోక్ కుమార్, జిల్లా ప్రధాన కార్యదర్శి గౌరిశెట్టి విశ్వనాథం, కోశాధికారి వి. ప్రకాష్, ఆర్గనైజింగ్ కార్యదర్శి పి. అశోక్ రావు, సంయుక్త కార్యదర్శులు రాజ్ గోపాల చారి, యాకూబ్ హుస్సేన్, జగిత్యాల పట్టణ అధ్యక్షుడు పి. సతీష్ రాజు, కార్యదర్శి మానాల కిషన్, మెట్ పల్లి డివిజన్ సీనియర్ సిటీజన్స్ అధ్యక్షుడు ఒజ్జల బుచ్చిరెడ్డి, కోరుట్ల అధ్యక్షుడు పబ్బా శివానందం, ఎఫ్.ఆర్.ఓ. కొండయ్య,ఆఫీసు పర్యవేక్షకుడు చంద్రమోహన్, జిల్లా, డివిజన్, మండల, పట్టణ ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.



## ఉచిత మెగా గుండె వైద్య శిబిరం

### ప్రారంభించిన జువ్వాడి నర్సింగరావు



**మెట్ పల్లి అక్టోబర్ 10 (ప్రజామంటలు):** మెట్ పల్లి సాయి శ్రీనివాస హాస్పిటల్ 24 వ వార్షికోత్సవ సందర్భంగా డాక్టర్ బెజ్జారం శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఉచిత మెగా గుండె వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు కోరుట్ల నియోజకవర్గ ఇన్చార్జి జువ్వాడి నర్సింగరావు వైద్య శిబిరాన్ని ప్రారంభించారు. ఈ వైద్య శిబిరానికి డాక్టర్ ఏ సాయి రవి శంకర్ హాజరై రోగులకు గుండె పరీక్షలు చేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ బెజ్జారపు శ్రీనివాస్, మాజీ జెడ్పిసి ఎలా జలపతి రెడ్డి, ఆఫీజ్ రాంప్రసాద్, జెట్టి లక్ష్మణ్, ఇల్లెందుల రాజు, కొమ్ముల సంతోష్ రెడ్డి, లక్ష్మణ్, ప్రశాంత్, సాగర్, సుజాత, మనిషా, నిత్య, రాజు సాయన్న, ప్రసాద్ తదితరులు నాయకులు పాల్గొన్నారు.

## పలు కుటుంబాలను పరామర్శించిన ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్





**జగిత్యాల రూరల్ అక్టోబర్ 10 (ప్రజామంటలు):** జగిత్యాల రూరల్ మండల లక్ష్మీపూర్ గ్రామానికి చెందిన నక్క కిష్టయ్య ఇటీవల మరణించగా వారి కుటుంబ సభ్యులను పరామర్శించి, ఆత్మ చైర్మన్ ఏలేటి రాజి రెడ్డి గారి సడ్డకుడు మామిడి గంగారెడ్డి చనిపోగా వారి కుటుంబ సభ్యులను పరామర్శించిన జగిత్యాల శాసనసభ్యులు డా సంజయ్ కుమార్. ధర్మారం గ్రామానికి చెందిన యాగండ్ల తిరుపతి తండ్రి దుబ్బయ్య మరణించగా వారి కుటుంబ సభ్యులను పరామర్శించిన ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్. వెంట నాయకులు నక్కల రవీందర్ రెడ్డి, దావ సురేష్, సర్పంచ్ లు చెరుకు జాన్, నారాయణ గౌడ్, నాయకులు సత్తి రెడ్డి, గంగన్న, ధనేశ్వర్ రావు, గిద్దే శంకర్, రాజు, శంకర్, నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## కానిస్టేబుల్‌గా ఎంపికైన రాసమల్ల అభిషేక్‌కు సన్మానం



**మెట్ పల్లి అక్టోబర్ 10 (ప్రజామంటలు):** మెట్ పల్లి లో నాయి బ్రాహ్మణ సంఘం వారి ఆధ్వర్యంలో నాయి బ్రాహ్మణ ఆణిముత్యం ఇటీవల టిఎస్ ఎస్ పి కానిస్టేబుల్ గా ఎంపికైన రాసమల్ల అభిషేక్ ని పట్టణ నాయి బ్రాహ్మణ సంఘ అధ్యక్షులు ఘనంగా సన్మానం చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ.... నాయి బ్రాహ్మణ వర్గానికి చెందిన పేద కుటుంబంలో పుట్టి తండ్రి చనిపోయిన తల్లి బీడీల పై ఆధారపడి ఉన్న పేద కుటుంబం నుండి రాసమల్ల అభిషేక్ పట్టుదలతో టి ఎస్ ఎస్ పి కానిస్టేబుల్ గా ఎన్నిక కావడం మా నాయి బ్రాహ్మణ కుల సంఘం తరపున ఆయనకు కృతజ్ఞతలు తెలుపుతూ సన్మానం చేసినట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో సంఘ అధ్యక్షులు చిట్యాల సత్యనారాయణ, పసునూరి రాజారాం, రాజేష్, నడికుడ నడిపి సాయిన్న, సతీష్, శంకర్, పడిగెల మహేష్, కే శంకర్, సిహెచ్ చంద్రం, లక్ష్మణ్, గంగాధర్, భూమయ్య, పగడాల శేఖర్, రాజేశ్వర్, శ్రవణ్ కుమార్, నాయి బ్రాహ్మణ కుల బంధువులు సంఘ సభ్యులు పాల్గొన్నారు.

## తొలి ఉద్యమ కెరటం తాటిపర్తి నర్సింహారెడ్డి అస్తమయం

### నివాళులర్పించిన ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి, ఎమ్మెల్యే సంజయ్ కుమార్





**జగిత్యాల ఆక్టోబర్ 10 (ప్రజామంటలు):** తొలి తెలంగాణ ఉద్యమకారుడు తాటిపర్తి నర్సింహారెడ్డి (78) అనారోగ్యంతో మంగళవారం తుదిశ్వాస విడిచారు. జగిత్యాల జిల్లా పెగడపల్లి మండలం బతికేపల్లి గ్రామానికి చెందిన తాటిపర్తి నర్సింహారెడ్డి తెలంగాణ తొలి దశ ఉద్యమంలో పోరాడి రాష్ట్ర సాధన కోసం తన శరీరంలో బుల్లెట్ దిగినా వెనుకడుగు వేయకుండా ఉద్యమించి స్ఫూర్తిగా నిలిచారు. అలాగే మలి దశ తెలంగాణ ఉద్యమంలో నర్సింహారెడ్డి తనవంతు పాత్ర పోషించి రాష్ట్ర సాధనకు కృషి చేశారు. గత కొంత కాలంగా అనారోగ్యంతో బాధపడుతూ మంగళవారం మృతి చెందడంతో బతికేపల్లి, జగిత్యాలలో విషాదఛాయలు అలుముకున్నాయి. పార్థివ దేహాన్ని జగిత్యాలలోని నర్సింహారెడ్డి ఇంట్లో ఉంచారు. మృతుడు నర్సింహారెడ్డి కరీంనగర్ పట్టభద్రుల ఎమ్మెల్సీ తాటిపర్తి జీవన్ రెడ్డికి చిన్నాన్న కావడంతో బతికేపల్లి, జగిత్యాల, తదితర గ్రామాలనుండి బంధువులు, ప్రజాప్రతి నిధులు, రాజకీయ ప్రముఖులు వచ్చి నివాళులర్పించారు. మృతుడికి భార్య సరళాదేవి, ఇద్దరు కుమారులు రాం మోహన్ రెడ్డి, శరత్ చంద్రారెడ్డి, కూతురు దీపికలు ఉన్నారు. జగిత్యాలలో అశ్రునయనాల మధ్య అంత్యక్రియలు నిర్వహించారు. జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ కుమార్, ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి, మాజీ మున్సిపల్ ఛైర్మెన్లు గిరి నాగభూషణం, టీ. విజయలక్ష్మి, బతికేపల్లి సర్పంచ్ టీ. శోభారాణి, నాయకులు కరుణాకర్ రెడ్డి, బండ శంకర్, దేవేందర్ రెడ్డి, పులి రాము, మాధవరెడ్డి, ప్రభాకర్ రెడ్డి, విక్రమ్ రెడ్డి, మల్లారెడ్డి, లక్ష్మా రెడ్డి, జనార్దన్ రెడ్డి, దావ సురేష్, సమిండ్ల శ్రీనివాస్, తదితరులు నివాళులర్పించారు.

# వైభవంగా భాద్రపద ఏకాదశి వేడుకలు

### రామ కిష్టయ్య సంగన భట్ల



**ధర్మపురి అక్టోబర్ 10 (ప్రజామంటలు):** సనాతన సాంప్రదాయాల వారసత్వ నేపథ్యం కలిగిన ప్రాచీన పుణ్య క్షేత్రమైన ధర్మపురిలో నిర్వహిస్తున్న పితృపక్షాల నేపథ్యంలో, కృష్ణపక్ష ఏకాదశి యుక్త మంగళవారం సందర్భంగా అత్యధిక సంఖ్యాకులైన భక్తులు, యాత్రికులు గోదావరి స్నానాలకై తండోప తండాలుగా తరలి వచ్చారు. ఇటీవలి కాలంలో భక్తుల రద్దీ పెరుగుతున్న క్రమంలో, భాద్రపద మాసాంతపు దినాలు ప్రధానంగా ఏకాదశి పర్వదినం నాడు పిల్లా పాపలతో, గోదావరి నదిలో సూర్యోదయానికి ముందునుండే మంగళ స్నానాలు ఆచరించి, మహా సంకల్పాది పూజలొనరించి, గోదావరి మాతను అర్చించారు. జీవనదియైన గోదావరి తమను ఎల్లవేళలా కరుణించి, కాపాడాలని భక్తి ప్రపత్తులతో అర్థించారు. పర్వకాలంలో మహిళలు పెద్దసంఖ్యలో ముత్తయిదువులకు వాయినాలను సమర్పించుకున్నారు. మహా సంకల్పాలు, దాన ధర్మాది సత్కర్మలను ఆచరించారు. అధిక సంఖ్యలో భక్తులు సనాతన ఆచారంలో భాగంగా గోదావరి తీరంలో మొక్కులు తీర్చుకున్నారు. నదివద్దే వంటలు చేసుకుని మాతకు నైవేద్యాలు సమర్పించి భుజించారు. గోదావరి పౌరోహితుల ఆధ్వర్యంలో తమ గోత్రనామాదులతో ప్రత్యేక పూజలు, మహా సంకల్పాదులను వేదోక్త సాంప్రదాయాచరణ ప్రకారం ఆచరించారు. పిత్రు దేవతలకు పిండప్రదానాది సత్కర్మలను ఆచరించారు. అనంతరం దైవ దర్శనాల కొరకు ప్రధానాలయాలకు వెళ్ళి దైవ దర్శనాలు చేసుకుని ప్రత్యేక గోత్రనామయుక్త పూజలను గావించుకున్నారు. అంబర చుంబిత భక్తి భావంతో భాగస్వాములై, గోదావరి స్నానాదులతో పునీతులు కావడానికి క్షేత్రానికి రాష్ట్రేతర ప్రాంతాలనుండి సైతం శ్రమకోర్చి అరుదెంచిన భక్తులు వివిధ ఆలయాలలో దర్శనాలను చేసుకుని మొక్కులు చెల్లించు కున్నారు. దేవస్థానంలోని ప్రధానాలయాలలో ప్రత్యేక పూజలు, అభిషే కాలు, అర్చనలు గావించారు. దేవస్థానం ఈఓ శ్రీనివాస్, సూపరిం టెండెంట్ కిరణ్, వేదపండితులు బొజ్జా రమేశ శర్మ, ముత్యాల శర్మ, అర్చక పురోహితులు బొజ్జా సంతోషశర్మ, సంపత్ కుమార శర్మ, రాజగోపాల శర్మ, పాలెపు ప్రవీణ్ శర్మ, అర్చకులు తదితరుల ఆధ్వర్యంలో ప్రత్యేక సాంప్రదాయక కార్యక్రమాలను నిర్వహించారు.

### గోదావరి స్నానాలు.... ఆలయాల దర్శనాలు:

శివకేశవుల నిలయమైన ధర్మపురి క్షేత్రంలో భాద్రపద మాస పిత్ర పక్షాలు ముగియ వస్తున్న క్రమంలో ఏకాదశి యుక్త మంగళవారం అశేష భక్తులు పవిత్ర గోదావరి నదిలో మంగళ స్నానాలు ఆచరించారు. భాద్రపద మాస ఏకాదశి వేడుకలలో భాగంగా సనాతన సాంప్రదాయాచరణ ప్రకారం మాసోత్సవ స్నానాలు, పిత్ర కర్మలకై సుదూర ప్రాంతాలనుండి, ఉదయాత్పూర్వంనుండే ఏతెంచిన అధిక సంఖ్యాకులైన భక్తులు పవిత్ర గోదావరినదిలో మంగళ స్నానాలు ఆచరించి, వివిధ దేవాలయాలలో దైవ దర్శనాలు చేసుకున్నారు. అలాగే క్షేత్రంలోని శ్రీయోగానంద, ఉగ్ర నారసింహ, శ్రీవేంకటేశ్వర, ఆంజనేయ, శ్రీరామలింగే శ్వర ఆలయాలలో, సాంప్రదాయ వేదోక్తరీతిలో కన్నుల పండువగా, భక్తి ప్రపత్తులతో ప్రత్యేక పూజలు, అర్చనలు గావించారు. శాశ్వతనిధి ప్రత్యేక పూజాదులు నిర్వహించారు.

## బదిలీపై వెళ్లిన ప్రధానోపాధ్యాయునికి సన్మానం

**ధర్మపురి అక్టోబర్ 10 (ప్రజామంటలు):** జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయునిగా పనిచేసి పాఠశాలను స్వంత ఇంటిలా భావించి సెలవు రోజుల్లో కూడా పాఠశాలలో అందుబాటులో ఉంటూ పాఠశాలను అన్ని రంగాల్లో ముందుండి నడిపించి మన ఊరు మన బడి పనుల అమలులో అనేక వ్యయ ప్రయాసల కోర్చి గత సంవత్సరం జిల్లా ఉత్తమ ప్రధానోపాధ్యాయునిగా ఎంపిక కాబడి ఇటీవల బదిలీపై వెళ్లిన చెరుకు రాజన్న కు టి.ఆర్.టి.ఎఫ్ నాయకులు, సముదాయ ఉపాధ్యాయ బృందం ఆధ్వర్యంలో శాలువతో ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర టీచర్స్ ఫెడరేషన్ టి.ఆర్.టి.ఎఫ్. యూనియన్ రాష్ట్ర బాధ్యులు గజభీంకార్ గోవర్ధన్, మండల అధ్యక్షుడు దాసరి భీమయ్య, ప్రధాన కార్యదర్శి బండారి సతీష్, సభ్యులు సాధు శ్రీకాంత్, మెరుగు రమేష్, టి. గంగాధర్, ఉపాధ్యాయులు శీలం నర్సయ్య, రాచకొండ రాజేశం, మ్యాన పవన్, ఆసం శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



## న్యూ విజన్ పాస్టర్స్ నూతన కార్యవర్గం ఎన్నిక



**జమ్మికుంట అక్టోబర్ 10 (ప్రజామంటలు):** న్యూ విజన్ పాస్టర్స్ అసోసియేషన్ నూతన కార్యవర్గన్ని జమ్మికుంట మున్సిపల్ పరిధి పిట్టలవాడ లోని జెరూషాలెం ఫైర్ చర్చ్ దగ్గర మంగళవారం ఎన్నుకున్నారు. అద్యక్షులుగా పాస్టర్ వరికిల్ల ప్రసాద్, ఉపాధ్యక్షులు గా పాస్టర్. ఎం. జ్యోతి బాబు, కార్యదర్శిగా పాస్టర్ డి. జాన్ ప్రసాద్, ఉప కార్యదర్శిగా పాస్టర్. కే. సిమోన్ బాబు. ట్రేసరర్ గా పాస్టర్. పి. పీటర్, జాయింట్ ట్రేసరర్ గా బ్రదర్ ఎన్ మార్క్ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. నూతనంగా ఎన్నికయినా సభ్యులు సహకరించిన ప్రజలకి కృతజ్ఞతలు తెలిపారు.

prajamantalau daily pages (11-10)_times of varha main (13-2).qxd 10/10/2023 11:16 PM Page 5



## హుస్నాబాద్ నుండి

# ఎన్నికల శంఖారావం పూరించనున్న కేసీఆర్

**అక్టోబర్ 15న లక్ష మందితో ప్రజా ఆశీర్వాద సభ**

**రాష్ట్ర వైద్య ఆరోగ్య, ఆర్థిక శాఖ మంత్రి తన్నీరు హరీష్ రావు**





**హుస్నాబాద్ 10 అక్టోబర్ (ప్రజామంటలు):** హుస్నాబాద్ గడ్డ సీఎం కేసీఆర్ ఎన్నికల సమర శంఖారావం పూరించడానికి మరొకసారి వేదిక కాబోతుంది, 2018లో సీఎం కేసీఆర్ ఎన్నికల ప్రచారాన్ని తన లక్ష్మీ నియోజకవర్గంగా చెప్పుకునే హుస్నాబాద్ నియోజకవర్గం నుండి ఎన్నికల సన్నాహక సభ నిర్వహించి ప్రారంభించారు. ఈసారి అక్టోబర్ 15వ తేదీ ఆదివారం రోజున మధ్యాహ్నం 3:00 గంటలకు హుస్నాబాద్ విద్యుత్ సబ్ స్టేషన్ పక్కన లక్ష మందితో నిర్వహించే ప్రజా ఆశీర్వాద సభ తో హుస్నాబాద్ గడ్డ నుండి ఎన్నికల ప్రచారాన్ని సీఎం కేసిఆర్ ప్రారంభించనున్నారు. ఈరోజు మంత్రి హరీష్ రావు, ప్రణాళికా సంఘం వైస్ చైర్మన్ బి.వినోద్ కుమార్, హుస్నాబాద్ ఎమ్మెల్యే వొడితల సతీష్ కుమార్ లతో కలిసి స్థల పరిశీలన చేసి అనం తరం కార్యకర్తల సమావేశంలో ప్రణాళికా సంఘం వైస్ చైర్మన్ బి. వినోద్ కుమార్ మాట్లాడు తూ.... బీఆర్ఎస్ కార్యకర్తలందరూ సైనికులవలే పనిచేసి ప్రజాఆశీర్వాద సభను విజయవంతం చేయాలని కోరారు. మంత్రి హరీష్ రావు మాట్లాడు తూ.... సీఎం కేసీఆర్ నాయకత్వంలోని బీఆర్ఎస్ ప్రభుత్వం సుస్థిరమైన ప్రభుత్వమని దేశంలో ఏ రాష్ట్రంలో లేనటువంటి అనేక సంక్షేమ పథకాలను అమలుచేసి అన్ని వర్గాల ప్రజల అభ్యున్నతికి కృషి చేస్తున్నామని అనేక సంక్షేమ పథకాలతో నేడు దేశానికే రోల్ మోడల్ గా తెలంగాణ రాష్ట్రాన్ని తీర్చిదిద్దుకున్నామని, దక్షిణ భారతదేశ ధాన్యాగారంగా తెలంగాణ రాష్ట్రం అవతరించిందని ఈరోజు దేశంలోనే వరి ఉత్పత్తిలో నెంబర్ వన్ స్థానంలో ఉందని, కాళేశ్వరం నీటితో తెలంగాణ సస్యశ్యామలమైందని అన్నారు ఇదే స్ఫూర్తితో హ్యాట్రిక్ విజయాన్ని సాధిస్తామని ప్రజలందరి ఆశీర్వాదం సీఎం కేసీఆర్ గారి పైన, బీఆర్ఎస్ ప్రభుత్వం పైన ఉందని అన్నారు. ప్రతిపక్ష పార్టీలది కల్లబొల్లి కబుర్లు తప్ప వారు ప్రజలకు చేసింది ఏమీలేదని ప్రజలందరూ అన్ని గమనించాలని కాంగ్రెస్ అంటే మాటలు, మూటలు, మూతాల పార్టీ అని దుయ్యబట్టారు. హుస్నాబాద్ నియోజకవర్గం ఒకప్పుడు కరువు పీడిత ప్రాంతం కల్లోలిత ప్రాంతమని నేడు అభివృద్ధికి చిరునామాగా మారిందని ఎమ్మెల్యే సతీష్ కుమార్ వేల కోట్లతో హుస్నాబాద్ నియోజకవర్గాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేశారని, హుస్నాబాద్ నియోజకవర్గ చిరకాల వాంఛ గౌరవెల్లి ప్రాజెక్టును పూర్తి చేశారని ప్రజలందరూ మరొకసారి సతీషన్న ను భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. అక్టోబర్ 15వ తేదీన సీఎం కేసీఆర్ ఎమ్మెల్యే అభ్యర్థులకు బి ఫాం లు అందించి బీఆర్ఎస్ ఎన్నికల మేనిఫెస్టో విడుదల చేసి మొట్టమొదటి ఎన్నికల సభ హుస్నాబాద్ ప్రజా ఆశీర్వాద సభలో పాల్గొంటారని హుస్నాబాద్ ప్రజా ఆశీర్వాద సభ నుండి సీఎం కేసీఆర్ ప్రజలకు తీపి కబురు చెబుతారని హరీష్ రావు అన్నారు. హుస్నాబాద్ ఎమ్మెల్యే సతీష్ కుమార్ మాట్లాడుతూ హుస్నాబాద్ నియోజకవర్గం నుండి మరొకసారి సీఎం కేసీఆర్ ఎన్నికల ప్రచారాన్ని ప్రారంభించడం సంతోషంగా ఉందని లక్ష మందితో అక్టోబర్ 15న ప్రజా ఆశీర్వాద సభ నిర్వహిస్తున్నామని, హుస్నాబాద్ నియోజకవర్గం లోని ప్రతి బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు సైనికులవలె పనిచేసి సభను విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో హుస్నాబాద్ నియోజకవర్గ అన్ని మండలాల ముఖ్య నాయకులు, కార్యకర్తలు, హుస్నాబాద్ మున్సిపల్ నాయకులు హాజరయ్యారు.

## ద్విచక్ర వాహనాలు ఢీ, వ్యక్తి మృతి



**తరిగొప్పుల అక్టోబర్ 10 (ప్రజామంటలు):** మండల పరిధిలోని బొంతగట్టు నాగారం సమీపంలో సోమవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో మండలంలోని బొత్తలపర్రే శివారు చింతల తండా గ్రామానికి చెందిన భూక్యా సీతారాం (45) తీవ్రంగా గాయపడగా చికిత్స నిమిత్తం ఎంజీఎం తరలించగా చికిత్స పొందుతూ మంగళవారం ఉదయం మృతి చెందారు. భూక్య సీతారాం వ్యక్తిగత పనుల నిమిత్తం తన ద్విచక్ర వాహనంపై మండల కేంద్రానికి వస్తున్నాడు. అదే విధంగా బొత్తలపర్రే గ్రామానికి చెందిన ముండావర్ వీరన్న తన ద్విచక్ర వాహనంపై మండల కేంద్రం నుండి తన స్వగ్రామానికి వెళు న్న క్రమంలో బొంతగట్టు నాగారం శివారు వద్ద ముండా వీరన్న మితిమీరిన వేగంతో తన ద్విచక్ర వాహనం రాంగ్ రూట్లో వెళ్లి ఎదురుగా వస్తున్న భూక్య సీతారాం ద్విచక్ర వాహనాన్ని ఢీకొట్టాడు. దీంతో సీతారాం కు తీవ్ర గాయాలు కాగా కుటుంబ సభ్యులు వరంగల్ ఎంజీఎం కు తరలించడం జరిగింది. చికిత్స జరుగుతున్న క్రమంలో మంగళవారం ఉదయం సీతారాం మృతి చెందాడు. మృతుడి భార్య స్వరూప ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టి రాంగ్ రూట్లో మితిమీరిన వేగంతో ద్విచక్ర వాహనం నడిపి ఓ వ్యక్తికి మృతికి కారణమైన ముండావర్ వీరన్న పై కేసు నమోదు చేయడం జరిగిందని ఎస్ఐ డి. నరేష్ యాదవ్ తెలిపారు.

## మానసిక ఆనందంతోనే సంపూర్ణ ఆరోగ్యం

**గాంధీలో వరల్డ్ మెంటల్ హెల్త్ డే**



**సికింద్రాబాద్ అక్టోబర్ 10 (ప్రజామంటలు):** మానసికంగా ఆనందంగా ఉంటే అనారోగ్యం దరిచేరదని, ప్రపంచంలో గత ఏడాది 8 లక్షల మంది వివిద మానసిక కారణాలతో డిప్రెషన్ కు గురై సూసైడ్ చేసుకున్నారని, మానసిక సమస్యలుంటే డాక్టర్లను కలిసి, తగిన ట్రీట్మెంట్ పొందాలని గాంధీ ఆసుపత్రి సూపరింటెండెంట్ ఎం.రాజారావు అన్నారు. వరల్డ్ మెంటల్ హెల్త్ డే సందర్బంగా గాంధీ ఆసుపత్రి మెయిన్ బిల్డింగ్ వద్ద మంగళవారం సైకియాట్రి డిపార్ట్ మెంట్ ఆధ్వర్యంలో మెడికల్ స్టూడెంట్స్ ఫ్లాష్ మాబ్, ఓపెన్ మైక్ కార్యక్రమాలను నిర్వహించారు. తమ పాటలు, డ్యాన్సులు, కవితలు, ప్రసంగాలతో మానసిక ఆరోగ్యంపై అవగాహన కల్పించారు. సైకియాట్రి విభాగం హెచ్.ఓ.డీ., ఎర్రగడ్డ మెంటల్ హాస్పిటల్ సూపరింటెండెంట్ ప్రొఫెసర్ ఎం. ఉమా శంకర్ మాట్లాడుతూ.... మానసిక ఆందోళన, నిరాశ, ఒత్తిడితో చాలా మంది డిప్రెషన్ కు గురై వివిద అనారోగ్యాల బారిన పడుతున్నారని అన్నారు. మానసిక సమస్యలు తీవ్రంగా మారకముందే సంబందిత డాక్టర్లను సంప్రదించి, తగిన సలహాలు, వైద్యాన్ని పొందాలని సూచించారు. గాంధీ హెచ్.ఓ.డీ లు డాక్టర్ జార్జ్, డా. శ్రావన్ కుమార్, డా. కృష్ణమోహన్, డా. రవిశేఖర్ రావు, డా. శాంతిశ్రీ, డా. షర్మిల, డా. నరేందర్, సైకియాట్రి విభాగం అసోసియేట్ ప్రొఫెసర్ అజయ్ కుమార్, సురేశ్, కృష్ణ చైతన్య, అనుపమ, పీజీ, ఎంబీబీఎస్ స్టూడెంట్స్ పాల్గొన్నారు. మానసిక ఆరోగ్యం గురించి కవితలు, తమ అభిప్రాయాలు, పాటలను పాడిన ఉత్తమ స్టూడెంట్స్ కు బహుమతులను అందచేశారు.

## హెల్త్ డైరెక్టర్ హామీతో సమ్మె విరమించిన ఆశావర్కర్లు

**సిఐటియు జిల్లా కో కన్వీనర్ రాజలింగం**



**జగిత్యాల అక్టోబర్ 10 (ప్రజామంటలు):** గత 15 రోజులుగా సమ్మెలో ఉన్న ఆశావర్కర్లకు సిఐటియు రాష్ట్ర నాయకులతో చర్చించి హెల్త్ డైరెక్టర్ ఇచ్చిన హామీతో సమ్మె విరమించారని సిఐటియు జగిత్యాల జిల్లా కో కన్వీనర్ ముడుగం రాజలింగం పేర్కొన్నారు. మంగళవారం విడుదల చేసిన ప్రకటనలో జగిత్యాలలోని ఆశావర్కర్లు కూడా సమ్మె విరమించి ఇదేరోజు విధుల్లో చేరారని పేర్కొన్నారు. ఐఏఎస్ ఆధ్వర్యంలో కమిటీని వేసి ఆశాల 18 డిమాండ్లపై పరిశీలించి ప్రభుత్వానికి నివేదిస్తామని హామీకి కట్టుబడి ఉన్నామన్నారు. పెండింగ్ పీఆర్సీ ఏరియర్స్, కరోనా రిస్క్ అలవెన్సు, సమ్మెకాలపు వేతనాలు, ఇతర పెండింగ్ బిల్లులు చెల్లిస్తామని హామీ ఇచ్చారని రాజలింగం తెలిపారు. వీటికితోడు ఎన్నికల నోటిఫికేషన్ వచ్చిన నేపథ్యం సమ్మె విరమణకు తోడయ్యిందని రాజలింగం పేర్కొన్నారు. కే. గంగమ్మ, పద్మ, వనిత, తిరుమల, వేదవాని, గంగజమున, వసంత, సావిత్రి, విజయలక్ష్మి,భాగ్యలక్ష్మి, జయలక్ష్మిలు ఉన్నారు.

## కానిస్టేబుల్ కొలువు సాధించిన కల్లుగీత కార్మికుడు



**జమ్మికుంట అక్టోబర్ 10 (ప్రజామంటలు):** కరీంనగర్ జిల్లా ఇల్లందకుంట మండలం టేకుర్తి గ్రామనికి చెందిన ఒక పేద కల్లు గీతాకార్మికుడైన తోడేటి సమ్మయ్యగౌడ్ తిరుపతమ్మ దంపతుల చిన్న కొడుకు తోడేటి రాకేష్ తను ఉన్నత చదువులు చదివినప్పటికి సర్కారు కొలువు రాక వృత్తి రీత్యా కల్లుగీత కార్మికునిగా పనిచేస్తూ తల్లిదండ్రులకు ఆర్థికంగా చేదోడువాదోడుగా ఉంటూ మొక్కవోని దైర్యంతో ఆత్మ విశ్వాసంతో మొదటి సారి కానిస్టేబుల్ ఉద్యోగం పొందడం లో వైఫల్యం చెందిన నిరాశ చెందకుండా మళ్ళీ కానిస్టేబుల్ పరీక్ష రాసి మొన్నటి ఫలితాలలో ఎంపికైన తోడేటి రాకేష్ గౌడ్ ను సర్వాయిపాపన్న మోకుదెబ్బ గౌడ సంఘము రాష్ట వ్యవస్థాపక అద్యక్షులు జక్కే వీరస్వామిగౌడ్ శాలువతో సన్మానించి అభినందించారు. ఈ సందర్భంగా జక్కే వీరస్వామి గౌడ్ మాట్లాడుతూ.... విద్య ఉద్యోగ రాజకీయ రంగాలలో బీసీలు చాలా వెనుక బడి ఉన్నారని దానికి కారణం జనాభా దామాషా ప్రకారం రిజర్వేషన్లు కల్పించకనే వెనుక బడి పోతున్నారని అన్నారు. సర్వాయిపాపన్న మోకుదెబ్బ గౌడ సంఘము మండల యూత్ అధ్యక్షునిగా తోడేటి రాకేష్ గౌడ్ జాతికి తన సేవలు అందిస్తూనే కానిస్టేబుల్ ఉద్యోగం సంపాదించి తన కుటుంబానికి ,గ్రామానికి స్పూర్తి దయకం అని, నేటి యువతకు ఆదర్శంగా నిలిచారని వీరస్వామిగౌడ్ కొనియాడారు. ఈ కార్యక్రమంలో రాష్ట సోషల్ మీడియా కన్వీనర్ గణపతి రాజ్ గౌడ్, రాష్ట ఉపాధ్యక్షులు గంది రంజిత్ కుమార్ గౌడ్, ఇల్లందకుంట మండల అద్యక్షులు మోటపోతుల శ్రీనివాస్ గౌడ్, హుజురాబాద్ డివిజన్ యూత్ ప్రధాన కార్యదర్శి తోడేటి ప్రశాంత్ గౌడ్, రాకేష్ తల్లిదండ్రులు, పాల్గొని అభినందనలు తెలిపారు.

## గాంధీ ఆసుపత్రి ఔట్ సోర్సింగ్ నర్సుల సమ్మె విరమణ

**ఎన్నికల కోడ్ ఎఫెక్ట్**

**జీతాలు పెంచే వరకు వివిధ రూపాల్లో నిరసన : ఏఐటీయూసీ నేతలు**



**సికింద్రాబాద్ అక్టోబర్ 10 (ప్రజామంటలు):** గత 17 రోజులుగా తమ న్యాయమైన డిమాండ్ల పరిష్కారం కోసం గాంధీ ఆసుపత్రి ఔట్ సోర్సింగ్, కాంట్రాక్ట్ నర్సులు చేస్తున్న సమ్మెను మంగళవారం విరమించారు. రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల కోడ్ నేపద్యంలో సమ్మెను విరమిస్తున్నట్లు ఏఐటీయూసీ నేతలు ప్రకటించారు. బుధవారం నుంచి విధులకు హాజరవుతామని నర్సులు తెలిపారు. మంగళవారం వైద్య,ఆరోగ్య శాఖ ఉన్నతాధికారులు, ఆసుపత్రి సూపరింటెండెంట్ తో ఏఐటీయూసీ రాష్ట్ర అధ్యక్షులు ఎండీ.యూసుఫ్, ఉప ప్రధాన కార్యదర్శి ఎం.నరసింహా, కార్యదర్శి నారాటి ప్రసాద్ లు చర్చలు జరిపారు. ఎన్నికల కోడ్ అమలులో ఉన్నందున సమ్మె విరమిస్తామని, కాని డ్యూటీలు చేస్తునే వివిద రూపాల్లో తమ జీతాలు పెరిగేవరకు నిరసనలు చేస్తామని పేర్కొన్నారు. కరోనా సమయంలో జీతాలు పెంచి, తర్వాత అకారణంగా జీతాలు తగ్గించడం అన్యాయమని, అలాగే 3 నెలలుగా జీతాలు చెల్లించకపోవడం దారుణమన్నారు. తమ సమస్యలపై అధికారులకు నర్సుల యూనియన్ నేతలు ఇందిరా, సబితా, సుందరమ్మ, నాగమణి లు వినతిపత్రాలు సమర్పించారు.

## ఇందుర్తి మత్స్య పారిశ్రామిక సహకార సంఘం అధ్యక్షుడిగా గట్టు శ్రీనివాస్ ఎన్నిక

**నూతన కమిటీని అభినందించిన జడ్పిటిసి రవీందర్**





**చిగురుమామిడి సెప్టెంబరు 10 (ప్రజామంటలు):** చిగురుమామిడి మండలం ఇందుర్తి మత్స్య పారిశ్రామిక సహకార సంఘం అధ్యక్షుడిగా గాగిరెడ్డిపల్లి గ్రామానికి చెందిన గట్టు శ్రీనివాస్ ఎన్నికయ్యారు. మంగళవారం సహకార సంఘం భవనంలో జరిగిన ఎన్నికల్లో అధ్యక్షులుగా గట్టు శ్రీనివాస్ ఎన్నిక కాగా ఉపాధ్యక్షుడిగా బొల్లి రాజయ్య, కార్యదర్శిగా కూన ముత్తయ్యలు ఎన్నికై నట్లు ఎన్నికల అధికారి కర్ణన్ కుమార్ ప్రకటిం చారు. నూతనంగా ఎన్నికైన సహకార సంఘం కమిటీ సభ్యులను చిగురుమామిడి జడ్పిటిసి గీకురు రవీందర్ శాలువాలు కప్పి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా జెడ్పిటిసి మాట్లాడు తూ.... రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను సద్వినిగం చేసుకుని ఆర్థిక అభివృద్ధి సాధించాలని సూచించారు. ముదిరాజుల అందరూ కలిసికట్టుగా సంఘం అభివృద్ధి కోసం కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్లు కూన వెంకటేశం, కన్నం కనకయ్య, కూన బాలయ్య, కూన సంపత్ కుమార్, గట్టు బాబు, బరిగల లక్ష్మణ్ ముదిరాజ్ కుల సభ్యులు గట్టు వెంకటస్వామి, బొల్లి శ్రీనివాస్, ఎర్రోళ్ల పోశయ్య, బరిగేల కనకయ్య, బరిగెల సమ్మయ్య, ఎర్రోళ్ల మల్లయ్య, గట్టు ప్రశాంత్, దైవాల సమ్మయ్య, పెసరు రాజయ్య, బొల్లి మల్లేశం, అన్నవేని ఆంజనేయులు, బరిగెల రాజయ్య, గట్టు బాలయ్య, గట్టు రంజిత్, నూనె కుమార్, కూన అశోక్, తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ జూనియర్ కాలేజ్ ఏర్పాటు చేయాలని ప్లకార్డ్స్ తో నిరసన

**ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు దడిగ సందీప్ డిమాండ్**




**తరిగొప్పుల అక్టోబర్ 10 (ప్రజామంటలు):** అంబేద్కర్ చౌరస్తాలో ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల ఏర్పాటు చేయాలని డిమాండ్ చేస్తూ ప్లాకార్ట్స్ తో నిరసన చేయడం జరిగింది అనంతరం ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు దడిగ సందీప్ మాట్లాడుతూ తరిగొప్పుల గ్రామాన్ని మండలం చేసి సంవత్సరాలు గడుస్తున్నప్పటికీ ఏ రంగంలో కూడా అభివృద్ధి చెందలేదని మండిపడ్డారు మండలం గా ఏర్పాటు చేయగానే మొదటిగా జూనియర్ కాలేజ్ మంజూరు చేస్తామని ఇచ్చిన హామీని ఇంతవరకు అమలు చేయలేదని విద్యార్థులు ఇక్కడ చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్న పరిస్థితిలో కనిపిస్తుందన్నారు. చాలామంది విద్యార్థులు చదువు కోసం దూర ప్రాంతాలకు వెళ్తున్నారని స్థానికంగా జూనియర్ కాలేజ్ ఉండడం వల్ల విద్యార్థులకు ఇబ్బంది కలగకుండా ఉంటుందని తక్షణమే జూనియర్ కాలేజ్ మంజూరు చేయాలని ఎస్ఎఫ్ఐ గా డిమాండ్ చేశారు. అదేవిధంగా కనీసం ప్రయాణికులకు విద్యార్థులకు అందుబాటులో లేకపోవడం వల్ల ఎటు వెళ్ళాలో తెలియని పరిస్థితి నెలకొందని అతి తొందరగా మండలం లో బస్టాండ్ ని నిర్మించి మూత్రశాలలు అందుబాటులో ఉండేటట్టు చూడాలని, ప్రజా ప్రతినిధులు స్పందించి ప్రభుత్వం దృష్టికి తీసుకుపోవాలని వెంటనే సమస్యలను పరిష్కరించేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని మారుమూల ప్రాంతాల నుంచి వచ్చే విద్యార్థులకు కనీసం బసౌకర్యాలు కూడా లేవని పరీక్షల సమయం ఆసన్నమవుతుందని మూడు నాలుగు కిలోమీటర్ల దూరం కాలినడకతో విద్యార్థులు వస్తున్నారన్నారు ఇవన్నీ జరుగుతున్న ప్రభుత్వం చూసి చూడనట్టు వదిలేయడమంటే ప్రజలను గాలికి వదిలిపెట్టడమే అని మండిపడ్డారు. తక్షణమే సమస్యలను పరిష్కరించకపోతే భవిష్యత్తులో విద్యార్థులను సమీకరించి ఎమ్మార్వో కార్యాలయాన్ని ముట్టడిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు కర్ణగంటి మోహన్, పెద్ది అరవింద్, బత్తుల చందు, రెడ్డబోయిన అనిల్, మహిపాల్, కార్తీక్ తదితరులు పాల్గొన్నారు.

## నేడు జగిత్యాలలో విద్యుత్ అంతరాయం

**జగిత్యాల అక్టోబర్ 10 (ప్రజామంటలు):** ఈ రోజు బుధవారము ఉదయం 09.00 గంటల నుండి సాయంత్రం 13:00 గంటల వరకు డిటి ఆర్-87 ట్రాన్స్ ఫార్మర్ పనుల దృష్యా మరియు 11 కేవీ టి 5 ఫీడర్ లైన్ పనుల దృశ్య మధ్యాహ్నం 12.00 నుండి సాయంత్రం 5.30 వరకు జగిత్యాల పట్టణం లో గల జగిత్యాల జగిత్యాల టౌన్ 1 సెక్షన్ పరధిలో బాలాజీ టాకీస్ ఎదురు సందిలో, పికప్ పాయింట్ టు ఎండి శంకర్ హాస్పిటల్ వరకు తక్షిల స్కూల్ , కృష్ణానగర్ అరవింద్ నగర్, బైపాస్ రోడ్, గోవిందుపల్లి ఏరి వెంకటాద్రి నగర్ ఏరియాలలో సప్లై నిలిపి వేయబడును వినియోగదారులు సహకరించగలరని కె. అశోక్ రెడ్డి ఏఏఈ ఆపరేషన్ టౌన్ 1 జగిత్యాల తెలిపారు.

## ఇంటింటి ప్రచారం చేపట్టిన ఎమ్మెల్యే సంజయ్ సతీమణి రాధిక



**జగిత్యాల అక్టోబర్ 10 (ప్రజామంటలు):** పట్టణ 21 వ వార్డులో ఇంటింటి ప్రచారంలో భాగంగా బిఆర్ఎస్ పార్టీ అభివృద్ధి సంక్షేమ పథకాలను ప్రజలకు వివరిస్తూ ఇంటింటి ప్రచారం చేసిన జగిత్యాల శాసనసభ్యులు డాక్టర్ సంజయ్ కుమార్ సతీమణి రాధిక. ఆమె వెంట స్థానిక కౌన్సిలర్ అల్లే గంగ సాగర్, మహిళ కౌన్సిలర్ లు, బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు, యువకులు, తదితరులు, పాల్గొన్నారు.



తరిగొప్పుల మండల కేంద్రంలోని బస్టాండ్ ఆవరణ మరియు గాంధీ విగ్రహం దగ్గర హైమస్ట్ లైట్లు కొద్ది రోజుల నుండి వెలగడం లేదు. చీకట్లో ఇబ్బందులకు గురవుతున్న ప్రజలు

prajamantalau daily pages (11-10)_times of varha main (13-2).qxd 10/10/2023 11:16 PM Page 6



# దసరాకు టీఎస్ఆర్టీసీ బహుమతులు

## ప్రయాణికులకు నగదు బహుమతులు అందజేసే అవకాశం

హైదరాబాద్,అక్టోబర్: దసరా పండుగకు తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ(టీఎస్ఆర్టీసీ) బస్సుల్లో మీరు ప్రయాణిస్తున్నారా!? కుటుంబ సభ్యులు, బంధుమిత్రులతో కలిసి సొంతూళ్లకు వెళ్తున్నారా!? అయితే మీరు రూ.11 లక్షల నగదు బహుమతులు గెలుపొందే అద్భుత అవకాశాన్ని కల్పిస్తోంది ప్రభుత్వ రంగ సంస్థ టీఎస్ఆర్టీసీ. అందుకు మీరు చేయాల్సిందల్లా ఒక్కటే.. ప్రయాణం పూర్తయ్యాక టికెట్ వెనుకాల మీ పూర్తి పేరు, ఫోన్ నంబర్ ని రాసి బస్టాండ్లలో ఏర్పాటు చేసిన డ్రాప్ బాక్స్ ల్లో వాటిని వేయడమే. రాఖీ పౌర్ణమి మాదిరిగానే దసరాకు లక్కీ డ్రా నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేసి.. వారిని ఘనంగా సత్కరించాలని టీఎస్ఆర్టీసీ నిర్ణయించింది. ఈ లక్కీ డ్రాలో గెలుపొందిన ప్రయాణికులకు రూ.11 లక్షల నగదు బహుమతులు అందించనుంది. ప్రతి రీజియన్ కు ఐదుగురు పురుషులు, ఐదుగురు మహిళలు.. మొత్తం 110 మందికి ఒక్కొక్కరికి రూ.9900 చొప్పున బహుమతులను ఇవ్వనుంది.ఈ నెల 21 నుంచి 23 తేది వరకు, మళ్లీ 28 నుంచి 30 తేదిల్లో టీఎస్ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణించే వారందరూ ఈ లక్కీ డ్రాలో పాల్గొనవచ్చు. ఆయా తేదిల్లో ప్రయాణం పూర్తయ్యాక టికెట్ వెనకాల పేరు, వారి ఫోన్ నంబర్ ను రాసి.. వాటిని బస్టాండ్లలో ఏర్పాటు చేసిన డ్రాప్ బాక్స్ లలో వేయాలి. బస్టాండ్లు, ప్రయాణికుల రద్దీ ప్రాంతాల్లో పురుష, మహిళలకు వేర్వేరుగా డ్రాప్ బాక్స్ లను సంస్థ ఏర్పాటు చేయనుంది. లక్కీ డ్రా అనంతరం డ్రాప్ బాక్స్ లను సంబంధిత ఆర్ఎం కార్యాలయాలకు చేర్చి.. ప్రతి రీజియన్ పరిధిలో లక్కీ డ్రా నిర్వహించి 10 మంది చొప్పున విజేతలను అధికారులు ఎంపికచేస్తారు. మొత్తం 11 రీజియన్ లలో కలిపి 110 విజేతలను ఎంపిక చేస్తారు.



ముఖ్య అతిథుల చేతుల మీదుగా విజేతలకు నగదు బహుమతులను అందజేస్తారు. సెప్టెంబర్ 31 న రాఖీ పండుగ సందర్భంగా టీఎస్ఆర్టీసీ లక్కీ డ్రా నిర్వహించిన విషయం తెలిసిందే. ఈ లక్కీ డ్రాకు మహిళా ప్రయాణికుల నుంచి అనూహ్య స్పందన వచ్చింది. 33 మంది మహిళా ప్రయాణికులను ఎంపిక చేసి వారికి రూ.5.50 లక్షల నగదు పురస్కారం అందజేసి ఘనంగా సంస్థ సత్కరించింది. రాఖీ పౌర్ణమి స్ఫూర్తితో దసరా, దీపావళి, సంక్రాంతి, తదితర పండుగలకు లక్కీ డ్రా నిర్వహించాలని సంస్థ నిర్ణయించింది. "తెలంగాణలో బతుకమ్మ, దసరా చాలా పెద్ద పండుగలు. ఈ పర్వదినాల్లో పెద్ద సంఖ్యలో రాకపోకలు సాగిస్తుంటారు. వారిలో కొంతమందికి రాఖీ పౌర్ణమి మాదిరిగా లక్కీ డ్రా నిర్వహించి బహుమతులను సంస్థ అందజేయనుంది. ఈ నెల 21 నుంచి 23 తేది వరకు, మళ్లీ 28 నుంచి 30 తేదిల్లో టీఎస్ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణించే ప్రతి ఒక్కరూ ఈ లక్కీ డ్రాలో పాల్గొనవచ్చు. ఆయా తేదిల్లో ముందస్తు రిజర్వేషన్ చేసుకున్న ప్రయాణికులు ఈ లక్కీ డ్రాకు అర్హులే. టికెట్ వెనకాల పేరు, ఫోన్ నంబర్ రాసి డ్రాప్ బాక్స్ లలో వాటిని వేయాలి. ప్రతి బస్టాండ్, ప్రయాణికుల రద్దీ ప్రాంతాల్లో డ్రాప్ బాక్స్ లను సంస్థ ఏర్పాటు చేస్తుంది. రాఖీ పౌర్ణమి లాగే దసరా లక్కీ డ్రాలో పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేస్తారని ప్రభుత్వ రంగ సంస్థ అయిన టీఎస్ఆర్టీసీ ఆశిస్తోంది." అని టీఎస్ఆర్టీసీ మేనేజింగ్ డైరెక్టర్ వీసీ సజ్జనర్, ఐపీఎస్ తెలిపారు. దసరా లక్కీ డ్రాకు సంబంధించిన పూర్తి వివరాలకు టీఎస్ఆర్టీసీ కాల్ సెంటర్ నంబర్లు 040-69440000, 040-23450033ను సంప్రదించాలని ఆయన సూచించారు. బతుకమ్మ, దసరాకు సొంతూళ్లకు వెళ్లే వారికి ఇబ్బందులు కలగకుండా టీఎస్ఆర్టీసీ చర్యలు తీసుకుంటోందని, ప్రయాణికుల సౌకర్యార్థం 5265 ప్రత్యేక బస్సులను ఏర్పాటు చేయాలని నిర్ణయించిందన్నారు. ఈ నెల 13 నుంచి 24వ తేది వరకు ఈ ప్రత్యేక బస్సులు ప్రయాణికులకు అందుబాటులో ఉంటాయని వివరించారు. ప్రయాణికుల రద్దీని బట్టి మరిన్ని ప్రత్యేక బస్సులను నడపాలని అధికారులకు ఆదేశించామని తెలిపారు.

# మీ దగ్గర తుపాకులుంటే వెంటనే ఇచ్చేయండి

## రాజకీయ నేతలకు సీపీ కీలక ఉత్తర్వులు జారీ

హైదరాబాద్,అక్టోబర్10: ఇటీవల ఐదు రాష్ట్రాలకు సంబంధించిన ఎన్నికల షెడ్యూల్ విడుదల చేశారు. సోమవారం కేంద్రం ఎన్నికల కమిషనర్ రాజీవ్ కుమార్ విలేకర్ల సమావేశం ఏర్పాటు చేసి ఎన్నికలకు సంబంధించిన పూర్తి వివరాలను తెలియజేశారు. తెలంగాణలో నవంబర్ 30న ఎన్నికలు జరుగనున్నాయి. ఎన్నికల షెడ్యూ విడుదల కావడంతో రాష్ట్రంలో పోలీసు శాఖ అలర్ట్ అయింది. షెడ్యూల్ రావడంతో ఎన్నికల కోడ్ అమల్లోకి వచ్చింది. దీంతో పోలీసులు తనిఖీలు ముమ్మరం చేశారు. తనిఖీల్లో పోలీసులు సోమవారం భారీగా డబ్బులు, బంగారం సీజ్ చేశారు. ఇక, తాజాగా సీపీ సీవీ ఆనంద్ రాజకీయ నేతలకు కీలక ఉత్తర్వులు జారీ చేశారు. తమ దగ్గరున్న వెపన్స్ వెంటనే డిపాజిట్ చేయాలంటూ ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. ఎన్నికల నేపథ్యంలో ఈ నెల 16 లోపు దగ్గర్లోని పోలీస్ స్టేషన్లలో వెపన్స్ డిపాజిట్ చేయాలని ఆదేశించారు. ఒక వేళ్ల అలా చేయకపోతే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఎన్నికల ఫలితాలు డిసెంబర్ 3న విడుదలై.. అంతా సర్దుకున్నాక.. డిసెంబర్ 10 తర్వాత వచ్చి తమ వెపన్స్ తీసుకోవాలని సీపీ సీవీ ఆనంద్ తెలిపారు. అంతే కాకుండా రాష్ట్రవ్యాప్తంగా మద్యం, డబ్బులు పంపిణీ, రవాణా పై ప్రత్యేక దృష్టి పెట్టామని ఆయన అన్నారు. డ్రగ్స్ పై మరింత ఫోకస్ పెట్టాలని అధికారులకు సూచించారు. రౌడీలు, గుండాలపై ప్రివెంటివ్ యాక్షన్ తీసుకుంటామని గట్టిగా హెచ్చరించారు. 24 గంటల పాటు ప్రతి అసెంబ్లీ నియోజకవర్గంలో మూడు టీమ్స్ పని చేస్తాయన్నారు. ఆన్లైన్ డబ్బులు పంపిణీ, ట్రాన్స్ఫర్ పై ప్రత్యేక నిఘా పెట్టామన్నారు సీవీ ఆనంద్. బ్యాంక్ సహాయం తీసుకొని డిజిటల్ పేమెంట్స్ పై ఫోకస్ చేయబోతున్నామన్నారు. 15 నియోజకవర్గాలలో 15 మంది నోడల్ ఆఫీసర్లను పెట్టామన్నారు.

# అగ్రస్థానంలోకి ముకేష్ అంబానీ

## ఇండియా కుబేరుల్లో మొదటిస్థానంలోకి అంబానీ

న్యూఢిల్లీ,అక్టోబర్10 : రిలియన్స్ ఇండస్ట్రీస్ అధినేత ముకేష్ అంబానీ ఇండియా కుబేరుల్లో మొదటిస్థానంలో నిలిచారు. హురున్ ఇండియా రిచ్ లిస్ట్ 2023 ప్రకారం గౌతమ్ అదానీని వెనక్కి నెట్టి మొదటిస్థానంలో నిలిచారు. గతేడాది మొదటిస్థానంలో అదానీ ఉన్నారు. హిండెన్‌బర్గ్ రీసెర్చ్ ఆరోపణలు వచ్చిన తర్వాత గౌతమ్ అదానీ సంపద హెచ్చుతగ్గులకు ప్రభావితమైంది. దీంతోనే ఈ ఏడాది ఇండియా అత్యధిక ధనవంతుల జాబితాలో ముకేష్ అంబానీ అగ్రస్థానంలో నిలిచినట్లు తెలుస్తోంది.హురున్ ఇండియా మరియు 360 వన్ వెల్త్ సంయుక్త నివేదిక ప్రకారం హురున్ ఇండియా రిచ్‌లిస్ట్ 2023ని విడుదల చేసింది. ఇది భారతదేశంలోని అత్యంత సంపన్న వ్యక్తుల జాబితా 12వ ఎడిషన్‌ని సూచిస్తుంది. ముకేష్ అంబానీ, అతని కుటుంబం ఆస్తుల విలువ రూ.. 8,08,700 కోట్ల నికర విలువతో అగ్రస్థానంలో నిలిచారు. గౌతమ్ అదాని, అతని కుటుంబ ఆస్తుల విలువ రూ.4,74,800 కోట్లతో, సైరస్ పూనావల్లా అండ్ ఫ్యామిలీ రూ.2,78,500 కోట్లతో తదుపరి స్థానాల్లో ఉన్నారు. ఈ ఏడాది విడుదలైన హురున్ రిపోర్ట్ ప్రకారం 1319 మంది వ్యక్తులు రూ. 1000 కోట్లకుపైగా నికర ఆస్తుల విలువను కలిగి ఉన్నారు. వీరిలో 219 మంది ఆస్తుల విలువ పెరిగింది. కొత్తగా ఈ జాబితాలోకి 219 మంది చేరారు. ఈ నివేదిక ప్రకారం.. ఈ ధనవంతుల సంపద సింగపూర్, యూఏఈ, సౌదీ అరేబియాల మొత్తం జీడిపిని అధిగమించి రూ. 109 లక్షల కోట్లకు చేరుకుంది. మొత్తం వ్యక్తుల సంపద 8.5 శాతం పెరిగితే.. సగటున వ్యక్తుల సంపద 9.3 శాతం తగ్గిందని నివేదిక వెల్లడించింది. ఈ జాబితాలోని 278 మంది కొత్త వారితో సహా మొత్తం 1054 మంది వ్యక్తుల సంపద వృద్ధి చెందడం లేదా స్థిరంగా ఉండటాన్ని నివేదిక హైలెట్ చేసింది. 264 మంది వ్యక్తుల సంపద క్షీణించినట్లు, 55 మంది ఈ జాబితా నుంచి తప్పుకున్నట్లు తెలిపింది. భారతదేశంలో 259 మంది బిలియనీర్లు ఉన్నారు, ఇది గతేడాదితో పోలిస్తే 38 శాతం పెరుగుదలను సూచిస్తుంది. పరిశ్రయలు, పారిశ్రామిక ఉత్పత్తులు, మెటల్ అండ్ మైనింగ్ జాబితాలోకి అత్యధిక మంది కొత్తగా చేరారు.. ఫార్మా నుంచి 133 మంది కొత్త వారు జాబితాలోకి వచ్చారు. జెప్టో వ్యవస్థాపకుడు కైవల్య వోహ్రా(20) అతి చిన్న వయస్సు సంపన్నుడిగా నివేదిక పేర్కొంది.

# నార్సింగిలో భారీగా కరెన్సీ పట్టివేత

హైదరాబాద్,అక్టోబర్10: తెలంగాణలో ఎన్నికల కోడ్ అమలులోకి రావడం తో పోలీసులు విస్తృత తనిఖీలు చేపట్టారు. ఇప్పటికే పలు చోట్ల భారీ మొత్తంలో నగదు, బంగారం సీజ్ చేశారు. ఎన్నికల కోడ్ అమలులోకి రావడంతో హైదరాబాద్ లో టాస్క్ ఫోర్స్ పోలీసులు తనిఖీ చేపట్టారు. ఈ నేపథ్యంలో ఇప్పటికే హైదరాబాద్ లోని వివిధ ప్రాంతాలలో 3 కోట్ల నగదుని సీజ్ చేశారు. నార్సింగిలో పోలీసులు నిర్వహించిన తనిఖీల్లో రూ/ 88 లక్షల నగదు పట్టుబడింది. అలానే నిజాం కాళాశాల దగ్గర 7 కిలోల బంగారం, అలానే 300 ల కిలోల వెండి స్వాధీనం చేసుకున్నారు పోలీసులు. అబిడ్స్ లో 7 కిలోల బంగారం, 3 టన్నుల వెండిని స్వాధీనం చేసుకున్నారు పోలీసులు. అలానే వనస్థలిపురంలో రూ/ 4 లక్షల నగదు పట్టుబడింది. కాగా హైదరాబాద్ లోని ఫిలిం నగర్ లో జరిగిన వాహన తనిఖీలలో రూ/ 30 లక్షల నగదు పట్టుబడింది. శంకరపల్లిలో నిర్వహించిన తనిఖీల్లో రూ/80 లక్షల నగదు పట్టుబడింది. మంగళ్హాట్ పరిధిలో పోలీసులు తనిఖీలు నిర్వహించగా రూ/ 15 లక్షల నగదు పట్టుబడింది. షాద్ నగర్ పరిధిలో మూడు చెక్ పోస్టులను ఏర్పాటు చేశారు పోలీసులు. ఈ నేపథ్యంలో పోలీసులు మాట్లాడుతూ హైదరాబాద్ లో పలు చోట్ల తినిఖీలు నిర్వహించగా భారీ మొత్తంలో నగదు, బంగారం, వెండి పట్టుబండిందని తెలియ చేసిన పోలీసులు.. ఎవరైనా రూ/ 50 వేలకు మించి నగదు, బంగారం బయటకి తీసుకురావాల్సి వస్తే సరైన పత్రాలను దగ్గర ఉంచుకోవాలి అని.. అలా లేని పక్షంలో సీజ్ చేస్తామని హెచ్చరించారు.

# శంషాబాద్ విమానాశ్రయంలో అక్రమ బంగారం పట్టివేత

హైదరాబాద్,అక్టోబర్10: అధికారులు ఎన్ని కట్టుదిట్టమై చర్యలు తీసుకున్న బంగారం అక్రమ రవాణా మాత్రం ఆగడం లేదు. బంగారాన్ని అక్రమంగా రవాణా చేసేందుకు ప్రయత్నిస్తున్న కేటుగాళ్లని చాకచక్యంగా పట్టుకుంటున్నారు అధికారులు.అయితే హైదరాబాద్ లోని శంషాబాద్ విమానాశ్రయంలో బంగారం అక్రమ రవాణా కేసులు నిత్యం వెలుగు చూస్తున్నాయి. నిన్న డిటర్జెంట్ సర్ఫ్‌లో బంగారాన్ని ఉంచి అక్రమంగా రవాణా చేసేందుకు ప్రయత్నించిన స్మగ్లర్స్ ని కస్టమ్స్ అధికారులు అరెస్ట్ చేశారు. వాళ్ళ దగ్గర నుండి దాదాపు కోటి రూపాయలు విలువ చేసే బంగారాన్ని స్వాధీనం చేసుకున్నారు అధికారులు. అయితే ఈ ఘటన జరిగి 24 గంటలు గడవక ముందే బంగారం అక్రమంగా రవాణా చేస్తూ ప్రయాణికుడు అధికారులకు పట్టుబడ్డాడు అనే మరో వార్త శంషాబాద్ విమానాశ్రయంలో మళ్ళీ వెలుగు చూసింది. వివరాలలోకి వేళ్తే.. రియాద్ అనే వ్యక్తి మస్కట్ మీదుగా ఒమన్ ఎయిర్‌లైన్స్ లో శంషాబాద్ విమానాశ్రయానికి చేరుకున్నారు. ఈ నేపథ్యంలో అతను అనుమానాస్పదంగా తిరగడం గమనించిన హైదరాబాద్ ప్రత్యేక బృందం అధికారులు అతనిని విచారించి తనిఖీ చేశారు. ఈ క్రమంలో ప్రయాణికుడి దగ్గర 2 బంగారు బిస్కెట్లు, 01 బంగారు చైన్ ఉన్నట్లు అధికారులు గుర్తించారు. వెంటనే ఆ ప్రయాణికుడి దగ్గర ఉన్న బంగారాన్ని స్వాధీనం చేసుకున్నారు అధికారులు. అనంతరం నిందితుడిని అరెస్ట్ చేసిన అధికారులు, స్వాధీనం చేసుకున్న బంగారం తోపాటుగా అతని వస్తువులు అలానే అదుపులోకి తీనుకున్న ప్రయాణికుడిని కస్టమ్స్ కి అధికారులకు అప్పగించారు .

# వనపర్తిని అభివృద్ధిలో మాడల్‌గా తీర్చిదిద్దడమే లక్ష్యం

## వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి

హైదరాబాద్,అక్టోబర్10: దేశంలోనే మాడల్ జిల్లాగా వనపర్తిని తీర్చిదిద్దడమే తన లక్ష్యమని వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి అన్నారు. మంగళవారం వనపర్తి జిల్లా పెబ్బేరు మండలం పాతపల్లి సమీపంలోని చింతలకుంట ఆంజనేయస్వామి ఆలయంలో కుటుంబ సభ్యులతో కలిసి మంత్రి పూజలు చేశారు. అసెంబ్లీ ఎన్నికల్లో విజయం సాధించాలని అర్చకులు వేదమంత్రోచ్ఛరణలతో ఆశీర్వదించారు. అభివృద్ధిపై రూపొందించిన డాక్యుమెంటరీని కార్యకర్తల మధ్య కూర్చొని మంత్రి వీక్షించారు. అనంతరం ఆలయ ఆవరణలో బీఆర్ఎస్ శ్రేణుల సమావేశంలో మంత్రి మాట్లాడుతూ వనపర్తి నియోజకవర్గంలో మహాయజ్ఞంలా ఇప్పటికే అభివృద్ధి పనులు జరిగాయన్నారు. ప్రతి కార్యకర్త కష్టపడి పనిచేస్తే.. ఎన్నికల్లో విజయం సాధించడం సులభమన్నారు. నియోజకవర్గంలో 70 వేల సభ్యత్వాలు బీఆర్ఎస్‌కు ఉన్నాయని తెలిపారు. ప్రతి ఇంటికి ఏదో రూపంలో ప్రభుత్వ సంక్షేమ పథకాలు, అభివృద్ధి రూపంలో ఇప్పటికే లబ్ధి చేకూరిందని తెలిపారు. ఖిల్లాఘణపురం మండలం గట్టుకాడిపల్లి వేంకటేశ్వరస్వామి ఆలయంలో మంత్రి నిరంజన్‌రెడ్డి ప్రత్యేక పూజలు చేశారు.

# ఇండిపెండెంట్ అభ్యర్థిగా పోటీ చేస్తా

## 16 తేదీన కొత్తపల్లిలో బీఆర్ఎస్ కు రాజీనామా చేస్తా

## బీఆర్ఎస్ రాష్ట్ర నేత నీలం మధు ముదిరాజ్



హైదరాబాద్,అక్టోబర్10: సంగారెడ్డి జిల్లా పటాన్ చెరు నియోజకవర్గం చిట్కుల్ గ్రామంలో బీఆర్ఎస్ రాష్ట్ర నేత నీలం మధు ముదిరాజ్ మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా నీలం మధు మాట్లాడుతూ.. రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న ముదిరాజ్ సామాజిక వర్గానికి అన్యాయం జరిగిందన్నారు. కార్యకర్తల అభిప్రాయాలు, అభిష్టం మేరకు ఇండిపెండెంట్ అభ్యర్థిగా పోటీ చేస్తానని ప్రకటించారు నీలం మధు. దుర్గాదేవి పండుగ సందర్భంగా ఈ నెల 16న తేదీ నుంచి మీ బిడ్డనై ఇంటింటికీ వస్తున్నా అని ఆయన వెల్లడించారు. 16 తేదీన కొత్తపల్లిలో బీఆర్ఎస్ కు రాజీనామా చేస్తానని ఆయన వెల్లడించారు. అంతేకాకుండా.. ఏ పార్టీ అవకాశం ఇచ్చినా ఆ కండువా కప్పుకుని బరిలో దిగుతా అని ఆయన స్పష్టం చేశారు. బీఆర్ఎస్ పార్టీ లో ఉద్యమంలో ఒక కార్యకర్తగా జెండా మోసి కష్టపడి పనిచేసామని, బీఆర్ఎస్ పార్టీపై ఇంకా నమ్మకం ఉంది.. ప్రగతి భవనానికి పిలిచి మంత్రి హరీష్ రావు, బండ ప్రకాశ్ లు మాట్లాడినా ఇప్పటి వరకు ఏలాంటి పిలుపు లేదన్నారు నీలం మధు. కాంగ్రెస్, బీజేపీ పార్టీ లు ఎవరైనా స్వచ్ఛందంగా ముందుకు వచ్చి టికెట్ ఇస్తే పార్టీ గుర్తుపై పోటీ చేస్తా.. లేనిపక్షంలో స్వతంత్రంగా పోటీ చేస్తానని ఆయన అన్నారు. ఈ నెల 16 తేదీన మీ బిడ్డనై వస్తున్నా.. కార్యక్రమం విజయవంతం చేయండని ఆయన కోరారు. కేసీఆర్ ను స్ఫూర్తిగా తీసుకుని పనిచేశామని, కానీ వారు ముదిరాజ్ వర్గాన్ని పట్టించుకోలేదన్నారు. గుడ్ మార్నింగ్ పటాన్ చెరు కార్యక్రమంతో ప్రజా సమస్యలపై పోరాటం చేస్తామన్నారు.

# బీఆర్ఎస్‌తో సీపీఎంకు ఎలాంటి సంబంధాలు లేవు

## సీపీఎం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం



హైదరాబాద్,అక్టోబర్10: తెలంగాణ రాష్ట్రంలో అధికార బీఆర్ఎస్ పార్టీతో తమ పార్టీకి ఎలాంటి సంబంధాలు లేవని సీపీఎం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం స్పష్టం చేశారు.దేశంలో కుల గణన పూర్తి చేయాలని సీపీఎం డిమాండ్ చేస్తుందని, ఇండియా కూటమి మాత్రమే దేశంలో కుల గణన చేయగలదన్నారు. బీజేపీ పార్టీ వ్యతిరేక పార్టీలతో తమకు కలిసి పని చేయడానికి సిద్దంగా ఉన్నామని వీరభద్రం తెలిపారు. కమ్యూనిస్టు పార్టీలు అయిన సీపీఎం, సీపీఐలు రాష్ట్రంలో కాంగ్రెస్‌తో పొత్తుల గురించి చర్చలు చేస్తున్న విషయం తెలిసిందే. నల్లగొండ జిల్లాలో తమ్మినేని వీరభద్రం మాట్లాడుతూ 'బీజేపీ పార్టీ వ్యతిరేక పార్టీలతో కలిసి పని చేయడానికి సిద్దంగా ఉన్నాం. మిర్యాలగూడలో సీపీఎం అభ్యర్థి ఎమ్మెల్యేగా పోటీ చేస్తాం. దేశంలో కుల గణన పూర్తి చేయాలని సీపీఎం డిమాండ్ చేస్తుంది. ఇండియా కూటమి మాత్రమే దేశంలో కుల గణన చేస్తుంది. తెలంగాణలో బీజేపీ, మజ్లీస్ పార్టీలతో బీఆర్ఎస్ సన్నిహితంగా ఉంటుంది. బీఆర్ఎస్‌తో సీపీఎంకు ఎలాంటి సంబంధాలు లేవు' అని తెలిపారు. 'తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన 6 గ్యారంటీ పథకాలతో బీఆర్ఎస్ పార్టీకి వణుకు పుడుతుంది. కాంగ్రెస్ మేనిఫెస్టో మా డిమాండ్లకు అనుకూలంగా ఉంది. కాంగ్రెస్ పార్టీ వల్ల రైతు కూలీలకు కూడా తగిన న్యాయం జరుగుతుంది. బీఆర్ఎస్ పార్టీకి ధైర్యం ఉంటే.. కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన ఆరు గ్యారెంటీ పథకాలను తలదన్నే పథకాలను ప్రకటించాలి' అని సీపీఎం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం సవాల్ విసిరారు.

# బీజేపోళ్ల పర్యటన వల్ల తెలంగాణకు ఒరిగేదేమి లేదు

## మంత్రి ఇంద్రకరణ్ రెడ్డి



ఆదిలాబాద్,అక్టోబర్10 : ఆదిలాబాద్ సభలో తెలంగాణ ప్రభుత్వంపై కేంద్ర హోం మంత్రి అమిత్ షా చేసిన ఆరోపణల పట్ల అటవీ, పర్యావరణ, శాఖ మంత్రి ఆగ్రహం వ్యక్తం చేశారు. కేంద్ర మంత్రి అమిత్ షా మాట్లాడిన దాంట్లో ఒక్క మాట కూడా నిజం లేదని ధ్వజమెత్తారు. బీజేపీ ప్రభుత్వానిది 'డబుల్ ఇంజిన్' కాదు.. మీది 'ట్రబుల్ ఇంజిన్ సర్కార్' అని ఎద్దేవా చేశారు. రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో తెలంగాణ ప్రజలు బీజేపీకి కర్రు కాల్చి వాత పెట్టడం ఖాయమన్నారు. కారు స్టీరింగ్ కేసీఆర్ చేతుల్లో పదిలంగా ఉందని, మీజేపీ స్టీరింగ్ మాత్రం ఆదానీ లాంటి కార్పొరేట్ల అదానీ చేతుల్లో ఉందన్నారు. బీజేపోళ్ల మాటలు తెలంగాణ ప్రజలు నమ్మరని చెప్పారు. అమిత్ షా తెలంగాణకు ఎప్పుడొచ్చినా అడ్డగోలుగా మాట్లాడుతాడు. నోటికొచ్చిన ఆరోపణలు చేసి పోతడు. తెలంగాణ రాష్ట్ర అభివృద్ధిపై ఆయనకు కొంచమైన అవగాహన ఉందా? ఇక్కడ ఎన్ని అభివృద్ధి పనులు జరిగాయో ఆయనకు తెలుసా..? అని మంత్రి ఇంద్రకరణ్ రెడ్డి ప్రశ్నించారు. రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమంపై ప్రజలను అడిగితే తెలుస్తుందని ఆయన హితవు పలికారు. రైతు ఆత్మహత్యలు డబుల్ బెడ్ రూం ఇండ్లు, ఆదివాసీల సంక్షేమంపై మాట్లాడే అర్హత అమిత్ షాకు లేదని తెలిపారు. బీజేపీది రైతు వ్యతిరేక ప్రభుత్వమని, బీజేపోళ్లా మాకు నీతులు చెప్పేది అని ప్రశ్నించారు.కాళేశ్వరం ప్రాజెక్ట్, పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల పథకాలకు జాతీయ హోదా, ఆదిలాబాద్ లో సీసీఐ పునరుద్దరపై ఎందుకు మాట్లాడలేదని ప్రశ్నించారు. కేంద్రం నుంచి వచ్చినవారు ఒక విజన్‌తో మాట్లాడాలని సూచించారు. కేంద్రం నుంచి రావాల్సిన నిధులు తమ హక్కు అన్నారు. రాష్ట్రానికి కేంద్రం అదనంగా ఇచ్చింది ఏమీ లేదని చెప్పారు. అమిత్ షా.. తప్పుడు ప్రచారాలు చేస్తూ ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారని విమర్శించారు. రాజకీయ లబ్ది పొందాలనే బీఆర్ఎస్ ప్రభుత్వంపై ఆరోపణలు చేస్తున్నారని మండిపడ్డారు. తెలంగాణకు నిధులు ఇస్తామని, సీసీఐని పునరుద్ధరిస్తామని ఏవైనా హామీలు ఇస్తారని తెలంగాణ ప్రజలు ఆశించారని, కానీ రాజకీయ విమర్శలు చేసి పోయాడు తప్పా.. ఆయన పర్యటన వల్ల తెలంగాణకు ఒరిగిందేమి లేదని తెలిపారు.

# సీఎం కేసీఆర్ నమ్మకాన్ని నిలబెడదాం

## ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు వినోద్‌కుమార్

సిద్ధిపేట,అక్టోబర్10 హుస్నాబాద్ నియోజకవర్గంపై సీఎం కేసీఆర్‌కు ఎనలేని నమ్మకం ఉన్నదని, ఆ నమ్మకాన్ని నిలబెట్టుకోవాల్సిన బాధ్యత ప్రజలు, బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలపై ఉన్నదని రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షులు బోయినపల్లి వినోద్‌కుమార్ అన్నారు. అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో ఈ నెల 15వ తేదీన హుస్నాబాద్‌లో నిర్వహిస్తున్న సభా ఏర్పాట్లను మంత్రి హరీశ్‌రావు, స్థానిక ఎమ్మెల్యే సతీశ్ బాబుతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా వినోద్ కుమార్ మాట్లాడుతూ.. ఇక్కడి ప్రజల ఆశీర్వాదం గొప్పదని భావించిన కేసీఆర్ మూడోసారి కూడా ఇక్కడే ఆశీర్వాద సభ నిర్వహించేందుకు నిర్ణయం తీసుకున్నారని తెలిపారు. లక్ష మందితో హుస్నాబాద్‌లో సభను నిర్వహించి సీఎం కేసీఆర్‌కు ప్రజల ఆశీర్వాదం అందేలా చూడాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. సీఎం కేసీఆర్, మంత్రి హరీశ్‌రావు కృషి, ఎమ్మెల్యే సతీశ్‌కుమార్ పట్టుదలతో హుస్నాబాద్ నియోజకవర్గం అన్ని రంగాల్లో అభివృద్ధిని సాధించిందని, మరింత అభివృద్ధి జరగాలంటే అక్కడి సీఎం కేసీఆర్, మంత్రిగా హరీశ్‌రావు, ఎమ్మెల్యేగా సతీశ్‌కుమార్ ఉంటేనే సాధ్యమవుతుందన్నారు. ఈ సమావేశంలో హన్మకొండ జిల్లా పరిషత్ చైర్మన్ డాక్టర్ సుధీర్‌కుమార్, కరీంనగర్ జిల్లా బీఆర్ఎస్ అధ్యక్షుడు జీవీ రామకృష్ణారావు, సిద్దిపేట జడ్పీ వైస్‌చైర్మన్ రాజిరెడ్డి, మున్సిపల్ చైర్‌పర్సన్ ఆకుల రజితావెంకట్, వైస్‌చైర్‌పర్సన్ అయిలేని అనితారెడ్డి, ఎంపీపీలు లకావత్ మానస, మాలోతు లక్ష్మి, కొత్త వినీత, అనిత, స్వప్న, ప్రభాకర్‌రెడ్డి, జడ్పీటీసీలు భూక్య మంగ, గీకురు రవీందర్, వంగ రవీందర్, మార్కెట్ చైర్‌పర్సన్ ఎడబోయిన రజనీతిరుపతిరెడ్డి, ఎన్ఎల్‌సీఎఫ్ డైరెక్టర్ రాజ్యలక్ష్మి, బీఆర్ఎస్ రాష్ట్ర కార్యదర్శి కర్ర శ్రీహరి, నాయకులు దేవేందర్‌రావు, వంగ వెంకట్రాంరెడ్డి, ఎండీ అన్వర్ తదితరులు పాల్గొన్నారు.

# ఆదిలాబాద్‌లో అమిత్ షాకు నిరసన సెగ

ఆదిలాబాద్,అక్టోబర్10: ఆదిలాబాద్ జిల్లాలో అమిత్ షాకు నిరసన సెగ తగిలింది. ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలో నిర్వహించిన జన గర్జన సభకు విచ్చేసిన అమిత్ షా కాన్వాయ్‌ను ఆదిలాబాద్ సీసీఐ సాధన కమిటీ సభ్యులు అడ్డుకోబోతూ.. అమిత్ షా డౌన్ డౌన్ అంటూ నినాదాలు చేశారు. సీసీఐ పునరుద్ధరణ ప్రకటన చేయాలని డిమాండ్ చేశారు. ఈ నేపథ్యంలో పోలీసులకు, సీసీఐ సాధన కమిటీ సభ్యులకు మధ్య తోపులాట జరిగింది. అనంతరం వారిని పోలీసులు అరెస్ట్ చేశారు.

# కర్ణాటకలో ఘోర రోడ్డు ప్రమాదం

## ఒకే కుటుంబానికి చెందిన ఏడుగురు మృతి

షోలాపూర్,అక్టోబర్10: కర్ణాటకలో ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది.. ఒకే కుటుంబానికి చెందిన ఏడుగురిని మృత్యువు కబలించింది.. రెండు లారీల మధ్య కారు నుజ్జునుజ్జయింది.. సోమవారం సాయంత్రం ఇక్కడికి సమీపంలోని చిత్రదుర్గ-షోలాపూర్ రహదారిపై పై రెండు లారీల మధ్య కారు నుజ్జునుజ్జు కావడంతో హొసపేటకు చెందిన ఒకే కుటుంబానికి చెందిన ఏడుగురు అక్కడికక్కడే మృతి చెందారు..

# హాలీవుడ్ బ్యూటీలకు సైతం గట్టిపోటీ ఇచ్చేంతగా..



టాలీవుడ్ లో చాలా కాలం స్టార్ హీరోయిన్గా రాణించింది శ్రియ. ఇష్టం తో హీరోయిన్ గా పరిచయమైన శ్రియ ఇప్పటికి లు చేస్తూ ప్రేక్షకులను కట్టుకుంటుంది. ఆ తర్వాత వరుసగా స్టార్ హీరోల ల్లో నటించి మెప్పించింది శ్రియ. తెలుగులో ఎన్నో ల్లో నటిం చి మెప్పించింది. టాలీవుడ్ లోన్ దాదాపు అందరు స్టార్ హీరోల సరసన లు చేసి హిట్స్ అందుకుంది శ్రియ. యంగ్ హీరోలతోనేకాదు. సీనియర్ హీరోలతోనూ నటించి ంది శ్రియ. టాలీవుడ్ లో చాలా కాలం స్టార్ హీరోయిన్గా రాణించింది శ్రియ. ఇష్టం తో హీరోయిన్గా పరిచయమైన శ్రియ ఇప్పటికిలు చేస్తూ ప్రేక్షకులను ఆకట్టుకుంటుంది. ఆ తర్వాత వరుసగా స్టార్ హీరోల ల్లో నటించి మెప్పించింది శ్రియ. తెలుగులో ఎన్నో ల్లో నటించి మెప్పించింది. టాలీవుడ్ లోన్ దాదాపు అందరు స్టార్ హీరోల సరసన లు చేసి హిట్స్ అందుకుంది శ్రియ. యంగ్ హీరోలతోనేకాదు. సీనియర్ హీరోలతోనూ నటించింది శ్రియ. వయసు పెరుగుతున్నా కూడా శ్రియ గ్లామర్ మాత్రం తగ్గడం లేదు. సోషల్ మీడియాలో ఈ అమ్మడు అరాచకం సృష్టిస్తుంది. హాట్ హాట్ ఫొటోలతో హీటు పుట్టిస్తోంది. తాజాగా బ్లాక్ కలర్ డ్రస్ లో మెరిసింది. శ్రియ ఫోటోల ప్రస్తుతం నెట్టింట వైరల్ గా మారాయి. హాలీవుడ్ హీరోయిన్స్ కు ఏమాత్రం తీసిపోని అందంతో కవ్విస్తుంది శ్రియ. ఈ ఫోటోలకు కుర్రకారు కొంటె కామెంట్స్ చేస్తున్నారు.







# మా ఊరి పొలిమేర -2తో థియేటర్లో వణకాల్సిందే

కొత్త కాన్సెప్ట్, డిఫరెంట్ నేపథ్య చిత్రాలను మన తెలుగు ఆడియన్స్ ఎప్పుడూ ఆదరిస్తున్నారని ప్రత్యేకంగా చెప్పాల్సిన పని లేడి.. ఆ కోవలోనే వచ్చిన వైవిధ్యమైన చిత్రం 'మా ఊరి పొలిమేర ఆడియన్స్ ను ఎంతగానో ఆకట్టుకుంది. ప్రస్తుతం ఈ సినిమా హాట్ స్టార్ లో స్ట్రీమింగ్ అవుతోంది. అయితే ప్రస్తుతం మా ఊరి పొలిమేరకి సీక్వెల్ గా 'మా ఊరి పొలిమేర 2" చిత్రీకరణ పూర్తి చేసుకుమొ పోస్ట్ ప్రొడక్షన్ పనులు జరుపుకుంటుంది. ఇక ఈ సినిమాను నవంబర్ 3న ప్రపంచవ్యాప్తంగా థియేటర్ లో విడుదలకు సిద్ధమైంది. అయితే ఈ సినిమాను చూసి ఎంతగానో నచ్చిన ప్రముఖ పంపిణీదారుడు వంశీ నందిపాటి ఈ చిత్ర హక్కులను ఫ్యాన్సీ రేటుతో కొనుగోలు చేసి ప్రపంచవ్యాప్తంగా విడుదల చేసేందుకు రెడీ అవుతున్నారు.శ్రీకృష్ణ క్రియేషన్స్ బేనర్ పై గౌరు గణబాబు సమర్పణలో గౌరికృష్ణ నిర్మాతగా రూపొందుతున్న ఈ సినిమాకి డా.అనిల్ విశ్వనాథ్ దర్శకుడుగా వ్యవహరించారు. సత్యం రాజేష్, డా. కామాక్షి భాస్కర్ల, గెటప్ శ్రీను, రాకేందుమౌళి, బాలాదిత్య, సాహితి దాసరి, రవి వర్మ, చిత్రం శ్రీను, అక్షత శ్రీనివాస్ ముఖ్య పాత్రల్లో నటించారు.

ఈ సినిమా దర్శకుడు డా.అనిల్ విశ్వనాథ్ మాట్లాడుతూ గ్రామీణ నేపథ్యంలో జరిగే మర్డర్ మిస్టరీకి బ్లాక్ మ్యాజిక్ అంశాన్ని జోడించి మా ఊరి పొలిమేర-2 చిత్రాన్ని తెరకెక్కించామని, మొదటి పార్ట్ కన్నా సెకండ్ పార్ట్ ఇంకా ఎంతో ఇంట్రస్టింగ్ గా ఉండబోతుందని అన్నారు. ప్రస్తుత సమాజంలో జరుగుతున్న కొన్ని వాస్తవిక సంఘటనలను ఈ చిత్రంలో జోడించామని, ప్రతి సన్నివేశం ఎంతో ఉత్కంఠభరితంగా ఆసక్తికరంగా ఉంటుందని అన్నారు. వాట్ నెక్ట్స్ అనేది ఎవరూ ఊహించలేరని అన్నారు. పాడేరు, కేరళ, ఉత్తరాఖండ్ లో షూటింగ్ చేశామని పేర్కొన్న ఆయన సత్యం రాజేష్, కామాక్షి అద్భుతంగా నటించారు. నవంబర్ 2న మా సినిమా గ్రాండ్ గా థియేటర్స్ లో రిలీజ్ కాబోతుందన్నారు.

## టిల్లు స్క్వేర్' సినిమా విడుదల డిలె అందుకేనా.?



సిద్ధు జొన్నలగెడ్డ, అనుపమ పరమేశ్వరన్ జంటగా నటిస్తున్న 'టిల్లు స్క్వేర్' సినిమా విడుదల ఎప్పుడో ప్రకటించారు కానీ ఆ తరువాత ఆ సినిమా గురించి ఎటువంటి అధికారిక సమాచారం లేదు. ఈ సినిమా నుంచి ఒక పాటను కూడా విడుదల చేశారు, అది కూడా వైరల్ అయింది, ఆ తరువాత ఈ సినిమా కొత్త విడుదల తేదీ కానీ, సినిమా షూటింగ్ ఎంతవరకు వచ్చింది అని కానీ, ఎటువంటి సమాచారం లేదు. చాలా సినిమాలు తమ విడుదల తేదీలను ప్రకటించాయి కానీ, 'టిల్లు స్క్వేర్' మాత్రం ఇంకా సందిగ్ధంలోనే వుంది. కొన్ని వార్తల ప్రకారం ఈ సినిమా షూటింగ్ ఆగిపోయిందని, ఎందుకంటే కథలో మళ్ళీ మార్పులు అవసరమని ఆపేసారు అని వైరల్ అవుతోంది. దర్శకుడు మల్లిక్ రామ్‌కి, కథానాయకుడి సిద్ధు జొన్నలగెడ్డకి మధ్య కొన్ని కథాపరమైన భేదాలు ఉన్నాయని, అందుకనే షూటింగ్ ఆగిపోయిందని కూడా అంటున్నారు. ఈ సినిమాని సితార ఎంటర్ టైనమెంట్‌వాళ్ళు నిర్మిస్తున్నారు. 'టిల్లు స్క్వేర్' సినిమా 'డీజే టిల్లు' కి సీక్వెల్ గా వస్తోంది. అంటే ప్రేక్షకులు ఈ సినిమా మీద చాలా అంచనాలు పెంచుకున్నారని, అందువలన టిల్లు పాత్ర కొంచెం వైవిధ్యంగా ఉండేట్టు ఇంకా బాగా తీర్చిదిద్దడానికి టైము కావాల్సి వచ్చిందని, అందుకే విడుదలలో జాప్యం జరుగుతోందని కూడా అంటున్నారు. అందుకని షూటింగ్ ఆపేసి, కథలో మార్పులు చేస్తున్నారని కూడా ఒక వార్త వచ్చింది. ఈ సినిమా మొదటి నుండీ కొంచెం వివాదాల్లోనే వుంది. మొదట్లో ఈ సినిమాకి కథానాయికలు కుదరలేదు, మార్చారు, చివరికి అనుపమ పరమేశ్వరన్ ఫిక్స్ అయింది. ఆ తరువాత ఈ సినిమా ఆగస్టు లో విడుదల అన్నారు, అయిపొయింది, సెప్టెంబర్ అన్నారు, అది కూడా లేదు, అక్టోబర్ 6 అన్నారు, అది కూడా అయిపొయింది. ఇప్పుడు కొత్త విడుదల తేదీ కూడా ప్రకటించలేదు. అసలు షూటింగ్ కూడా అయిందో లేదో కూడా తెలియదు. సిద్ధూ ఇందులో కథానాయకుడే కాదు, అతనే సినిమాకి కథ, కథనం సమకూరుస్తున్నాడు. సెట్స్ లో కానీ, షూటింగ్ లో కానీ, సిద్ధు మాటే ఫైనల్ అని కూడా అంటున్నారు. అతను షూటింగ్ చేసిన సన్నివేశాలను ఒకసారి చూసి అవి సరిగ్గా లేకపోతే మళ్ళీ రీషూట్ చెయ్యాలా వద్దా అనే విషయం డిసైడ్ చేసేది కూడా అతనే అని అంటున్నారు. మామూలుగా సిద్ధు సినిమాలలో కొంచెం అడల్ట్ జోక్స్ ఎక్కువగానే ఉంటాయి, మరి ఇందులో అవేమైనా ఎక్కువయ్యాయా అనే సందేహం కూడా వెలిబుచ్చారు కొందరు. ఏమైనా ఈ సినిమా అయితే ఇప్పట్లో విడుదలయ్యేట్టు మాత్రం కనపడటం లేదు.



# నజ్ముల్ హుస్సేన్ శాంటో అద్భుత డైవింగ్ క్యాచ్

వన్డే ప్రపంచకప్‌లో నజ్ముల్ హుస్సేన్ శాంటో అద్భుత డైవింగ్ క్యాచ్ పట్టాడు. ఇంగ్లండ్‌తో జరుగుతున్న మ్యాచ్‌లో బంగ్లాదేశ్ ఆటగాడు లాంగ్ ఆఫ్‌లో ఈ క్యాచ్ తీసుకున్నాడు. ధర్మశాలలో బంగ్లాదేశ్-ఇంగ్లండ్ జట్ల మధ్య వన్డే ప్రపంచకప్ 7వ మ్యాచ్ జరుగుతోంది. తొలి ఇన్నింగ్స్‌లో ఈ క్యాచ్ పట్టగా.. ఐసీసీ అధికారిక ఇన్‌స్టాగ్రామ్ ఖాతా నుంచి అద్భుతమైన క్యాచ్ వీడియో షేర్ చేశారు. బంగ్లాదేశ్ స్పిన్నర్ మెహదీ హసన్ మిరాజ్ వేసిన బౌలింగ్ లో ఇంగ్లండ్ బ్యాట్స్‌మెన్ సామ్ కుర్రాన్ బంతిని లాంగ్ ఆఫ్ వైపు కొట్టాడు. అయితే బౌండరీ దగ్గర ఉన్న షాంటో.. లాంగ్ డైవ్ చేసి క్యాచ్ పట్టాడు. అంతేకాకుండా.. క్యాచ్ పట్టుకున్న తర్వాత కూడా అతను అలానే జారుకుంటూ వెళ్లాడు. అయితే ఐసీసీ షేర్ చేసిన వీడియోలో క్యాచ్ ను స్లో మోషన్‌లో కూడా చూపించారు. అందులో క్యాచ్ కోసం శాంటో ఎంతసేపు డైవ్ చేసాడో చూపించారు.

అంతకుముందు.. బంగ్లాదేశ్ జట్టు టాస్ గెలిచి బౌలింగ్ ఎంచుకుంది. తొలుత బ్యాటింగ్ చేసిన ఇంగ్లండ్ 50 ఓవర్లలో 9 వికెట్ల నష్టానికి 346 పరుగులు చేసింది. డేవిడ్ మలన్ జట్టు తరపున 140 (107) పరుగులు చేశాడు. ఆ తర్వాత బ్యాటింగ్ కు దిగిన.. జో రూట్ 8 ఫోర్లు, 1 సిక్స్ సాయంతో 82 పరుగులు చేశాడు. ఓపెనర్‌గా వచ్చిన జానీ బెయిర్‌స్టో 8 ఫోర్ల సాయంతో 52 పరుగులతో ఇన్నింగ్స్ ఆడాడు.

## డెంగ్యూ జ్వరంతో బాధపడుతున్న శుభ్‌మన్ గిల్

భారత అభిమానులకు షాకింగ్ న్యూస్. గత కొన్ని రోజులుగా డెంగ్యూ జ్వరంతో బాధపడుతున్న స్టార్ బ్యాటర్ శుభ్‌మన్ గిల్ హాస్పిటల్‌లో చేరినట్టు తెలుస్తోంది. ప్లేట్లెట్స్ తగ్గిపోవడంతో చెన్నైలోని కావేరీ హాస్పిటల్‌లో గిల్ చేరినట్లు సమాచారం. ప్రస్తుతం గిల్ వైద్యుల పర్యవేక్షణలోనే ఉన్నాడట. ప్లేట్లెట్స్ స్వల్పంగా తగ్గినట్టు తెలుస్తోంది. దాంతో ఆఫ్ఘనిస్తాన్‌తో మ్యాచ్‌కు మాత్రమే కాదు.. దాయాది పాకిస్తాన్‌తో జరిగే మ్యాచ్‌కు గిల్ అందుబాటులో ఉండడం ప్రస్తుతం అనుమానంగా మారింది.డెంగ్యూ ఫీవర్ కారణంగా శుభ్‌మన్ గిల్ ఇప్పటికే ఆస్ట్రేలియాతో జరిగిన మ్యాచ్‌కు దూరమైన విషయం తెలిసిందే. గిల్ స్థానంలో ఆడిన ఇషాన్ కిషన్ డకౌట్ అయ్యాడు. ప్లేట్లెట్స్ తగ్గిపోవడంతో హాస్పిటల్‌లో ఉన్న గిల్.. బుధవారం న్యూఢిల్లీ వేదికగా ఆఫ్ఘనిస్తాన్‌తో జరిగే మ్యాచ్‌కు దూరం కానున్నాడు. ఆఫ్ఘనిస్తాన్ మ్యాచ్ అనంతరం రెండు రోజుల గ్యాప్ తర్వాత (అక్టోబర్ 14) జరిగే పాకిస్తాన్‌తో మ్యాచ్‌కు గిల్ అందుబాటులో ఉండడం అనుమానంగా మారింది. అయితే పాక్‌తో మ్యాచ్ సమయానికి గిల్ పూర్తిగా కోలుకుంటాడని బీసీసీఐ అధికారి ఒకరు ధీమా వ్యక్తం చేశారు.

# అతనొక మోసగాడు



బిగ్‌బాస్ - 7 ఉల్టా పుల్టా సీజన్లో ఐదోవారం ఎలిమినేషన్ పూర్తయింది. ఆదివారం డబుల్ ఎలిమినేషన్ జరిగింది. గౌతమ్, శుభశ్రీ రాయగురు ఇంటి నుంచి బయటకు వెళ్లిపోయారు. అయితే తాను ఎలిమినేట్ కావడానికి అమర్‌దీప్ కారణమని, అతనొక మోసగాడని శుభశ్రీ చెప్పింది. హౌస్ నుంచి బయటకు వచ్చిన ఆమె తాజాగా ఇచ్చిన ఇంటర్వ్యూలో ఆసక్తికర విషయాలు పంచుకుంది. "హౌస్‌లో చాలారోజులు ఉంటాననే నమ్మకంగా ఉన్నా. ఇంత త్వరగా ఎలిమినేట్ అవుతానని అనుకోలేదు. గత రెండు వారాలుగా బాగా ఆడాను. అందరితోనూ ఫ్రెండ్లీగా ఉన్నా. షోలో నా పెర్ఫార్మెన్స బయటకు ఏం వెళ్లిందో.. ఏం వెళ్లలేదో తెలియదు. టాస్కల పరంగా చాలా ఫోకస్‌గా ఉన్నా. ఇప్పుడు హౌస్‌ను చాలా మిస్ అవుతున్నా. ముఖ్యంగా డీలక్స్ రూమ్‌లో నేను రెడీ అయ్యే కార్నర్ ప్లేస్‌ను మాటిమాటికి గుర్తొస్తుంది. అందరూ అక్కడికే వస్తారు. మొదటి నుంచి అమ్మాయిలే ఎలిమినేట్ అవుతున్నారు. చివరకు మేం ముగ్గురమే మిగిలాం. ఈ వారం కూడా అమ్మాయే ఎలిమినేట్ అవుతుందని ఊహించలేదు. తేజ, శివాజీ, అమర్‌దీప్‌లలో ఒకరు ఎలిమినేట్ అవుతారని అనుకున్నా. ఎలిమినేషన్ కారణంగా నా మనోభావాలు దెబ్బతిన్నాయి"అని నవ్వుతూ చెప్పింది శుభశ్రీ."నిజం చెప్పాలంటే అమర్‌దీప్ వల్ల నేను ఎలిమినేట్ అయ్యా. చాలా సిల్లీ రీజన్స్‌తో నామినేట్ చేశాడు. హౌస్‌లో ఉన్నన్ని రోజులు అందరితో చాలా ఫ్రెండ్లీగా ఉన్నా. ఎవరితోనూ నేను ట్రాక్ నడపలేదు. గౌతమ్, ప్రిన్స్ యావర్ ఇద్దరూ మంచి స్నేహితులయ్యారు. బడ్డీస్ టాస్క్‌లో గౌతమ్ కాస్త స్వార్థపరుడిగా అనిపించాడు. ఇంటి నుంచి వచ్చిన లెటర్ త్యాగం చేయాల్సి వచ్చినప్పుడు 'నువ్వు ఏడుస్తున్నావు కాబట్టి, నేను ఇచ్చేస్తా' అనడం మొదలు పెట్టాడు. గౌతమ్‌తో కలిసి టాస్క్‌లో పాల్గొనడం నాకు మైనస్. ఎందుకంటే తను లెటర్‌ను త్యాగం చేయడానికి సిద్ధపడలేదు. 'నువ్వు చేయొచ్చు కదా' అన్నట్లు మాట్లాడాడు. అతడు చేయలేనిది నేను చేస్తాననే నమ్మకంతో ఆ పని చేశా. అనవసరంగా గౌతమ్‌ను బడ్డీగా ఎంపిక చేసుకున్నా. గౌతమ్ ఆడించినట్లు ఒక బొమ్మలా నేను ఆట ఆడలేదు. నన్ను ?సవ్ చేసినా, ఎలిమినేట్ చేసినా జనాల చేతిలోనే ఉన్నది. ప్రిన్స్ యావర్ నమ్మకస్తుడు. బిగ్‌బాస్‌లో గ్రూప్ గేమ్ ఆడుతూనే ఉంటారు. సందీప్ మాస్టర్ వాళ్లను లీడ్ చేస్తారు. అమర్‌దీప్, ప్రియాంక, శోభ ఈ నలుగురూ కలిసి ఆడతారు. ఫిజికల్ టాస్క్‌ల్లో స్త్రీ, పురుషులు సమానం కాదు" అని చెప్పుకొచ్చింది.

PRINTED AND PUBLISHED BY V.NARSINGAM, ON BEHALF OF CH.V. PRABHAKAR RAO AND PRINTED AT SRI SHARADHA OFFSET PRINTERS. H.NO.9-14/8/3, BUGGARAM VILLAGE AND MANDAL, BUGGARAM GRAMAPANCHAYATH- 505454, JAGTIAL DISTRICT, TELANGANA STATE.. PUBLISHED AT 6-6-206,PADMA NAGAR, JAGTIAL - 505327, JAGTIAL DISTRICT, TELANGANA STATE. EDITOR : CH V. PRABHAKAR RAO, RNI T.C. TELTEL 2021/81092, PHONE : 9391533339 EMAIL: prajamantalu@gmail.com